24-9Pg1FB.qxd:24-9Pg1FB.qxd 01/01/01 10:30 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ
fb.com/vaartha


Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 237 పేజీలు: 12 వెల: 6.50



మిస్ ఇండియా-యూనివర్స్‌గా రియా సింఘా
జైపూర్‌లో జరిగిన పోటీల్లో జయకేతనం

2లో




## త్వరలోనే నామినేటేడ్ పదవులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళికి మహిళలకు ఇంటింటికి మూడు ఉచిత సిలెండర్లు ఇస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.స్త్రీలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగానాలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తామన్నారు.ఆడబిడ్డ భరణం కార్యక్రమాన్ని వెంటనే అమలులోకి తెస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే బలమని, వారి త్యాగాలను మర్చిపోలేమని అన్నారు.త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చేపడతామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు,గ్రామస్థాయి పార్టీ నేతలతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని నేతలకు సూచించారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేయనున్నట్లు వెల్లండించారు.గత ప్రభుత్వం తిరుమల లడ్డూప్రసాదంతో జంతు కొవ్వు

>>2

# మైనార్టీ పథకాలకు కొత్తరూపు

### ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజంలకు రూ. 5 వేలు గౌరవ వేతనం

### కడప హజ్ హౌస్, గుంటూరులో క్రైస్తవభవనం, నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు

### సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చిన పనథకాలు, ఎన్నికల్లో ప్రకటించిన హామీల నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా పథకాల రూపకల్పన చేయాలని వీటి కోసం పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని సీఎం ఆదేశించారు. మైనారిటీ సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్లు కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీకానాలు, ఒతర నిర్మాణాలు పూర్తి చేయ్యాలని సీఎం ఆదేశించారు. ప్రారంభం కాని పనులను రద్దు చేసి పున సమీక్ష చేయాలని సూచించారు. కడపలో హజ్ హౌస్ కోసం నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.24 కోట్లు మంజూరి చేసి అందులో రూ.15కోట్లు ఖర్చుచేసిందని 80 శాతం నిర్మానం పూర్తి అయ్యిందని అధికారులు తెలిపారు. ఈ హజ్ హౌస్ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. మైనారిటీ విభాగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శిక్షణా సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే గుంటూరు క్రిస్టియన్‌భవన్‌కు నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.16కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించగా ఆ పనులు పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చే ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్స్‌ను రీస్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇకపోతే వక్ఫ్ బోర్డు ల్యాండ్ అభివృద్ధికి అధికారులు ప్రతిపాదించగా సీఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్‌బోర్డు ల్యాండ్స్‌ను అభివృద్ధి చేయాలని అందులో ఆవర్గానికి చెందిన వారే భాగస్వాములుగా

>>2

### విద్యాసాగర్ రిమాండ్ రిపోర్టులో

## ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

ఎ-2గా పిఎస్ఆర్, ఎ-3గా క్రాంతి రాణా, ఎ-4గా విశాల్ గున్నీలు

ఎ-4, ఎ-5లుగా ఎసిపి హనుమంత రావు, సిఐ ముత్యాల సత్యన్నారాయణ



కుక్కల విద్యాసాగర్, పిఎస్ఆర్, క్రాంతిరాణా, విశాల్ గున్నీ(ఫైల్)

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** కాదంబరి జత్వానీ కేసులోఎట్టకేలకు తీగ లాగితే డొంక కదిలింది.ముంబయి సినీ నటి జత్వానీని వేధించి,ఆమె ఒక ప్రముఖ పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును 'పెద్ద తలకాయల' హుకుంతో ఉపసంహరించుకునేలా చేసిన ఐపిఎస్ అధికారులలో తొలుత 2వ నింది

>>2

### అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల

100 ఎకరాల్లో ఏర్పాటు: సిఎం చంద్రబాబు

2లో

### శివారెడ్డి హత్య కేసు

## ఏడుగురికి రెండు జీవిత కాలం కఠిన కారాగారం

2లో






సోమవారం న్యూయార్క్‌లో ఇంజినీరింగ్ సిఇఒల సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోడీ

## విద్యాసాగర్ రిమాండ్ రిపోర్ట్‌లో ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

>> తునిగా పిఎస్ఆర్ ఆంజనేయులు,3వ నిందితునిగా క్రాంతి రాణా తాతా, 4వ నిందితునిగా వెస్ట్ జోన్ ఏసిపి హనుమంతరావు, 5వ నిందితునిగా అప్పటి ఇబ్రహీంపట్నం మాజీ సిఐ ముత్యాల సత్యన్నారాయణ, 6వ నిందితునిగా మరో ఐపిఎస్ ఆఫీసర్ విశాల్‌గున్నీలను చేరుస్తూ పోలీసులు సోమవారం విజయవాడ న్యాయస్థానంలో దాఖలు చేసిన రిమాండు రిపోర్టులో పేర్కొన్నారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన కుక్కల విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో అరెస్ట్ చేసి అతనిని ఆదివారం న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా వచ్చే నెల 4 వరకు రిమాండును విధించారు. అతనిని విజయవాడకు తీసుకురాగనే ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలను నిర్వహింపచేసారు. అనంతరం 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఇంటి వద్ద హాజరుపర్చారు. విదా్యసాగర్‌తో అప్పటి విజయవాడ సిపి క్రాంతి రాణా తాతా,పిఎస్ఆర్ ఆంజనేయులు,మరో ఐపిఎస్ ఆఫీసర్ విశాల్‌గున్నీలు కుమ్మక్కయ్యారని, దానిలో భాగంగానే జత్వానీని అక్రమంగా అరెస్ట్ చేసారని, కుట్రలో భాగంగా జత్వానీపై తప్పుడు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయడానికి ముందే విమానం టిక్కెట్లు ముంబాయికి రిజర్వ్ చేశారని, దీని ప్రకారం ముందస్తు ప్రణాళిక ప్రకారమే నటి కాదంబరిపై కేసు నమోదు చేసినట్లు స్పష్టమవుతోందని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నట్లు సమాచారం. అనంతరం ఫిబ్రవరి 3న జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారని కూడ అందులో పేర్కొన్నారు.కీలక నిందితుడైన విద్యాసాగర్ నకిలీ ల్యాండ్ డాక్యుమెంట్లు సృష్టించాడని, దానిపై జత్వానీ సంతకం లేదని, ఆమెకు తెలియకుండానే ఆమె బ్యాగులో డాక్యుమెంట్లను ఉంచారని,దీనితో ఆమెపై అక్రమంగా కేసు బనాయించారని స్పష్టమవుతోందని పేర్కొన్నట్లు తెలియవచ్చింది. ఏది ఏమైనప్పటికి ఈ కేసులో మరి కొంత మంది పోలీసు అధికారులు కూడ సదరు ఐపిఎస్ అధికారుల ఆదేశాల మేరకు వ్యవహరించి ఇందులో ఇరుకున్నట్లు తెలియవస్తోంది. ఇక తదుపరి తమ వంతేనేమోననే ఆందోళనలో ఒక ఎస్ఐతో పాటు జత్వానీపై విచారణలో ఆమెపై దాడికి పాల్పడ్డ మరో మహిళా ఎస్ఐ కూడ ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్నట్లు సమాచారం. మరి కొద్ది రోజులలో ఇప్పటికే రిమాండు రిపోర్టులో పేర్కొన్న ఐపిఎస్ అధికారులందరిపై ఏ విధంగా అరెస్ట్‌కు పావులు కదపాలా అనే విషయంపై సీనియర్ పోలీసు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.ఇక తదుపరి ఆ ముగ్గురు ఐపిఎస్ అధికారుల అరెస్టేనా అని వీరి ఆదేశాల మేరకు వీరికి సహకరించిన పోలీసుల లోనే చర్యలు నడుస్తున్నట్లు సమాచారం.

## వరదబాధితులకు పరిహారం పెంపు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆగస్టు,సెప్టెంబరు నెలల్లో సంభవించిన భారీ వర్షాలు,వరదలకు నష్టపోయిన వారికి రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ(ఎస్‌డీఆర్ఎఫ్) నిర్దేశించిన మొత్తం కంటే ఆర్థిక సాయాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్‌డీఆర్ఎఫ్ నిర్దేశించిన మొత్తం కంటే అదనంగా ఆర్థిక సాయం అందించేందుకు వీలుగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను మార్చుతూ రెవెన్యూశాఖ ఉత్తర్వులిచ్చింది.ఈ నెల 17న సీఎం చంద్రబాబు చేసిన ప్రకటనకు అనుగుణంగా వరద ముంపు బాధితులకు సాయం చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా ఈ ఉత్తర్వులు జారీ చేసారు.179 గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఇళ్ళు పూర్తిగా నీట మునిగిన బాధితులకు ఎస్‌డీఆర్ఎఫ్ నిర్దేశించిన రూ.11వేలకు బదులుగా రూ.25వేలు ఇర్థిక సామం చేయనున్నారు.

మొదటి ఫ్లోర్‌లో ఉన్న ముంపు బాధితులకు రూ.10వేలు,వరదలకు ధ్వంసమైన దుకాణాలకు రూ.25వేలు,వ్యవసాయ పంటలకు హెకార్టుకు రూ.25వేలు చొప్పున ఆర్థిక సాయం చేయనున్నారు. వరదలు, వర్షాలు కారణంగా ఇళ్ళు ధ్వంసమైన వారికి కుడా గృహనిర్మాణ పథకాల కింద ఇంటిని నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## శివారెడ్డి హత్య కేసు: ఏడుగురికి రెండు జీవిత కాలం కఠిన కారాగారం

**శిక్షపడిన వారిలో ఐదుగురు స్వయాన అన్నదమ్ములు.. అందరూ రౌడీషీటర్లు..**

**అందులో సాకే బాలకృష్ణ, సాకే రమేష్ గతంలో 4 హత్య కేసులు, నాలుగు మానభంగం, బాంబుల కేసులలో నిందితులు, సాకే అశోక్ ఫోక్సో కేసులో నిందితుడు**

**ప్రాసిక్యూషన్ తరపున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి**

**అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి హత్య కేసులో 7 మందికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 10వేలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసులోని ముద్దాయిలు తెలుగుదేశం పార్టీ వారు కావడం వలన జిల్లాలో ఈ కేసుకు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళితే, అనంతపురం రూరల్ మండలం కంబదూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి (హతుడు) వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో శ్రీ మోక్షన్ పేరుతో ప్యూరిఫైడ్ డ్ర ఇంకింగ్ వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ ప్రశాంతంగా జీవనం చేస్తూ, వార్డు మెంబర్‌గా గెలిచి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నాడు. శివారెడ్డి హత్య జరగకముందు 5 నెలల క్రితం అనగా 15-10-2017 తేదీన కందుకూరు గ్రామంలో పీర్ల పండుగ జరిగింది. అదే గ్రామానికి చెందిన బోయ సాకే బాలకృష్ణ అతని కుటుంబ సభ్యులు పీర్ల పండుగ సందర్భంగా అలాయ్ (సావిసోన్) త్రోక్కుతున్నారు. అదే సమయంలో శివారెడ్డి నీటి సరఫరా నిమిత్తం నీళ్ల ట్యాంక్ ఆటోను తీసుకొని గ్రామంలోకి వస్తుండగా, బాలకృష్ణ అతని, తమ్ముళ్లు దారి ఇవ్వకుండా అడ్డుకొని శివారెడ్డితో గొడవ పెట్టుకున్నారు. ఆ గొడవలో శివారెడ్డికి అతని తమ్ముడు నరసింహారెడ్డికి, బాలకృష్ణకు గాయాలైనాయి. ఆ గలాటా సందర్భంలో బాలకృష్ణ పంచ ఊడిపోయింది. డ్రాయర్ లేని క ఆరణంగా అతనికి గ్రామంలో అవమానం జరిగింది. ఆ తర్వాత ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. తదనంతరం ఇరు వర్గాలు రాజీ పడి లోక్ అదాలత్ ద్వారా కేసు కొట్టి వేయించుకున్నారు. అయితే బాలకృష్ణ గ్రామంలో పీర్ల పండుగ రోజున తనకు జరిగిన అవమానాన్ని మనసులో పెట్టుకుని, కక్ష పెంచుకుని, శివారెడ్డిని చంపుతానని బాలకృష్ణ ప్రచారం చేసుకుంటూ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. 30-03-2018 తేది సాయంత్రం 5:30 గంటల సమయంలో శివారెడ్డి అనతి క ఉమారుడు భాను ప్రకాష్‌రెడ్డి వారి పొలంలో గడ్డి కోసుకొని దానిని మోటారు సైకిల్‌పై వేసుకొని, భాను ప్రకాష్‌రెడ్డి మోటారు సైకిల్ నడుపుతుండగా శజవారెడ్డి మ ధ్యలో గడ్డి మోపు వేసుకొని ఇంటికి పోతుండగా, దారిలో అంకె భృముడు పొలం వద్ద బోయ సాకే బాలకృష్ణ అతని చిన్నతమ్ముడు విక్రం ఎదురుగా మోటారు సైకిల్‌లో వచ్చి ఆపగా, భాను ప్రకాష్‌రెడ్డి ఆపకుండా ముందుకు పోతుండగా, బాలకృష్ణ తమ్ముళ్లు రమేష్, అశోక్, సూర్యనారాయణ అను వారు మరొక మోటారు సైకిల్‌పై వచ్చి భాను ప్రకాష్‌రెడ్డి మోటార్ సైకిల్‌ను గుద్దినారు. అప్పుడు భాను ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి కింద పడగా, బాలకృష్ణ, విక్రం, సూర్యనారాయణలు తమ వద్ద ఉన్న వేట కొడవళ్లు తీసుకొని విచక్షణా రహితంగా నరికినారు. మా నాన్నను చంపొద్దని భాను ప్రకాష్‌రెడ్డి వేడుకొనగా, అతనిని కూడా చంపేందుకు బాలకృష్ణ తమ్ముళ్లు బోయ సాకే భాస్కర్, సాకే విజయ్, బాలకృష్ణ కొడుకు సాకే హరిలు వేట కొడవళ్లతో వెంటపడినారు. భాను ప్రకాష్‌రెడ్డి అరుపులు విని పక్క పొలంలో ఉన్న, భాను ప్రకాష్ చిన్నాన్న నరసింహారెడ్డి, నాగిరెడ్డి, సతీష్‌రెడ్డిలు అక్కడికి రాగానే సదరు వ్యక్తులు కేకలు వేసుకుంటూ మిమ్మల్ని కూడా చంపుతాం నా కొడకల్లారా అని అరుచుకుంటూ వేట కొడవళ్లతోపాటు మూడు మోటార్ సైకిళ్లలో పారిపోయినారు. శివారెడ్డి తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే చపిఓయాడు. భానుప్రకాష్ రెడ్డి ఇటుకలపల్లి పోలీస్‌స్టేసన్‌లో ఫజర్యాదు చేయగా, అది క్రైం నెంబర్ 26/2018గా ఐపిఎస్ సెక్షన్ 147, 148, 307, 302 ఆర్/డబ్ల్యూ, 149గా నమోదైంది. ఆ తర్వాత పోలీసులు కేసు దర్యాప్తు చేసి, చంపిన వారిపైన, వారికి ఆర్థికంగా సహాయం చేసి, ఆశ్రయం కల్పించిన వారిపైన మొత్తం 12 మందిపై ఐపిసి సెక్షన్ 147, 148, 120(బి), 307, 302, 109 ఆర్/డబ్ల్యూ, 149, ఆర్ ్మ యాక్ట్ సెక్షన్ 25(1బి) (స్మాల్ బి) కింద చార్జి షీటు దాఖలు చేసినారు. అందులో సాకే విక్రం, సాకే హరిలు మైనర్లు కావడం వల్ల వారిపై జువైనల్ కోర్టులో కేసు నడుస్తోంది. మిగిలిన 10 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజ య్‌కుమార్/ఎ6, తలారి సూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9, బోయ సాకే ఓబులమ్మ/ఎ10, బుక్కే ప్రభాకర్‌నాయక్/ఎ11, బొగ్గ ప్రసాద్/ఎ12 అను వారిపై అనంతపురం జిల్లా సెక్షన్స్ కోర్టులో ఎస్‌సి, 74/2022గా కేసు నమోదై, ప్రాసిక్యూషన్ తరపున 12 మంది సాక్షులను విచారించగా, పై వారిలో 7 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజయ్ కుమార్/ఎ6, తలారి సూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9 అను వారిపై నేరు రుజువు కావడంతో వారికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శజక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి 10వేలు రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు.

## మిస్ ఇండియా యూనివర్స్‌గా రియాసింఘా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఈ యేడాది మిస్ యూనివర్స్ ఇండియా 2024 కిరీటాన్ని గుజరాత్‌కి చెందిన రియా సింఘా దక్కించుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్ వేదికగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో రియా సింఘా విజయకేతనం ఎగురవేశారు. ఫైనల్లో మొత్తం 51 మందితో పోటీ పడి ఈ కిరీటాన్ని సొంతం చేసుకుంది రియా. 2015లో మిస్ యూనివర్స్ ఇండియాగా కిరీటాన్ని దక్కించుకున్న ఊర్వశి రౌతేలా ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా వ్యవహరించడం విశేషం. ఊర్వశి చేతుల మీదుగానే 'తాజ్‌మహల్ కిరీటం' పొందింది రియా.



సోమవారం ఢిల్లీ సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న అతిశీ

## పక్కన ఖాళీ కుర్చీతో.. సిఎంగా బాధ్యతలు చేపట్టిన అతిశీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఢిల్లీ నూతన సిఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చుని బాధ్యతలు చేపట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను ఆప్ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఈ సంద్భరంగా ఆతిశీ రామాయణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావిస్తూ రామాయణంలో రాజ్యాన్ని వదిలిపెట్టి రాముడు వనవాసానికి వెళితే ఆయన పాదుకలకు పట్టం కట్టి పాలించిన భరతుడిలా ఢిల్లీ ప్రభుత్వ బాధ్యతలు చేపట్టానని సిఎం అదిశీ పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అతిశీ ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గతంలో కేజ్రీవాల్ ఉపయోగించిన కుర్చీని పక్కన పెట్టుకుని తాను మరో కుర్చీలో ఆసీనులయ్యారు. ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్‌దేనని చెప్పారు. నాలుగు నెలల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మరోమారు కేజ్రీవాల్‌కు పట్టం కడతారని, ఈ కుర్చీలో మరోమారు ఆయనను కూర్చోబెడతారని తనకు విశ్వాసం ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ రామాయణంలో భరతుడితో తనను తాను పోల్చుకున్నారు. రాముడు వనవాసం వెళితే ఆయన తరఫున ప్రతినిధిగా పాలనాబాధ్యతలను భరతుడు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.

ప్రస్తుతం తాను కూడా అదేవిధంగా బాధ్యతలు చేపట్టానని వివరిం చారు. నాలుగు నెలల తర్వాత కేజ్రీవాల్ తిరిగి సిఎంవోకు వస్తారని, అప్పటి వరకు పాలన కుంటుపడకుండా తాను చూసుకుంటానని అతిశీ చెప్పుకొచ్చారు.

## అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏపి సిఎం చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన న్యాయ శాఖపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు బెంచి ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. మంత్రి వర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటు పైనా సిఎం సమీక్ష నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా 100 ఎకరాల్లో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియను ఏ మాత్రం ఆలస్యం కాకుండా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. అంతకు ముందు మైనార్టీ సంక్షేమ శాఖపై ఏపీ సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ పథకాల పునర్వ్యవస్థీకరణపై చర్చించారు. కడప హజ్ హౌస్,గుంటూరు క్రిస్టియన్ భవన్‌ను పూర్తి ఏయాలని అధికారులను సిఎం ఆదేశించారు. నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

## మైనారిటీ పథకాలకు కొత్తరూపు

>> ఉండేలా చూడాలని అన్నారు. వక్ఫ్ బోర్డుకు ఆదాయం తేవడంతో పాటు భూముల అభివృద్ధి పలాలు ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. అదేవిధంగా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం అంగీకారం తెలిపారు. ప్రభుత్వ శాఖలు మత కార్యక్రమాల్లో అనవసర జోక్యం చేసుకోవద్దని వారి గౌరవాలకు భంగం కలగకుండా ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సీఎం సూచించారు. ఇమామ్‌లకు మౌజంలకు నెలకు గౌరవ వూతనం కింద రూ.10వేలు, 5 వేలు ఆర్థిక సాయం హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.1లక్ష సాయం ఇచ్చే కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారు. క్రిస్టియన్లకు స్మశాన వాటికలు కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలు చెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ ఎండి ఫరూక్ అధికారులు పాల్గొన్నారు.

## త్వరలోనే నామినేటేడ్ పదవులు: సిఎం చంద్రబాబు

>> వినియోగించారు.ప్రజల మనో భావాలు దెబ్బతీసిందని,దోషులను వదలిపెట్టమని హెచ్చరించారు.గత ప్రభత్వం తప్పుతు సరిదిద్దుతూ వ్యవస్థలు చక్కబెడుతున్నట్లు చంద్రబాబు చెప్పా రు.ప్రజల సెంటిమెంట్‌తోను ఆడుకునే స్థాయికి వైకాంగ్రెస్ పార్టీ దిగజారింది.నేరం చేయడం, తప్పించుకోవడానికి ఎదురుదాడి చేయడం వారికి అలవాటుగా మారింది. ఇలానే వదిలేస్తే అబద్దా లను పదేపదే చెప్పి ప్రజలను మోస్తారు. అధికారం చేపట్టగానే తిరుమల నుంచి ప్రక్షాళన మొదలు పెట్టాం, తిరుమల గోవింద నామస్మరణే వినపడాలన్నారు. తిరుమల ఏ నినాదాలు వినపడకూడదని ఆదేశించామన్నారే. 2029 నాటికి తెలుగుదేశం పార్టీను తిరుగలేని శక్తిగా మారుస్తాం అన్నారు.నామినేటేడ్ పోస్టుల భర్తీ కసరత్తు చేస్తున్నాం, పార్టీ కోసం కష్టపడిన వారికి నామిననేటేడ్ పదవులు, కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం, కార్యకర్తలకు ప్రమదా బీమాను రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచామ న్నారు. కార్యకర్తలు స్వతహగా ఎదిగేలా వారికి ఎంపవర్ మెంట్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమం తరువాత సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ నీచ రాజకీయాలను గమనించి ప్రజలు అసహ్యపడుతన్నారన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 24-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.12.39
మృగశిర రా.9.53
వర్జ్యం : లేదు
దు.ఉ.8.30-9.18,
(2) రా.11.01-11.49
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం** :రాజకీయ, పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**వృషభం** : ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి కీలక సమాచారం.

**మిథునం**: ఇతరుల విషయంలో జోక్యం తగదు. విద్యార్థులు అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం** : కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు ముమ్మరంచేస్తారు.

**సింహం**: రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి పట్టింది బంగారంగా వుంటుంది.

**కన్య** : కాంట్రాక్టులు పొందుతారు. సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు. సంతానం నూతన ప్రయత్నాలు పొందుతారు.

**తుల** : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం**: ఉద్యోగాలలో చికాకులు ఎదురైనా అధికమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు**: కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధన లాభం పొందుతారు.

**మకరం**: చిరకాల సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య, వాహనాల విషయాలలో చాలా జాగ్రత్త అవసరం.

**కుంభం**: సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు. విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**మీనం** : శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నిబంధనల మేరకే బదిలీలు: డి.సిఎం పవన్



**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ బదిలీలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు తన పేషీ అధికారులతో సమీక్షించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షలో పంచాయితీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్స్,జిల్లా పంచాయితీ అధికారులు,జడ్పి సిఈఓ,డీఎల్‌డీఓ బదిలీల ప్రక్రియలో మాతృశాఖలో ఉన్న అధికారులకు పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు, నిబంధనలు పాటించడంతో ఇప్పటి వరకూ ప్రాధాన్యత లేని స్థానాల్లో ఉన్నవారికి ఇప్పుడు సరైన పోస్టింగ్ లభించినట్లు పవన్ తెలిపారు. దీనికోసం పారదర్శకంగా కసరత్తు చేసిన ఉన్నతాధికారులను ఆయన అభినందించారు. అదే విధంగా బదిలీల ప్రక్రియపై వచ్చిన ,కథనాలను., వాటిపై స్పందనను అధికారులు డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకువచ్చారు. అయితే వీటిని సమగ్రంగానే అధ్యయనం చేయాలన్నారు.నిబంధనలను అతిక్రమించి బదిలీలు చేస్తే చర్యలు తప్పవన్నారు.ప్రతి అంవాన్ని సీరియస్ తీసుకోవాలన్నారు.పొరపాట్లుకు అవకాశాలుండ కూడదన్నారు.ఒక నిబంధనను నిర్దేశించిన తరువాత ఆ పరిధి దాటకూడదన్నారు.దీని వలన మన నిబద్ధతను అనుమానించే పరిస్థితులు వస్తాయన్నారు.సమాచారం పబ్లిక్‌లోకి వెళ్ళేటప్పుడు కచ్చితంగా ఉండాలన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 23/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 766803
2nd Prize Rs.7000/- 53994
3rd Prize Rs.3500/-
25063 29218 55910 62800 68531
77559 79630 92092 94345 96365
4th Prize Rs.200/-
1105 1496 3007 3022 4563
5851 5980 7218 9304 9508
5th Prize Rs.100/-
0520 1634 1899 3525 3821
4611 4969 5008 7405 8707
6th Prize Rs.50/-
0023 2021 3247 4436 6429 8350
0065 2402 3291 4756 6611 8398
0558 2408 3298 4838 6764 8480
0650 2455 3337 4979 6852 8494
0683 2456 3340 5013 6875 8608
0738 2697 3443 5062 6888 8709
0852 2723 3531 5207 7019 8851
0998 2761 3640 5278 7068 8917
1030 2902 3683 5534 7133 9013
1101 2984 3763 5542 7530 9252
1103 3075 3886 5569 7587 9296
1253 3102 4027 5623 7748 9441
1342 3147 4151 5746 7928 9617
1369 3165 4191 5897 8016 9893
1423 3174 4271 6008 8098 9999
1884 3224 4278 6369 8257
1987 3240 4323 6385 8295

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 107020
2nd Prize Rs.7000/- 41344
3rd Prize Rs.3500/-
19129 20917 21274 35680 44480
47975 70018 71489 81641 87813
4th Prize Rs.200/-
1182 2657 2935 3772 3980
4380 6172 7076 7819 8913
5th Prize Rs.100/-
2617 3225 3429 6354 6359
7173 7182 7766 9880 9893
6th Prize Rs.50/-
0067 1175 3090 5135 6933 8792
0139 1220 3149 5224 7154 8806
0241 1241 3177 5309 7257 8863
0286 1595 3334 5326 7279 8993
0297 1670 3370 5568 7357 9032
0394 1893 3382 5730 7392 9171
0401 1901 3474 5738 7572 9260
0426 1913 3685 5910 7577 9303
0651 2086 3775 5963 7651 9446
0653 2102 4026 5999 7679 9579
0660 2121 4040 6041 7761 9720
0700 2357 4125 6171 7964 9917
0784 2664 4519 6259 8192 9924
0820 2665 4542 6374 8347 9945
0923 2694 4571 6718 8351 9961
1062 2776 4636 6743 8515
1131 2969 4942 6809 8595

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 432724
2nd Prize Rs.7000/- 07141
3rd Prize Rs.3500/-
[illegible]

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 146350
2nd Prize Rs.7000/- 99887
3rd Prize Rs.3500/-
[illegible]

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 532324
2nd Prize Rs.7000/- 89464
3rd Prize Rs.3500/-
02254 12438 31018 37407 49402
53128 74895 81913 82738 90180
4th Prize Rs.200/-
4023 4115 4469 5287 5308
5533 6817 8028 8559 9081
5th Prize Rs.100/-
1641 1850 2231 2860 2893
[illegible]

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 977976
2nd Prize Rs.7000/- 76531
3rd Prize Rs.3500/-
10723 17225 19250 24281 33295
36868 51048 57032 79682 90369
4th Prize Rs.200/-
0536 1956 3099 3188 3825
6518 7080 8118 8503 9620
5th Prize Rs.100/-
0847 2133 2283 2664 4712
[illegible]

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 382268
2nd Prize Rs.7000/- 13336
[illegible]

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 757246
2nd Prize Rs.7000/- 38637
[illegible]

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 559109
2nd Prize Rs.7000/- 59674
[illegible]

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 369340
2nd Prize Rs.7000/- 47825
[illegible]

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 347955
2nd Prize Rs.7000/- 69242
[illegible]

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 824744
2nd Prize Rs.7000/- 68574
[illegible]

# తిరుమల లడ్డూ వివాదం.. సుప్రీంను ఆశ్రయించిన వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో పిల్స్ దాఖలయ్యాయి. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని స్వామి కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో గానీ, నిపుణలతో గానీ విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు తిరుమల లడ్డూపై వివాదం కొనసాగుతుండగా గత టీటీడీ పాలకమండలి నిర్ణయాలపై ఏపీ సర్కార్ విచరాణకు ఆదేశించింది. దీంతో చైర్మన్ హోదాలో తీసుకున్న నిర్ణయాలపై వివరణ ఇవ్వాలని వైవీ సుబ్బారెడ్డిని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెవంట్ ఎస్పీ కోరారు. దీంతో వైవీ సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. టీటీడీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం రాష్ట్ర విజిలెన్స్ విభాగానికి లేదని, టీటీడీకి స్వయం ప్రతిపత్తి ఉందని, అంతర్గత విషయాలపై విచారణ రద్దు చేయాలంటూ సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. కాగా తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. తిరుమల పుణ్యక్షేత్రంలో ఇంత అపచారం జరిగిందా అంటూ మండి పడుతున్నారు. అలాగే లడ్డూ కల్తీపై అటు కేంద్రం ఇటు ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. జగన్, ధర్మారెడ్డిలను శిక్షించాల్సిందేనంటూ అమిత్ షా, సుప్రీం కోర్టు సీజేకు పలువురు లేఖలు రాశారు. అంతే కాకుండా సుప్రీంకోర్టు జోక్యం కోరుతూ పలువురు పిటిషన్ దాఖలు చేశారు.

## మంత్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గుజరాత్‌లో రాష్ట్ర బృందం పర్యటన

**సచివాలయం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పిపిపి విధానంలో రోడ్ల అభివృద్ధి, నిర్మాణం కొరకు గుజరాత్ లోని గిఫ్ట్ సిటిలోని రోడ్లను పరిశీలించనున్న రా ష్ట్ర హైలెవల్ కమిటీ బృందం వెళ్ళింది. రానున్న 6నెలల్లో ఆంధ్రలోని రహదారులను బాగుచేసే అవకాశం ఉందని ప్రభుత్వం ఇందుకు సిద్దంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో పిపిపి విధానం అమలు కు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయనున్న బృందం. గుజరాత్ పర్యటనలో మంత్రితోపాటు పాల్గొన్న ఆర్ అండ్ బి శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, ఆర్ అండ్ బి శాఖ ఈఎన్‌సి నయిముల్లా, ఏపి ఆర్డీసి చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్టోర్స్ రూంలో ఉన్న నెయ్యిడబ్బాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# నాణ్యతలో రాజీ లేదు

## రాబోవు రోజుల్లో లాబ్ ధృవీకరణతోనే అనుమతి

### ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి - వార్తకు స్పందన

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి కొనుగోలు చేస్తున్న సరకుల నాణ్యతకు సంబంధించి లాబ్ ధృవీకరణతోనే అనుమతిస్తామని, నాణ్యతలో రాజీ లేదని వార్త దినపత్రిక అందించిన సమాచారంతో రాబోవు రోజుల్లో అన్ని వస్తువుల్ని పరిశీలించిన తరువాతనే స్వీకరిస్తామని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన 'శివయ్యకు వాసన లేని నెయ్యి' శీర్షికకు స్పందించిన ఎంఎల్‌ఏ ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిశీలనలు జరిపించారు. సాయంత్రం ఆలయ పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ పలుమార్లు వార్తదినపత్రికను అభినందించారు. రాబోవు రోజుల్లో లడ్డులకు తయారు చేయు సరకులు శెనగపిండి, అన్నప్రసాదానికి వాడే బియ్యం, జీడిపప్పు, ద్రాక్ష, చక్కెర ప్రతి వస్తువును నాణ్యత పరిశీలించిన తరువాతనే స్టోర్స్‌కు అందించేటట్లు వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిని ఐదేళ్ళ పాటు పరిపాలించిన నాయకుని అవినీతి దాహంతో దేవస్థానం వ్యవస్థ కుప్పకూలిందన్నారు. లంచాల మయంగా మారిందన్నారు. దళారుల అడ్డాగా మారిందని ధ్వజమెత్తారు. ప్రతి ఒక్క చోట లంచాలు కాబట్టి నాణ్యత లేని సరకులను కాంట్రాక్టర్లు అందిస్తున్నారన్నారు. తాను అధికారం చేపట్టిన వంద రోజుల్లో అవినీతి పందికొక్కులను బయటకు పంపటంతో ఆలయ ఆదాయాలు నెలకు సుమారు రూ.2కోట్లు పెరిగిందన్నారు. వార్త సూచనలతో దిట్టం పెంచామన్నారు. అంతేకాక 'ప్రసాదా లంటే భక్తి భావం కలిగేటట్లు' బ్రాహ్మణులు మడిగట్టుకొని ఉండే వారి చేత మాత్రమే తయారు చేయిస్తామన్నారు. ఇక నెయ్యిని కాంట్రాక్టర్ ద్వారా కాకుండా సరాసరి కంపెనీల నుంచి కొనుగోలు చేయగలమన్నారు. వైష్ణవి కంపెనీకి సంబంధించి తాను ఆరా తీసానని ఈ కంపెనీ ఉత్తర భారత దేశంలో ఉందన్నారు. దాని పేరుతో కొందరు పబ్బం గడుపుకుంటున్నారని తనకు సమాచారం ఉందన్నారు. ఈ కంపెనీ పేరుతో ఖమ్మంలో బ్రాంచి ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. అయితే శ్రీకాళహస్తి దేవస్థానంకు సరఫరా చేస్తున్న నెయ్యి శ్రీకాళహస్తికి సుమారు 13 కిలో మీటర్ల దూరంలో ఉన్నట్లు తెలుసుకున్న ఎంఎల్‌ఏ అవాక్కయ్యారు. అంతా ప్రక్షాళన చేస్తున్నామని శ్రీకాళహస్తీశ్వరాలయం అన్నా, ఇక్కడ లడ్డు, పులిహోర ప్రసాదాలంటే భక్తి భావం కలిగేటట్లు తయారు చేయిస్తామన్నారు. కాగా తిరుపతి లడ్డుల వివాదం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొందరు నాయకులు వ్యవహరించారన్నారు. ప్రభుత్వం వారిని వదిలపెట్టదన్నారు.

ఐయస్ఐ ముద్ర ఉంది:

శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌మాట్లాడుతూ వైష్ణవి కంపెనీ నెయ్యిని ద్వారకా తిరుమల, కాణిపాకం, తిరుమలలో కూడా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. ఈ కంపెనీకి ఐయస్ఐ ముద్ర ఉందన్నారు. ఇక్కడ ప్రత్యేకంగా లాబ్ ఏర్పాటుకు రూ.15కోట్లు ఖర్చు అవుతుందని తరువాత దానిని నిర్వహణకు బోలెడు ఖర్చు ఉంటుందని కాబట్టి సాధ్యం కాదన్నారు. కాబట్టి లాబ్‌ల సర్టిఫికేట్లుతోనే తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత ఐదేళ్ళ కాలంలో లంచావతారాలు తయారై భయం, భక్తి లేకుండా పోయిందని శాసనసభ్యుడు అన్నారు. ప్రస్తుతం భయం, ప్రక్షాళన దిశగా అడుగులేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి మాజీ సిఎం జగన్ లేఖ

## - సిఎం చంద్రబాబు వ్యవహారాలపై ఫిర్యాదు



**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విపక్షాలను ఇబ్బంది పెట్టే రీతిలో సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, తిరుపతి లడ్డూ కల్తీ అంశంతో సహా అనేక తప్పుడు కేసులు తమ కార్యకర్తలపై పెడుతున్నారని ఆరోపిస్తూ ప్రధాన మంత్రికి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు విషప్రచారం చేస్తున్నారని లేఖ రాసారు. ప్రజలు మధ్య సున్నిత పరిస్దితులు సృష్టించే రీతిలో కథలు అల్లుతున్నారు. ఆయ ప్రభుత్వ హయంలో జరిగిన తప్పిదాలను తమ పార్టీపై వచ్చేలాగా విష ప్రచారం చేస్తున్నారని ఈ లేఖలో రాసారు. అబద్దాలకు పక్కదోవపట్టించి, వాస్తవాలను కప్పేదుతున్నారు. నిజాన్ని నిలువునా తొక్కేస్తున్నారన్నారు. తిరుమల, తిరుపతి దేవస్దానం ప్రాంగణాన్ని రాజకీయవేదికగా చేస్తున్నారన్నారు. కల్తీ నెయ్యి అంటూ చంద్రబాబు చెబుతున్న నెయ్యి ఆయన పదవి చేపట్టిన తరువాతనే జరిగిందన్నారు. రాష్ట్రం ప్రతి అంశాన్ని రాజకీయంశాలతో ముడిపెట్టి చంద్రబాబు కుట్రులు చేస్తున్నారన్నారు. రాజకీయాల్లో భాగంగా ఎప్పుడో జరిగిన కేసుల్లో తమ పార్టీ కార్యకర్తలను 41 సీఆర్పీసీ ఇచ్చి అరెస్ట్‌చేసినా తప్పుడు కేసులు పెడుతున్నారు. తమ కార్యకర్తలపై జరుగుతున్న దాడు, అక్రమ కేసులు నమోదు, తిరుపతి లడ్డూ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలన్నారు. చంద్రబాబు అక్రమాలకు అడ్డకట్ట వేయాలన్నారు. ఈ వ్యవహారంపై తాము న్యాయస్దానాన్ని ఆశ్రయించారన్నారు.

## దేవాదాయ శాఖలో 14 మంది డిప్యూటీ కమిషనర్లు బదలీ

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** దేవదాయ శాఖలో ఉప కమీషనర్లు, అదే కేడర్, వివిధ ఆలయాల ఈవోలుగా పనిచేస్తున్న 14మందిని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వివిధ ప్రధాన ఆలయాలకు చెందిన ఆరుగురు ఈఈలుచ ఇంకా కింద స్దాయి ఇంజినీర్లు, ఆలయ సిబ్బందిని బదిలీ చేస్తూ ఉత్తర్వుల జారీ అయ్యాయి, ఈ శాఖలో ఇతర క్యాడర్ అధికారులను బదిలీ చేస్తున్నారు, ఆ ప్రక్రియను పూర్తి చేసారు. బదిలీ అయిన వారంతా వెంటనే వారికి కేటాయించిన విధుల్లో చేరవలసి ఉంటుంది.

## 25న ఆరుద్ర నక్షత్రం: శాంతి హోమాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ఈ నెల 25న శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సన్నిధిలో హోమాలు, పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ, తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సోమవారం తెలిపారు. బుధవారం మహాశివుని జన్మనక్షత్రం ఆరుద్ర రోజున ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

ఆ రోజు ఉదయం 9 గంటలకు ఆచ్చుత రాయల మండపంలో లోక కళ్యాణార్థం శాంతి హోమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## శివయ్యను దర్శించుకున్న 25వేల మంది భక్తులు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయానికి పెరటాసి నెల రద్దీ చోటు చేసుకుంది. నాలుగురోజులుగా ఆలయంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. సోమవారం భక్తుల సంఖ్య పెరిగింది. సాయంత్రం రాహు కాల సమయం లో పూజలకు భక్తులు కదలి వచ్చారు. దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయం లోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ వివరించారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యం గా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసు కుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 2638 మంది కాగా రాహుకేతదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 134 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 37 జరిగాయి.

# తిరుమల సమాచారం

## సర్వదోషాల నివారణకు శాంతిహోమం

### - లడ్డూలు, నైవేద్యాలకు ఎలాంటి దోషం ఉండదు - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం, సర్వదోషాల నివారణకు దేవదేవుని ఆలయంలో ఆగమోక్తంగా శాంతి హోమం నిర్వహించామని టిటిడి ఇఒ జె. శ్యామలరావు తెలిపారు. ఇకనుండి లడ్డూప్రసాదాలు, నైవేద్యాలకు ఎలాంటి దోషాలు ఉండవని, భక్తులు సంతోషంగా స్వీకరించవచ్చని చెప్పారు. ఇటీవల లడ్డూలకు కల్తీ నెయ్యిలో భాగంగా జంతువుల కొవ్వునూనె వాడారనే భక్తుల్లో అపోహలు నెలకొనడంతో, భక్తుల్లో విశ్వాసం పెంచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో సోమవారం ఉదయం ఆలయంలో మహాశాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ చేపట్టామన్నారు. లడ్డూ ప్రసాదాలపై భక్తుల్లో ఉన్న అపోహలు పక్కన పెట్టాలని ఇఒ కోరారు. లడ్డూప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని బంగారుబావిచెంత ఉన్న యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాలను టిటిడి నిర్వహించింది. ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు, 8మంది ఆగమపండితులు, రుత్వికులతో ఈ శాంతి హోమం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు చేపట్టారు. యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం కుంభప్రోక్షణ నిర్వహించి, విశేష నైవేద్యం సమర్పించారు. సాయంత్రం 6గంటలకు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తమతమ ఇళ్ళల్లో దీపారాధనచేసి క్షమామంత్రాలైన "ఓంనమో నారాయణాయ, ఓంనమో భగవతే వాసుదేవాయ, ఓం నమో వేంకటేశాయ" అంటూ పఠించి శ్రీవారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకులు గోవింద రాజదీక్షితులు, కృష్ణశేషాచలదీక్షితులు, ఆగమ సలహాదారులు రామకృష్ణదీక్షితులు, సీతా రామదీక్షితులు, వేదపారాయణదారులు పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల బూందిపోటు, లడ్డూపోటు, లడ్డూవితరణశాల, నెయ్యినిల్వ ట్యాంకర్లు, ఉగ్రాణంలో పంచగవ్యప్రోక్షణ చేసి గత తప్పిదాలను దోషాలను పోగొట్టాలని వేడుకున్నారు.

## నేను తప్పుచేసి ఉంటే..

### దేవుని చెంత మాజీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి ప్రమాణం - అడ్డుకున్న పోలీసులు

**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ప్రియ భక్తుడిగా.... దైవచింత కలిగిన సేవకుడిగా టిటిడి బోర్డులో రెండు సార్లు చైర్మన్‌గా, మూడు సార్లుపాలకమండలి సభ్యుడుగా సేవలందిం చానని, తానుగానీ తప్పుచేసి ఉంటే నేను నాకు టుం బం సర్వ నా శనం అయిపో వాలని మాజీ టిటిడి చైర్మన్ భూమన కరు ణాకర్‌రెడ్డి ఉత్క ంఠ నడుమ ప్ర మాణం చేశా రు. పవిత్ర లడూ ్డ ప్రసాదం తయా రీలో తప్పు జరిగి ఉంటే సర్వ నాశనం అయి పోతాం అని ఘా టుగా వ్యా ఖ్యా నిం చా ర ు. స్వామి చెంత సేవ కుడి గానే తాను సే వలందించానని, సామాన్యభక్తులకే అదిక ప్రాధాన్యతనిచ్చానన్నారు. ఇటీవల లడ్డూప్రసాదాల తయారీలో నెయ్యికల్తీ జంతువుల కొవ్వునూనె వాడారనే వివాదంపై ఆయన సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు.

# డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ ఆవిష్కరణ



డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ ఆవిష్కరణ దృశ్యం

**విజయవాడ.సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత రచయిత, విమర్శకుడు డాక్టర్ పైడిపాల సాహిత్యాన్ని మనస్సు కవి ఆత్రేయపై రచించిన అక్షర శిల్పి ఆత్రేయ పుస్తకావిష్కరణ విజయవాడ ఐలాపురం సభా ప్రాంగణంలో జరిగింది. పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, చలనచిత్ర దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, పుస్తక స్వీకర్త డాక్టర్ యండ్లూరి రామసుబ్బారెడ్డి, రెంటాల జయదేవ్, కొల్లూరు పాల్గొని ఆత్రేయ రచన పటిమను శ్లాఘించారు. ఆత్రేయ సాహిత్యాన్ని విశ్లేషిస్తూ వ్యాససంపుటి రాసిన పైడిపాలను ప్రసంసించారు. ఆత్రేయ రచనల్లో ఆర్ద్రత, అభ్యుదయం, విరహం, ప్రేమతో పాటు అనేక నవ్యాంశాలుంటాయన్నారు. ఆయనపై పైడిపాల లోతైన పరిశీలన చేసారన్నారు. ఆయన రచనల్లో అభ్యుదయంశాలు అంతర్లీనంగా ఉంటుం దన్నారు.

ఆత్రేయ రచన లెన్నింటినో శ్రీశ్రీ రాసారనే అభిప్రాయపడిన సందర్భాలున్నాయన్నారు. ఆత్రేయ కవిత్వం అజరా మరం అన్నారు. ఆత్రేయ రాసిన అనేక గీతాలు ఇప్పటికి పాటల పెదాలపై పల్లవిస్తుంటాయన్నారు. న వ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, కందికొండ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యత్వం మాటున చీకటిలోకి నెట్టేసారు

## - మాజీ ఎంపి మోపిదేవి వెంకటరమణ - టిడిపిలో చేరతామని వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యసభ సభ్యత్వంపై తనకు ఆసక్తి లేదని మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ స్పష్టం చేసారు. తనను మాజీ సీఎం జగన్ నాలుగేళ్ళు రాజ్యసభ సభ్యత్వం మాటున చీకటిలోకి నెట్టెసారన్నారు. కనీసం నియోజకవర్గం ప్రజలకు కుడా అభివృద్ది పనులు చేయలేకపోయానన్నారరు. నలుగురికి సీట్లు ఇప్పించే స్దాయి నుంచి గత ఎన్నికల్లో సీటు తెచ్చుకోలేని స్దితికి వైకాంగ్రెస్ పార్టీలో దిగజార్చారన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు సభా ప్రాంగణంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మత్స్యకార సామాజిక వర్గ నేతలతో ఆత్మీయ సమావేశ: నిర్వహించారు. ఈ సమావేశంలో మోపిదేవి మాట్లాడుతూ ఇన్నేళ్ళు బాధ్యతగా రాజకీయాలు చేసానన్నారు. పార్టీ మారే నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని ఊహించలేదన్నారు. మాజీ సీఎం జగన్‌తో నా ప్రయాణం ఏలా సాగిందో అందరికి తెలుసు, కొన్ని సందర్బాల్లో అధికారంలో ఉన్నమా ? ప్రతిపక్షంలో ఉన్నామో అని ప్రశ్నించుకున్నాను. ఇంత వరకు ఒకరితో వేలెత్తి చూపించు కోవడంలేదు, ఎన్నికల్లో టికెట్ ఇవ్వ లేదన్నారు. రాజ్యసభ సభ్యత్వంపై నాకతం ఆసక్తి లేదు, ప్రజల్లో ఉండా ల నుకున్నాను. జగన్‌తో ఇంత దూరం ఏర్పడిన తరు వాత ఆయన నాయత్వంలో పని చేయడం సరికాదని ఎన్నికల ముందే పార్టీ మార దమను కున్నాను. పార్టీకి ద్రోహం చేసినట్లు అవుతుందని ఆగాను. పార్టీ నిల బెట్టిన అభ్యర్ధి కోసం ఎన్నికల్లో కష్టపడ్డాను, కష్టపడి ఈ స్దాయికొచ్చాక రాజకీయాల్లోంచి వైదోలగడం సరికాదని ఆలోచించుకొని తెలుగుదేశం పార్టీలో చేరతానని ఢిల్లీలో చెప్పాను, మీ నిర్ణయం చెప్పాలనా ఈ సమావేశం నిర్వహించామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మత్స్యకారుల పిల్లల కోసం గురు కులాలు, 55 ఏళ్ళకు పింఛన్ ఇప్పించిన ఘనత సీఎం చంద్ర బాబుదేన న్నారు. మత్స్యకార సామాజిక వర్గాన్ని స్వర్ణయుగంలోని తీసుకెళ్తామన్నారు. అమరావతిలో ఎకరం స్దలంలో మత్స్యకార భవనాన్ని నిర్మిస్తామన్నారు. వైకాంగ్రెస్ పార్టీలో శాసనమండలి పదవి ఇచ్చినా సమస్యలు తీర్చే అవకాశం మాత్రం ఇవ్వలేదని మాజీ ఎంఎల్‌సీ కర్రి పద్మశ్రీ అన్నారు. ఈ సమావేశంలో మోపిదేవి వెంకటరమణను ఘనంగా సత్కరించారు.



మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణను సన్మానిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## మానవ అక్రమ రవాణాపై 26,27 తేదీలలో విజయవాడలో సదస్సు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ అక్రమ రవాణాపై ఈ నెల 26,27 తేదీలలో నేషనల్ కన్సల్టేషన్ ఆన్ సైబర్-ఎనేబుల్డ్ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై రెండు రోజుల పాటు సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రజ్వల స్వచ్ఛంధ సంస్ధ సంయుక్త అధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్‌లో ఈ నెల 26,27 తేదీలలో నిర్వహించే ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల ప్రతినిథులు హాజరుకాను న్నారు. మానవ అక్రమ రవాణా నిరోధక చర్యలపై పోలీస్, ప్రాసిక్యూటర్స్, జ్యుడిషియల్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వారి వారి అభిప్రాయాలను ఈ సదస్సులో తెలియచేసి, కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


నం.353/17/2023-న్యూ టెక్నాలజీ
భారత ప్రభుత్వం
నవ & పునరుత్పాదన ఇంధన మంత్రిత్వ శాఖ
అటల్ అక్షయ్ ఊర్జా భవన్, CGO కాంప్లెక్స్, ఎదుట
లోధి రోడ్, న్యూఢిల్లీ-110003

జాతీయ హరిత ఉదజని మిషన్ (NGHM) అధీనంలో మిషన్ సెక్రటేరియట్ యొక్క ఆవిర్భావానికి భారత ప్రభుత్వ అనుమతించింది. అందువలన హరిత ఉదజని జీవ పర్యావరణ అభివృద్ధికి తోడ్పాటు అందించగల ఆసక్తిగల భారత జాతీయుల నుండి కాంట్రాక్ట్ ప్రాతిపదికపై ప్రభుత్వంలో చేరడానికి వివిధ ఉద్యోగాల నిమిత్తం (పే లెవెల్ 10-13A) దరఖాస్తులు కోరబడుతున్నవి. ఉద్యోగ ఖాళీ సర్క్యులర్ యొక్క పూర్తి వివరాలు నవ మరియు పునరుత్పాదన ఇంధన మంత్రిత్వ శాఖ యొక్క వెబ్‌సైట్ www.mnre.gov.inపై అందుబాటులో ఉన్నాయి.

దరఖాస్తు దాఖలు (ఇ-మెయిల్ ద్వారా మాత్రమే)కు చివరి తేదీ, ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఈ సర్క్యులర్ ప్రచురణ తేదీ నుండి ఒక నెల కాలం.

సం/- అరుణవ సేన్ గుప్తా
భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ
CBC 28101/11/0004/2425 ఇ-మెయిల్: recruitment-mnre@gov.in



Hero FINCORP

హీరో ఫిన్ కార్ప్ లిమిటెడ్
CIN : U74899DL1991PLC046774
రిజిస్టర్డ్ కార్యాలయం: 34, కమ్యూనిటీ సెంటర్, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.
ఫోన్: 011-49487150 ఫ్యాక్స్: 011-49487150 ఇమెయిల్: litigation@herofincorp.com
వెబ్‌సైట్ : www.herofincorp.com

"అనుబంధం IV-A" (నిబంధన 8(6) ఏర్పాటు చూడండి) స్థిరాస్తి విక్రయానికి విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్సమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్సమెంట్) నిబంధన 2002 యొక్క నిబంధన 8(6) ఏర్పాటుతో చదువబడే నిబంధనల ప్రకారం స్థిరాస్తి యొక్క విక్రయానికి విక్రయ ప్రకటన ఇ-వేలం

[illegible]

| ఋణ గ్రహీత పేరు (బి)/ హామీదారులు (జి)/చిరునామాలతో | కవర్ట్ చార్జ్ సెక్యూరిటీ యొక్క చిరునామా క్రింద వేలం | రిజర్వ్ ధర (RP) |
|---|---|---|
| 1. M/s. చేతన ఎంటర్ ప్రైజెస్ దాని యజమాని ద్వారా, శ్రీమతి పి.అరుణ దాని సమోదిత కార్యాలయం కలిగినది వద్ద : ప్లాట్ 0.105, గ్రౌండ్‌ఫ్లోర్, బ్లాక్ నం.8, గణేశ్ డీసిల్ సర్వీస్ కాంప్లెక్స్, 2వ క్రాస్, ఆటోనగర్, 3వ రోడ్, విజయవాడ-520007. వద్ద కూడా : 54-8-70, 2వ రోడ్, జవహర్ ఆటోనగర్, విజయవాడ, కృష్ణాజిల్లా-520007, వద్ద కూడా : 1-118, తాడిగడప, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521137. 2. M/s. పవన్ మెటల్ ప్రాడక్ట్స్, దాని యజమాని ద్వారా, శ్రీమతి పి.అరుణ దాని సమోదిత కార్యాలయం కలిగినది వద్ద : ప్లాట్ 0.105, గ్రౌండ్‌ఫ్లోర్, బ్లాక్ నం.8, గణేశ్ డీసిల్ సర్వీస్ కాంప్లెక్స్, 2వ క్రాస్, ఆటోనగర్, 3వ రోడ్, విజయవాడ-520007. 3.శ్రీమతి పి.అరుణ వద్ద నివాసం : 1-118, తాడిగడప, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521137. 4.శ్రీ పరకాల శ్రీనివాస్, వద్ద నివాసం : 1-118, తాడిగడప, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521137. | కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, పెనమలూరు సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, తాడిగడప గ్రామ పంచాయతీ ఏరియా, తాడిగడప గ్రామంలో ఉన్న ఇం.నం. 1-118, Asst No.109, S.No. 92/1లోని దానిలో అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో RCC బిల్డింగ్ యొక్క 490చ.అ ప్లింత్ ఏరియాతో కలిపిన నివాసిత స్థలం యొక్క 166.65 చ.గజాలు లేదా 139.33 చ.మీ. యొక్క విస్తీర్ణం. సరిహద్దులు: తూర్పు: 9అ వెడల్పు జాయింట్ బజార్, దక్షిణం : పంచాయత్‌రోడ్, పడమర : కోగంటి కవిత యొక్క ఆస్తి. ఉత్తరం: మేడసాని వెంకట కృష్ణారావు యొక్క ఆస్తి. | రూ. 57,00,000/- ; రిజర్వ్ ప్రైస్ యొక్క 10% బయానా మొత్తం: రూ. 5,70,000/- ; ఇన్‌క్రిమెంటల్ మొత్తం: రూ. 1,00,000/- |

| సదరు ఆస్తి అమ్మకం వలన రికవరీ కొరకు రావలసిన బకాయి మొత్తం | ఆస్తి యొక్క ఆన్-సైట్ తనిఖీ తేదీ/సమయం అధీకృత అధికారి పేరుతో | బయానా యొక్క దాఖలుకు చివరి తేదీ మరియు పాల్గొనడానికి అభ్యర్థనా పత్రం, KYC, డాక్యుమెంట్లు, పాన్ కార్డు, బయానా యొక్క రుజువు వగైరా | ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం 5 నిమిషాలు ఆటో పొడిగింపుతో |
|---|---|---|---|
| రూ.83,41,103.29 (రూపాయలు ఎనభై మూడు లక్షల నలభై ఒక్క వేల ఒక వంద మూడు మరియు ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) 10.10.2022 నాటి బకాయి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా మరియు రూ.9070267.95 రూపాయలు తొంభై లక్షల డెబ్బై వేల మరియు రెండు వందల అరవై ఏడు మరియు తొంభై ఐదు పైసలు మాత్రమే 09.08.2024 నాటి బకాయిలు, అవి వడ్డీతో మరియు ఇతర ఛార్జీలతో. | 28-10-2024న లేదా ముందు ఉ.12.00గం. నుండి సా.5.00గం. వరకు, అధీకృత అధికారి: శ్రీ పి.శ్రీకాంత్ రెడ్డి మొబైల్ : 8639225984 ఇమెయిల్: peddi.reddy@herofincorp.com మీరు శ్రీ స్వాగత్ గోయల్ వీరిని కూడా సంప్రదించవచ్చు మొబైల్ : 9711035858, ఇమెయిల్ ఐడి : swagat.goyal@herofincorp.com | 29-10-2024 తేదీన లేదా ముందు సా.5.00గం. వరకు మరియు RTGS/NEFT ద్వారా బయానా | 30-10-2024 సమయం : ఉ.10.00గం. నుండి మ.1.00గం.వరకు |

ఉద్దేశం గల కొనుగోలుదారులు ద్వారా గానీ/ బిడ్డర్లు వారి బయానా మొత్తాన్ని RTGS/NEFT లేదా డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా గానీ అకౌంట్ నం. 00030310016156లో డిపాజిట్ చేయవలెను. లబ్ధిదారుని పేరు: "Hero Fincorp Limited", IFSC Code: HDFC0000003

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :
1. ఇ-వేలం 'ఎక్కడ ఎలా ఉన్నదీ అక్కడ అలా పద్ధతిపై' మరియు 'ఏమిటి ఎలా ఉన్నదీ అలా' మరియు 'అక్కడ ఉన్నది ఏముంటే అదంతా' మరియు రికోర్స్ లేకుండా పద్ధతిపై "ఆన్‌లైన్"లో నిర్వహించబడతాయి.
2. ఇ-వేలం, M/s ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ద్వారా (హెల్ప్‌లైన్ నం(లు) 9173528727, 07961200576/544/594/ 596/531/583/569/6351896643 మరియు ఇ-మెయిల్ ఆన్ సపోర్ట్ @auctiontiger.net/ maulik.shrimali@auctiontiger.net) వారి యొక్క వెబ్ పోర్టల్ https://sarfaesi.auctiontiger.net ద్వారా నిర్వహించబడతాయి.
3. [illegible]
4. [illegible] https://sarfaesi.auctiontiger.netలో ప్రమరించబడినది.

తేది : 24.09.2024, ప్రదేశం : విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి,హీరో ఫిన్‌కార్ప్ లిమిటెడ్.

వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటిపైపు పయనం సాగించాలి.

-ఖలీల్ జీబ్రాన్

# రాక్షసక్రీడను నియంత్రించలేమా?


ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృతరూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకివస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక, వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడడం లేదు. ఇన్నేళ్లుగా ఇంతగా సాగుతున్నా ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన చర్యలు తీసుకొని నిరోధించలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు స్పష్టమైనసాక్ష్యాలతో వెలుగుచూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి కారకులకు శిక్ష వేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతున్నది. ర్యాగింగ్ భూతాన్ని అణచివేసేందుకు నాలుగైదు దశాబ్దాల క్రితమే చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. చట్టాలకు సామాన్యులు లోకువ అయితే సమర్థులకు చట్టాలు లోకువ అవుతున్నాయి. ఈ కారణంగా నిందితులు ఏదోరకంగా బయటపడగలుగుతున్నారు. అందులోనూ నిందితుల్లో ఎక్కువ శాతం రాజకీయ అండదండలున్న లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడం అధికారులు వారిజోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారే మోననిపిస్తున్నది. దీంతో ఎవరు ఏం చేసినా, ఎన్ని హెచ్చరికలు చేసినా భయం లేకుండాపోయి నిరాటంకంగా ర్యాగింగ్ జరుగుతున్నది. సీనియర్ల వేధింపులపై 2019- 21 మధ్యకాలంలో విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యుజిసి)కి అందిన ఫిర్యాదులు కొద్దిగా తగ్గినట్టు కన్పించినా అది కొవిడ్ విజృంభణ వల్లనేనని తెలుస్తు న్నది. 2022లో యుజిసికి దాదాపు పదకొండువందల ఫిర్యాదులు అందితే 2023 నాటికి అది పన్నెండువందల నలభైకి చేరుకుంది. ఫిర్యాదులు అంది నమోదు చేసిన ఈ ర్యాగింగ్ సంఘటనలు మాత్రమే యుజిసికి అందు తున్నాయి. తమ కాలేజీ గౌరవం కోసం, ఇతర కారణాల వల్లనో యాజమాన్యాలు ర్యాగింగ్ సంఘటనలను కప్పిపుచ్చుతున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. గతంలో విద్యాసంవత్సరం ఆరంభంలోనే ఇవి జరిగేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. యేడాదంతా ఎప్పుడుపడితే అప్పుడు జరుగుతూనే ఉన్నట్లు సమాచారం. అంతెందు కు వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థిని ఆత్మ హత్య, వయనాడ్‌లోని వెట్నరి వైద్యవిద్యార్థి సిద్ధార్థ బలవన్మరణం జనవరి, ఫిబ్రవరి నెలలో జరిగినవే. ర్యాగింగ్ నియంత్రణ విషయంలో విద్యాసంస్థల యాజ మాన్యాలు, ప్రభుత్వాలు అంత కఠినంగా వ్యవహరించ డం లేదనిపిస్తోంది. గత ఆరేళ్లలో దేశంలో రెండు డజన్ల మందికిపైగా మెరికల్లాంటి విద్యార్థులు ఈ రాక్షస క్రీడకు బలమైపోయారు. కొందరు ఏకంగా చదువులకు స్వస్తి చెప్తున్నారు. ఈ ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ లాంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెప్తారు. ఇది రానురాను అన్ని కళాశాలలకు పాకింది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలో అడుగు పెట్టిన విద్యార్థులకు బెరుకు భయం పోగొట్టుకోవడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం. ఆరంభ దశలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక విద్యుత్‌కేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీలసాహిత్యం నీలిచిత్రాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్ఠకు చేరుకున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూడా మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. అకారణంగా ఎంతో భవిష్యత్ ఉన్న తమపిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాలకు గర్భశోకం ఎలా తీరుతుందో ఒక్కసారి ఆలోచించాలి. వివేచణ, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక అకృత్యాలకు పాల్పడుతూ ర్యాగింగ్ పేరుతో హింసించే వారిని విద్యార్థులంటే విద్యా ర్థుల లోకానికే అగౌరవం. ర్యాగింగ్‌ను అదుపు చేయడాని కి ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జనభర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విషసంస్కృతిని నిరోధించేందుకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకు వచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమో దించిన ఈ ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురి చేసినవారికి ఆరునెలలు జైలుశిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించవచ్చు. కిడ్నాప్ చేసినా, లేక ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయినా ఐదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా,ఆత్మహత్యకు ప్రేరేపించినా జీవితకాలం లేదా పదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటిని మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయావిద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక, వారిని మరొక చోట ఎక్కడా చేర్చుకోరాదని ప్రకటనలో పేర్కొంది. చట్టమైతే చేశారు. కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపించింది. దేశమంతా ఇదే పరిస్థితి ఉంది. అందుకే ఈ రాక్షసక్రీడ యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. శిక్షల శాతాన్ని పరిశీలిస్తే ఏమేరకు చట్టం అమలవుతున్నదో స్పష్టమవుతుంది. రాజకీయాలకు అతీతంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితేనే ర్యాగింగ్‌కు పాల్పడిన వారికి, ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలు అందించగలుగుతాం. ఈ ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, కేసులు అన్నీ నిష్ప్రయోజనమే.

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్.లాంగ్‌ఫెలో

నీవెవరినో చూసి అనుకరించాలనుకునే కంటే నీకు నీవు సహజంగా ఉండటం ఎంతో శ్రేయోదాయకం.



బెర్నార్డ్ షా

# ప్రజావాక్కు



### ఒక దేశం ఒకే ఎన్నిక

కేంద్రప్రభుత్వం ఒకదేశం,ఒకే ఎన్నికల విధానానికి అంగీకారం తెలిపింది. అది చట్టమై, కార్యరూపం దాల్చడానికి మొదటిగా అవసరమైన కేబినెట్ ఆమోదం పొందింది. అయితే ఈదిశగా ఇది మొదటి అడుగు మాత్రమే. వాస్తవ రూపం పొందాలంటే చాలాదూరం, సమయం,కృషి అవసరమవుతాయి. నిజానికి దేశమంతా, రాష్ట్రాల, స్థానిక సంస్థలు సహాఎన్నికల్ని ఒకేసారి పూర్తి చేయాలనుకోవడం ఒక ఆదర్శం. అది ఆచరణలో పెట్టడానికి మాత్రం ఇప్పుడున్న వాతావరణం కానీ, సంసిద్ధత గానీ సరిపోదు. ఉదాహరణకి ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు. జమ్మూకాశ్మీర్, హర్యానా, మహారాష్ట్రలకు ఒకేసారి జరపొచ్చు. కానీ పండుగలు, భద్రత పేరుతో మహారాష్ట్ర ఎన్నికల్ని ఎన్నికల సంఘం వెనక్కి పెట్టింది. మూడు రాష్ట్రాల ఎన్నికల నిర్వహణకే ముప్పయిసార్లు ఆలోచించాల్సి వస్తే దేశమంతా ఒకేసారి చేయగలగడం ఆలోచించగలమా?

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలి

ప్రకృతి వైపరీత్యాలకు తోడు ఫార్మాకంపెనీల్లో అకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటి దుష్ఫలితాలు భయంకరంగా ఉంటున్నాయి. ప్రాంతంఏదైనా కార్మికుల సంఖ్యను బట్టి లోపల ఫైర్ సేఫ్టీ పరికరాలు, అంబులెన్స్ అత్యవసర వైద్యం ఖచ్చితంగా ఉండాలి. ప్రమాదాల నివారణకు విధుల నిర్వహణలో ప్రత్యేక నిపుణత గలిగేటట్లు జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వాలి. పరిహారం ఎంత ఇచ్చినా ప్రాణం కోల్పోయిన కార్మికుడి లోటు ఎవ్వరం తీర్చలేరు. కనుక యాజమాన్యాలు తగిన చర్యలు ఏర్పాటు చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### గెజిటెడ్ హోదా కల్పించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలలో జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్‌పోస్టులను భర్తీ చేసింది. వీరికి గెజిటెడ్ హోదా ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌లకు గెజిటెడ్ హోదాకల్పించారు. కానీ గురుకులాలలో జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్‌కు కల్పించలేదు. గురుకుల లెక్చరర్స్‌లలో చాలా మంది డాక్టరేట్ పట్టభద్రులున్నారు. వారికికూడా గెజిటెడ్ హోదా కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### నిరుపయోగంగా 'ఇ-దర్శన్' కేంద్రాలు

దేశవ్యాప్తంగా సుమారు 100కుపైగా ముఖ్య ప్రాంతాల్లో టిటిడీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 'ఇ-దర్శన్' కేంద్రాల ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో దర్శనం, సేవ టికెట్‌లు, వసతి గదులు భక్తులు సులభంగా పొందేవారు. గత ఐదు సంవత్సరాలుగా వీటిని పూర్తిగా మూసివేయడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.తిరుమల శ్రీవారిదర్శనానికి సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఆర్జిత సేవ టికెట్‌లు, వసతి గదులు బుకింగ్‌లను మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో కేటాయించడంతో సామాన్యభక్తులు శ్రీవారి దర్శనానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. టిటిడి అధికారిక వెబ్‌సైట్, యాప్ ద్వారా స్వయంగా టికెట్‌లు బుక్ చేసుకోలేని భక్తులు బయట ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించి అధికమొత్తంలో డబ్బులు చెల్లించి దర్శన టికెట్‌ల కోసం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ఊపిరిపీల్చుకుంటున్న శ్రీలంక

శ్రీలంక మళ్లీ ఊపిరిపీల్చుకుంటోంది. మళ్లీ కొత్త అడుగులు వేస్తోంది. లాటిన్ అమెరికా దేశాలలో లాగే ఇక్కడ కూడా ఎర్ర సూరీడు అందలం ఎక్కబోతున్న నేపథ్యంలో కొత్త ఆశలతో కొత్త ఆలోచనలతో తన ప్రయాణం సాగించడానికి శ్రీలంక ఎదురుచూస్తోంది.ఉక్కిరిబిక్కిరి అయిన ఆర్థికవ్యవస్థను, అందువల్ల వచ్చిన జనబాహుళ్య వ్యతిరేకతను తిరిగి నమ్మకంగా మలుచుకోవడం అతిపెద్ద సవాల్. చైనా ఇచ్చిన అప్పుల ఊబిలో పడిన శ్రీలంక ఓడరేవును 99 యేళ్లపాటు లీజుకు ధారాదత్తం చేసి ఇప్పుడు బిత్తర చూపులు చూస్తోంది. ప్రజల నిర్ణయాల ఆధారంగా మాత్రమే ప్రభుత్వ పాలసీలు రూపకల్పన జరగాలి తప్ప విశృంఖల విచ్చలవిడితనం పనికిరాదు.

-భారత అవినాష్, జనగామ

### పెరిగిన మాతాశిశు మరణాలు

తెలంగాణ రాష్ట్రంలో మాతా శిశు మరణాలు అధికమైనవి అని వివిధ వర్గాలు తెలుపుతున్నాయి. దీనిపై ప్రభుత్వం నివేదిక తయారు చేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు నిర్లక్ష్యం వహించకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. రవాణా సౌకర్యం లేని మారుమూల ప్రాంతాలకి వైద్యులను కేటాయించి గర్భిణీ స్త్రీలకు వైద్యపరమైన సూచనలుచేస్తూ నాణ్యమైన, వైద్యసదుపాయాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం మాతాశిశు మరణాలరేటు తగ్గించేవిధంగా చర్యలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పెరుగుతున్న ఆత్మహత్యలను నిరోధించలేమా?

***ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ 21నవంబర్ 2022న మొదటి ఆత్మహత్యనిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025నాటికి సమర్థవంతమైన నిఘాయంత్రాంగాలను ఏర్పాటు చేయడం,2027 నాటికి ప్రతి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్య నిరోధక సేవలను ఏర్పాటు చేయడం,అన్ని విద్యాసంస్థలలో 2030నాటికి మానసిక ఆరోగ్యపాఠ్యాంశాలను చేర్చడంద్వారా 2030నాటికి ఆత్మహత్య మరణాలను 10శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.***

మహారాష్ట్ర థానేలో 28యేళ్ల సివిల్ సర్వీసెస్ ఔత్సాహికుడు భవనంలోని ఎనిమిదో అంతస్తుల నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త అందరిని కలచివేసింది. నేడు భారతదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రజారోగ్య సంక్షోభం ఆత్మహత్య యువతలో మరణానికి ఇది ప్రధాన కారణం. ఆత్మహత్య అనేది సంక్లిష్టమైన మానవ ప్రవర్తన. మనదేశంలో ప్రతి యేడాది లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశ చరిత్రలో 2022లో అత్యధికంగా 1,70,924 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని 4 డిసెంబరు 2023న జాతీయ నేర గణాంక సంస్థ (నేషనల్‌క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) విడుదల చేసిన తాజా నివేదిక తెలిపింది. 2021తో పోలిస్తే ఇది4.2శాతంఅధికం. ఇదేకాలంలో ఆత్మహత్యల రేటు కూడా 3.3శాతం పెరిగింది.సంవత్సరంలో ప్రతి లక్ష జనాభాకు ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్యను ఆత్మహత్యల రేటుగా పిలుస్తారు. ఇది 2022లో 12.4గాఉంది.ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో విద్యార్థులు, రైతులు కూడా ఉంటున్నారు. 2022లో వ్యవసాయ రంగంలో 5,207 మంది రైతులు, 6,083 మంది వ్యవసాయ కార్మికులు మన దేశంలో ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలోని మొత్తం ఆత్మహత్య బాధితుల్లో వీరి శాతం 6.6శాతంగా ఉంది. 22,746 (13.3శాతం) ఆత్మహత్యలతో మహారాష్ట్ర మొదటిస్థానంలో ఉండగా తమిళనాడు 19,834 (11.16శాతం), మధ్యప్రదేశ్ 15,386 (9.0శాతం) కర్ణాటక 13,606 (8.0శాతం) పశ్చిమబెంగాల్ 12,669 (7.4 శాతం)లతో తరువాత నాలుగవ స్థానాలలో నిలిచాయి. సగానికిపైగా ఈ ఐదు రాష్ట్రాలలో నమోదవ్వగా మిగిలిన సగం23 రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల ఖాతాల్లోకి వెళ్లాయి. మన తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ 9980 (5.8శాతం)తో ఏడవ స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 8908 (5.2 శాతం)తో 9వ స్థానంలోఉంది. ఆత్మహత్యల రేటులో 43.1మంది మరణాలతో సిక్కిం ప్రథమ స్థానంలో ఉండగా అండమాన్ నికోబార్ 42.8, పుదుచ్చేరి

**దుంగ జయరాం**

రెండవ,మూడవ స్థానాలలోను, తెలంగాణ 26.3, ఆంధ్రప్రదేశ్ 16.8మరణాలతో వరుసగా ఆరు,పద్నాలుగు స్థానాల్లో ఉన్నాయి. చివరిస్థానంలో బీహార్ 0.6తో ఉంది. 2022లో జరిగిన మొత్తం ఆత్మహత్యలలో 18నుండి30 సంవత్సరాల వయస్సుగల యువకులు 35శాతం ఉన్నారు. ఇది అత్యధిక వాటా 30నుండి45సంవత్సరాల వయస్సుగల పెద్దలు 32 శాతం ఉన్నారు. 2021నుండి 2022 మధ్యకాలంలో ఆత్మ



హత్యలు మిజోరంలో 54.5శాతం అత్యధికంగా పెరిగాయి. తరువాత జమ్మూకాశ్మీర్‌లో 30.8శాతం, జార్ఖండ్‌లో 19.5 శాతం పెరిగాయి. ఈ శాన్యప్రాంతంలోని పొరుగున ఉన్న మణిపూర్‌లో అత్యధికంగా 46.9శాతం క్షీణత నమోదైంది. పెద్ద రాష్ట్రాలలో హిమాచల్‌ప్రదేశ్‌లో నివేదించబడిన ఆత్మహత్యలలో గణనీయమైన తగ్గుదల ఉంది. 2021 నుండి 2022మధ్య 28శాతం తగ్గింది. బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో ఆత్మహత్యలు వరుసగా 15శాతం,6.2శాతం, 6.1శాతం తగ్గాయి. మొత్తం ఆత్మహత్యల సంఖ్య యేటా రెండు శాతం పెరిగితే, విద్యార్థుల ఆత్మహత్యలు నాలుగు శాతం పెరిగాయని ప్రతిష్టాత్మక ఐసి3 సంస్థ తెలిపింది. 2022లో బలవంతంగా ప్రాణాలు తీసుకున్న విద్యార్థుల సంఖ్య 13,044గా ఉంది. ఈ సంఖ్య ముందరి యేడాది 6,654, అత్యధిక విద్యార్థుల ఆత్మహత్యలతో మహారాష్ట్ర 1764అగ్రస్థానంలో ఉండగా,తమిళనాడు 1416,మధ్యప్రదేశ్ 1340, ఉత్తరప్రదేశ్ 1060, జార్ఖండ్ 824 తర్వాతిస్థానాల్లో ఉన్నాయి. దేశంలో జరిగిన మొత్తం విద్యార్థుల ఆత్మహత్యల్లో ఏకంగా 49 శాతం ఈ ఐదురాష్ట్రాలలో జరగడం గమనార్హం.అపఖ్యాతిపాలైన కోటా కోచింగ్ సిటీతో రాజస్థాన్ 571మంది విద్యార్థుల ఆత్మహత్యలతో పదోస్థానంలోఉంది. 31.7శాతం కుటుంబ సంబంధిత సమస్యలు, 18.4 శాతం శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు, 4.8 శాతం వివాహ సంబంధిత ఆందోళనలు, 4.5 శాతం ప్రేమ వ్యవహారాలు, 4.1 శాతం రుణభారం దివాలా, 1.9 శాతం ఉపాధి లేమి, 1.2 శాతం పరీక్షలలో వైఫల్యం, 1.2 శాతం వృత్తిపరమైన సమస్యలు, 1.2శాతం ఆప్తుల మరణాలు, 1.1 శాతం ఆస్తి తగాదాలు, 0.8 శాతం పేదరికం, 0.5 శాతం సామాజిక అపఖ్యాతి, 0.5 శాతం అక్రమ సంబంధాలు, 0.2 శాతం నపుంసకత్వం లేదా వంధ్యత్వం, 10.4శాతం తెలియని, 10.7శాతం ఇతర కారణాలతో తనువు చాలిస్తున్నారు. వరకట్న సంబంధిత కారణాల వల్ల స్త్రీలలో ఆత్మహత్య మరణాలు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నాయి. మొత్తం ఆత్మహత్యలలో దాదాపు 77శాతం వృత్తిపరమైన వర్గాలలో జరుగుతున్నాయి. ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమమంత్రిత్వశాఖ 21నవంబర్ 2022నమొదటి ఆత్మహత్యనిరోధక విధానాన్ని ప్రారంభించింది.2025నాటికి సమర్థవంతమైన నిఘాయంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్యనిరోధక సేవలను ఏర్పాటుచేయడం,అన్ని విద్యాసంస్థలలో 2030నాటికి మానసిక ఆరోగ్య పాఠ్యాంశాలను చేర్చడం ద్వారా 2030నాటికి ఆత్మహత్య మరణాలను 10శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ●

# అతిశీ సమర్థతకు దక్కిన అరుదైన గౌరవం



**డాక్టర్ తిరుణహరి శేషు**

ఎమ్మెల్యే అయిన నాలుగు సంవత్సరాలకి, మంత్రి అయిన 18 నెలలకే ఢిల్లీఎనిమిదవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 43 సంవత్సరాల ఉన్నత విద్యావంతురాలు అతిశీ మర్లేనా సింగ్ దేశవ్యాప్తంగా వార్తలలో నిలిచారు. దక్షిణ ఢిల్లీలోని కల్కాజి శాసనసభ నియోజకవర్గం నుండి 2020లో ఆమ్ ఆద్మీపార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన అతిశీ ఢిల్లీ లిక్కర్ కుంభ కోణంలో అరెస్టు అయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా స్థానంలో విద్యాశాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే తన పనితీరుతో అటు ప్రజల్లోనూ, ఇటు పార్టీలోను కీలకనేతగా ఎదిగారు. అదే లిక్కర్ కుంభకోణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న సందర్భంలో ప్రభుత్వ పాలనలో కీలకంగా వ్యవహరించిన అతిశీ తన సమర్థతను నిరూపించుకున్నారు. లిక్కర్ కుంభకోణంలో కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తున్న సందర్భంలో పెట్టిన కండిషన్స్‌తో కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగలేని నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ స్థానంలో అతిశీని లెజిస్లేటివ్ పార్టీనేతగా ఎన్నుకోవడం అతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం తన సమర్థతకు దక్కిన అరుదైన గౌరవంగానే భావించాలి. అతిశీ ఆమ్ ఆద్మీపార్టీలో కార్యకర్తస్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు.ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలో 2015లో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అతిశి అప్పటి విద్యాశాఖ మంత్రి మనీష్ సిసోడియాకి సలహాదారుగా పని చేసే సమయంలోనే ఢిల్లీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సంస్కరణలు ప్రారంభించింది.ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఆరోగ్య రంగంలో మొహల్లా క్లినిక్‌లు(బస్తీ దవాఖానలు) మురికివాడలలో ప్రజలకు మౌలిక వసతులకల్పన,



**ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ**

మహిళలకి ఆర్టీసీబస్సులలో ఉచిత ప్రయాణం, మహిళలకు నెలకి వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయంలాంటి పథకాల రూపకల్పనలో అతిశీ క్రియాశీల కంగా వ్యవహరించారు. ఢిల్లీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనలో అతిశీ భాగస్వామ్యమే తనని ఒక పాపులర్ నాయకురాలుగా నిలబెట్టింది. ఢిల్లీమోడల్ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందటంలో అతిశీ కృషితనని ఒకసమర్థవంతమైన నాయకురాలుగా నిలబెట్టింది. విద్యా, ప్రజాపనులు, పర్యాటక, స్త్రీ శిశుసంక్షేమంలాంటి కీలకమైన శాఖల నిర్వహణలో అతిశీ తనదైన ముద్రవేసిందనేచెప్పాలి. పోటీచేసిన మొదటి ఎన్నికలలోనే 2019తూర్పు ఢిల్లీ లోక్‌సభ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గౌతమ్ గంభీర్ చేతిలో ఓటమి ఎదురైనా 2020శాసనసభ ఎన్నికలలో విజయంసాధించి అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఆమె సమర్థత,పనితీరుకి నిదర్శనం.సునీతా కేజ్రీవాల్,గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సోమనాథ్‌భారతి లాంటి వాళ్లని కాదని ముఖ్యమంత్రిగా అతిశీకి అవకాశం ఇవ్వటంతో కేజ్రీవాల్ బిజెపికి గట్టిసవాలే విసిరారని చెప్పాలి.గతంలో నితీష్ కుమార్ బీహార్‌లో జితిన్ రామ్‌మాంజితో చేసిన ప్రయోగం హేమంత్ సోరెన్ జార్ఖండ్‌లోచంపయ్ సోరెన్‌తో చేసిన ప్రయోగం విఫలమైన నేపథ్యంలో అతిశీతో ఢిల్లీలోకేజ్రీవాల్ చేసిన ప్రయోగం ఎంతవరకు విజయవం తమవుతుందనే చర్చ రాజకీయవర్గాలలో జరుగుతుంది. షెడ్యూల్ ప్రకారంగా 2025ఫిబ్రవరిలో ఢిల్లీశాసనసభ ఎన్నికలు జరిగే వరకు అంటే మరొక నాలుగు నెలలు అతిశీ ఢిల్లీకి ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం ఉంటుంది. ప్రజాసమస్యలపైన తక్షణమే స్పందిస్తారనే పేరున్న అతిశీ ఈ నాలుగునెలలో తనమార్క్ పాలనను అందిస్తారనటంలో సందేహంలేదు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతపార్టీకి విధేయురాలుగా కేజ్రీవాల్‌కి నమ్మినబంటుగా మళ్లీ కేజ్రీవాల్‌ని ఢిల్లీకి ముఖ్యమంత్రిగా చేయటమే మా కర్తవ్యం అనిచెబుతూ ఢిల్లీ ప్రజలకు మరింత మంచిపాలన అందిస్తామనే హామీని కూడా ఇచ్చారు.దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో మమత బెనర్జీ,అతిశీలు మాత్రమే మహిళా ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్నారు. షీలా దీక్షిత్, సుష్మాస్వరాజ్ తర్వాత ఢిల్లీ పాలనా పగ్గాలు చేపట్టిన అతిశీకి రాబోయే రోజులలో అనేక సవాళ్లు ఎదురుకాబోతున్నారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంతో ప్రతిష్ట మసకబారిన ఆమ్‌ఆద్మీపార్టీని రాబోయేశాసనసభ ఎన్నికలలో గెలిపించే పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడంతోపాటుప్రతిపక్షాల నుండి వచ్చే విమర్శలను సమర్థవంతంగా ఎదుర్కొని పార్టీప్రతిష్టను నిలబెట్టే బాధ్యతఇప్పుడు అతిశీపైనే ఉన్నది. ఆక్స్‌ఫర్డ్‌లాంటి అత్యున్నత విద్యాసంస్థలో చదువుకున్న ఉన్నత విద్యావంతురాలైన అతిశీకిసవాళ్లు ఎదుర్కోవటంపెద్ద కాష్టంకాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ●

# ప్రకృతి విపత్తులు నేర్పుతున్న పాఠాలు



**బోరెడ్డి అయోధ్యరెడ్డి**

కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలతో తెలుగు రాష్ట్రాలు వరదలతో అతలాకుతలం అయ్యాయి. కనీ వినీ ఎరుగని రీతిలో ఒకేరోజు 40 నుంచి 50సెంటీమీటర్ల వరకు వర్షాలు కురిసి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలను ముంచెత్తడంతో పాటుగా, విజయవాడలో ప్రళయం సృష్టించాయి. ఈ వరదల కారణంగా లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఈ కుంభవృష్టి కారణంగా బుడమేరు పొంగి విజయవాడలో 2.76లక్షల మందిని ముంచివేసింది. ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. ఒక్కో కుటుంబం లక్ష నుంచి 10 లక్షల రూపాయల వరకు నష్టపోయింది. భద్రాచలం, మహబూబాబాద్‌లు ముంపు బారినపడి తెలంగాణలో రూ.9వేల కోట్లు నష్టం జరిగినట్టు తేలింది. దీనికి ప్రధాన కారణం అక్రమ కట్టడాలే. బుడమేరు కట్ట నుంచి వంద అడుగుల వరకు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో, నీరు ప్రవహించే దారిలేక విజయవాడ వరదలపాలైంది. సిడ్నీ, బెర్లిన్, న్యూయార్క్, లండన్ వంటి నగరాలు నదుల ఒడ్డునే ఉన్నా అక్కడ ఎప్పుడూ వరదలు రాలేదు. అందుకు కారణం అక్కడ నదులను ఆక్రమించి నిర్మాణలు చేపట్టకపోవడమే. మనిషి స్వార్థంతో ప్రకృతి నాశనమవుతున్నది. ఆ ప్రకృతి మనిషిపై తిరగబడి ప్రతీకారం తీర్చుకుంటున్నది. దాని ఫలితమే అతివృష్టి, అనావృష్టి. వాతావరణంలో విపరీతమైన మార్పులు విపరీతమైన వేడికి కారణమవుతున్నాయి. విచ్చలవిడిగా చెట్లు నరకడం, దానికి తోడు కాలుష్యాన్ని పెంచడం మనిషి చేస్తున్నాడు. ఇసుక దోపిడీ, గనుల దోపిడీ, విచ్చలవిడిగా భూకబ్జాలు పెరిగిపోయాయి. చెరువులు, నదులు, అడవుల కబ్జాలకు పాల్పడి ప్రకృతి వనరులను దోచుకుంటున్నారు. మానవుడి స్వార్థానికి అంతులేకుండా పోయింది. దీనికితోడు వాహనాలు, ఫ్యాక్టరీల ద్వారా విపరీతమైన కాలుష్యాన్ని వాతావరణంలోకి వదులుతున్నారు. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ సంభవించి కరవు కాటకాలు ఏర్పడుతున్నాయి.ప్లాస్టిక్ కాలుష్యమనేది ప్రపంచానికి పెనుసవాల్‌గా తయారైంది. వాతావరణ మార్పుల కారణంగా దేశంలోని తీరప్రాంత నగరాలకు రానున్న కాలంలో భారీ ముప్పు పొంచి ఉన్నదని బెంగుళూరుకు చెందిన సెంటర్ ఫర్ స్టడీ సైన్స్ టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఇపీ) తెలిపింది. ఈ అధ్యయనం ప్రకారం 2030 నాటికి ముంబై 10శాతానికి పైగా మునిగిపోతుంది.కొచ్చిన్, ఉడిపి, మంగళూరు, విశాఖ,పూరీ నగరాలకు ముంపు ముప్పు ఉన్న దని ఈ అధ్యయనం తెలిపింది. పట్టణీకరణ పెరిగిన తరు వాత నగరాలలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయి. భూముల ధరలు విపరీతంగా పెరగటంతో స్మశానాలు, పార్కులు, నదులు, చెరువులు, ప్రభుత్వ భూములను ఇష్టానుసారం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు కట్టడం ఎక్కువైపోయింది. ఎన్ని చట్టాలున్నా వాటిని పట్టించుకోకుండా నాలాలను ఆక్రమించి హైదరాబాద్ నగరంలో విపరీతంగా నిర్మాణాలు చేశారు. చెరువుల బఫర్‌జోన్లు ఆక్రమించి కట్టడంవల్ల వర్షాలు కురిసినప్పుడు ఆ నీరు చెరువుల్లోకి పోకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. దీని కారణంగా నగరంలో వర్షం పడితే రోడ్లు చెరువులుగా మారుతున్నాయి. అందుకే ఆక్రమణలతో నాశనమైపోయిన హైదరాబాద్ నగరాన్ని పునరుద్ధరించటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నడుం బిగించారు. రాజధాని నగర విస్తరణకు అనుగుణంగా ప్రజలకు విస్తృత సేవలందించేలా, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ (హైడ్రా)ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ పరిధివరకు దాదాపు 2050చదరపు కిలోమీటర్లు, 27 మున్సిపాలిటీలు, 33 పంచాయతీలతో పాటు స్వయం ప్రతిపత్తితో హైడ్రా పేరిట మహానగరంలో కొత్త వ్యవస్థను ప్రభుత్వం తెచ్చింది. ఈ సంస్థ కమిషనర్‌గా ఐజీ స్థాయి అధికారి ఏవీ రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిపై హైడ్రా చర్యలకు ఉపక్రమించింది. చెరువు ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం ప్రారంభించింది. బడాబాబులకు చెందిన కట్టడాలు, ఫామ్ హౌస్‌లు, ఇళ్లను కూల్చివేయటంతో వారి వెన్నులో వణుకు ప్రారంభమైంది. రెండున్నర నెలల వ్యవధిలో పలు ప్రాంతాల్లోని చెరువులు, పార్కుల్లో 262 నిర్మాణాలను నేలమట్టం చేసింది. 111.72 ఎకరాల స్థలం స్వాధీనం చేసుకుంది. 8 వరకు చెరువులు, పార్కులు రోడ్లపై ఆక్రమణలు తొలగించారు. నగరంలో నాలాలను ఆక్రమించుకోవటం వల్ల వర్షం దిగువకు వెళ్లలేని ప్రదేశాలను గుర్తించి అక్కడ కూల్చివేతలు చేపడతామని హైడ్రా కమిషనర్ తెలిపారు. నగరంలో పెద్ద నాలాలు 390కి.మీ. పొడవున ఉంటే వాటికి అనుబంధంగా మరో 1200 కి.మీ. పొడవున నాలాలున్నాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో దాదాపు70శాతం నాలాలపై అక్రమనిర్మాణాలు వెలిశాయి. నాలాలను కాపాడాలని 300 కాలనీలకు చెందినవారు హైడ్రాకు ఫిర్యాదులు చేశారు.జంట జలాశయాల పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఇప్పటివరకు50 ఫిర్యాదులు అందాయి. ఇవేకాదు, అక్రమ నిర్మాణాలకుఅనుమతులిచ్చినఅధికారులపై ప్రభుత్వం చర్యలకు దిగింది.అటువంటి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుచేసింది.బడాబాబులు, రాజకీయ నాయకులకు చెందిన ఫామ్‌హౌస్‌లు కూల్చివేయడంతో ప్రతిపక్షాలు గగ్గోలుపెడుతున్నాయి.అక్రమ కట్టడాల కూల్చివేతలపై ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కార్చడంమానాలి. కూల్చివేతలకు తాము అనుకూలమని చెబుతూనే విమర్శలు చేయటం తగదు.అక్రమ కట్టడాల కూల్చివేతల వల్ల కొంతమందికి తాత్కాలికంగా నష్టం కలిగినా,లక్షలాది మంది ప్రజలకు ఇది మేలు చేస్తుంది. విచ్చలవిడిగా భూ కబ్జాలు జరుగుతున్నాయని, చెరువులు, నదులు ఆక్రమణలకు గురవుతున్నాయని దశాబ్దాలుగా నిరంతరం చర్చలు, విమర్శలు చేసుకుంటూ వస్తున్నారు. పత్రికల్లో వీటిపై పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి.అయినా ఆక్రమణలు ఎక్కడా ఆగడం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎకరాలకు ఎకరాలు ఆక్రమించి అమ్మి సొమ్ము చేసుకొని వెళ్తున్నారు. ఆక్రమణలపై చర్యలకు ఎవరూ ఉపక్రమించటం లేదు. పిల్లిమెడలో ఎవరు గంట కట్టాలనేది ఇన్నాళ్లూ నడుస్తున్న చర్చ. దీనికి చెక్ పెడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రాను రంగంలోకి దింపి అక్రమ కట్టడాల అంతు తేలుస్తున్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లు ఉన్న వాటిలో ఇప్పటికే నివాసం ఉంటున్నట్లయితే ఆ ఇళ్లను కూల్చబోమని హైడ్రా కమిషనర్ పేదలకు భరోసా ఇచ్చారు. భారతదేశంలో 85 శాతానికి పైగా జిల్లాలు వరదలు, అనావృష్టి, తుఫానుల వంటి ప్రకృతివైపరీత్యాలు ఎదుర్కొంటాయని ఐపీఇ గ్లోబల్, ఎస్రీ ఇండియా అధ్యయనం తెల్పింది. 2036 నాటికల్లా 147 కోట్ల మంది భారతీయులు వాతావరణ వైపరీత్యాలను ఎదుర్కొంటారని ఈ నివేదిక హెచ్చరించింది. భూతాపం, కర్బన ఉద్గారాల వల్ల 2100 నాటికి ఎవరెస్టు శిఖరంపై 70.99 శాతం హిమనీనదాలు అదృశ్యమవుతాయని అంచనా. ప్రకృతిని మనం ఇదేవిధంగా నాశనం చేసుకుంటూపోతే మన వినాశనాన్ని మనమే తెచ్చుకున్నట్లవుతుంది. కనుక ఈ విధ్వంసాన్ని ఆపటానికి అందరూ నడుం బిగించాలి. ప్రకృతి వనరులను కాపాడటానికి ప్రభుత్వం చేస్తున్న ఈ చర్యలను అన్ని పార్టీలు, ప్రజలు స్వాగతించాలి.నాకెందుకంటే.. నాకెందుకంటూ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించకుండా ఈ నగరం మనదంటూ అందరూ ముందుకొచ్చి నగర పరిరక్షణ కోసం కృషి చేయాలి. ●



# బాలుడికి మెరుగైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే రాజగోపాల్

**-వరదల వలన ఇన్‌ఫెక్షన్‌తో కాలు కోల్పోయిన బాలుడు**

**-సిఎంఆర్ఎఫ్‌కు సిఫార్స్ చేసిన ఎమ్మెల్యే**

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** వరదలు సంభవించిన సందర్భంలో ఇన్‌ఫెక్షన్ సోకటం వలన 7వ తరగతి చదువుతున్న 12 ఏండ్ల బాలుడి కాలును వైద్యులు తప్పనిసరి పరిస్థితుల్లో తొలగించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వేపలవాగు బ్రిడ్జి ప్రక్కనగల కొత్త అప్పారావు నివాసంలో ఆయన మనుమడు భవదీప్ కాళ్ళకు ఇన్‌ఫెక్షన్ సోకింది. దీంతో విజయవాడ అంకుర ఆసుపత్రికి తరలించారు. కాలుకి బాగా ఇన్‌ఫెక్షన్ విస్తరించటం వలన కాలు తొలగించక తప్పని పరిస్థితిలో వైద్యులు శస్త్రచికిత్స చేసి కుడికాలు తొలగించారు. ఎడమ కాలికి కూడా తెలుసుకుని మానవత్వం ప్రదర్శించారు. రూ.1 లక్ష వితరణగా అందించేందుకు ముందుకు వచ్చారు. కాగా సోమవారం స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ విజయవాడ ఆసుపత్రిలో బాలుడి వద్దకు వెళ్ళి పరామర్శించారు. వైద్యులతో చర్చించి అప్పటికప్పుడే సిఎం రిలీఫ్ ఫండ్ కు అవసరమైన ఫారాలను పూర్తిచేయించి సిఎంఓ





ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు భవదీప్.

బాలుడు భవదీప్‌ను పరామర్శించి జరుగుతున్న చికిత్స వివరాలు తెలుసుకుంటున్న ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

కార్యాలయానికి పంపారు. బాలుడి వైద్యానికి అవసరమైన ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని ఇన్‌ఫెక్షన్ లక్షణాలు కన్పించగా చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికి రూ.7 లక్షలు ఖర్చుచేసిన తండ్రి నాగరాజు ఇంకా రూ.3 లక్షలు చెల్లించాల్సిన పరిస్థితిలో ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు. కాగా పారిశ్రామిక వేత్త, మానవతావాది, సామాజిక సేవికులు పారామౌంట్ సురేష్ బాలుడి పరిస్థితిని బాలుడి కుటుంబానికి భరోసా ఇచ్చారు. కాగా బాలుడి ఆరోగ్య పరిస్థితి, కాలు తొలగింపు వివరాలను తెలుసకున్న జిల్లా కలెక్టర్ సృజన, డిఎం అండ్ హెచ్ఓ సువాసిని ఆదేశాలతో అధికారులు విచారణ జరిపి నివేదికను అందజేశారు. బాలుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా వేదిక

**-మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** వచ్చిన ప్రతి ఫిర్యాదును శాఖాధిపతులు స్వయంగా ఫీల్డ్‌కు వెళ్ళి సమస్యను పరిష్కరిస్తున్నారని,ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని, సంతృప్తికరమైన పరిష్కారం ఇచ్చిన తర్వాతే ఆ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో క్లోజ్ చేస్తున్నామని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధమ కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూంలో ఆయన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ వేదికలో 9 ఫిర్యాదులు అందాయి. వ్యర్థ్యా తొలగింపు, ఇంటిపన్ను, హోటల్‌పై ఫిర్యాదు,అనధికార ఆక్రమణలు,ఆస్థి పన్ను వంటి సమస్యలపై అందుకున్న ఫిర్యాదులపై సత్కర సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వీటితో పాటు అత్యధికంగా పన్ను సంబంధిత నాలుగు ఫిర్యాదులు,పట్టణ ప్రణాళికకు మూడు,ఇంజనీరింగ్,ప్రజారోగ్య సంబంధిత ఒక్క ఫిర్యాదు అందుకున్నారు.



# తమ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆర్డిఓ కు వినతి పత్రం అందించిన వీడియోగ్రాఫర్లు

**నందిగామ సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** వీడియోగ్రాఫర్లకు బిల్లులు చెల్లించాలని నవ నందిగామ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్‌వినతి పత్రం నందిగామ ఆర్డిఓ ఏ.రవీంద్రరావు అందజేశారు. నియోజకవర్గ పరిధిలో 2024 అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం వీడియోలు చిత్రీకరించడానికి నియోజకవర్గంలో పలువురు ఫోటోగ్రాఫర్స్ విధులకు హాజరు కావాల్సిందిగా అధికారులు తెలిపారు.అధికారుల ప్రకారం కొంతమంది ఫోటోగ్రాఫర్‌లు విధుల్లో పాల్గొనగా వారికి అడ్వాన్సుగా 5 లక్షల 3000రూపాయలు ఇచ్చారు. మిగతా పైకము 14,88,000 రూపాయలు రావాల్సి ఉంది . ఇప్పటివరకు ఇవ్వలేదని ఆవేదానికి గురవుతున్నామని ఆర్డీవోకు తెలిపారు. మేము ఉద్యోగస్తులం కాదు మాకు ఈ వృత్తి మీదే జీవనాధారం గా ఉంచుకొని ఉన్నాము ఎన్నికల విధుల్లో మాకు ట్రావెలింగ్ ఖర్చులు మరియు భోజన ఖర్చులు మా సొంత ఖర్చులు వెచ్చించి సీజన్‌లో పెళ్లి ప్రోగ్రాములు కూగా వదులుకొని ఎలక్షన్ కార్యక్రమంలో పాల్గొని ఎక్కవ ఏ విఘాతాలు జరగకుండా చూసే పనిని మాకు అప్పగించారు. 56 రోజులు మేము చేసిన పనికి వేతనము ఇవ్వమని అడగక ఇంకా రాలేదని రోజు అలానే చెప్పుకుంటూ కాలం వెళ్లబుచ్చారు. ఎన్నికలు కూడా అయిపోయాయి. ఇప్పటికైనా మా ఇబ్బందిని ప్రతిరోజు ఎమ్మెల్యే ఆఫీస్ ఆర్డివో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మా మీద చిన్న చూపు చూస్తూ కాలయాపన చేస్తున్నారు. మాకు తగిన న్యాయం చేసి మాకు రావాల్సిన పైకము ఇప్పటించవలసిందిగా కోరారు.



# ఆటో ఢీకొని యువతికి తీవ్ర గాయాలు

**వీరులపాడు సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మండల కేంద్రం జుజ్జూరు గ్రామ శివారులో స్కూటీని ఆటో ఢోక్నొ ఘటనలో యువతికి తీవ్ర గాయాలయ్యాయి. సేకరించిన సమాచారం మేరకు జుజ్జూరు గ్రామానికి చెందిన పానకాల కోటేశ్వరి తన స్కూటీపై అల్లూరు వైపు వెళుతుండగా, అల్లూరి వైపు నుండి జుజ్జురు గ్రామం వైపు వస్తున్న ఆటో ఢీకొట్టడంతో యువతికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటో నడుపుతున్న వ్యక్తి మద్యం సేవించి ఆటో నడుపుతున్నట్లుగా తెలుస్తోంది ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీరులపాడు ఎస్సై జి. అనిల్ తెలిపారు.



# బుడమేరు వరదబాధితుల సహాయార్థం రూ.50వేలు నగదును మంత్రి లోకేష్‌కు అందించిన శంకర్ కిషోర్‌లు

**ఎ కొండూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నివాసం ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు రాష్ట్ర ఐటి మంత్రి నారా లోకేష్ బాబుకు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు తెలుగుదేశం పార్టీ బుడమేరు వరద బాధితుల సహాయార్థం రూ.50వేలు నగదును టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు బెజవాడ శంకర్, కార్యదర్శి జంగా కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి లోకేష్‌బాబు నిర్వహిస్తున్న మంగళగిరి ప్రజాదర్బార్‌లో అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌బాబు మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాలు విపత్తులు సంభవించినపుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయిన బాధితులకు అండగా ఉంటూ సహాయం అందిస్తూ వారికి అన్ని విధాల భరోసా కల్పిస్తుందని ఇటీవల తుఫాన్ వరదతో బుడమేరు బాధితులకు ప్రభుత్వపరంగా సేవా సంస్థలు సినిమా పరిశ్రమలు ఇంకా ఇతర అనేక మంది మానవతావాదులు స్పందించి ఆర్థికసహాయ సహకారాలు అందించడంతో పాటు గ్రామ శాఖ చీమలపాడు ఒక కుగ్రామం నుండి రూ.50వేలు నగదు అందించడం పార్టీ కోసం చంద్రబాబు కష్టాన్ని చూసి మీరు చెందచేసిన ఈ ఆర్థిక సాయాన్ని బాధితుల సహాయార్థం అందిస్తామని, మీరు పార్టీ కమిట్‌మెంట్‌లో ముందుకెళ్ళాలని మంత్రి లోకేష్‌బాబు వీరిని భుజం తట్టి ప్రోత్సహించారు. ఎస్సీ సెల్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మేకల రామారావు (జాన్) క్లస్టర్ ఇన్‌చార్జ్ జంగా స్టాలిన్, మండల మైనారీ అధ్యక్షుడు షేక్ ఆదాం షరీఫ్, సూరిశెట్టి సుబ్బారావు, ఉల్లిబోయిన శ్రీను బొర్య్య, షేక్ సుభాని, ఎడ్ల ప్రసాద్, సింహాద్రి సత్యం పాల్గొన్నారు. వీరికి మంత్రి లోకేష్‌బాబు అభినందించారు.



# విజయవాడ వార్త



# దసరా మహోత్సవాలలో భక్తులకు అసౌకర్యాలు లేకుండా చూడాలి

**-మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** దసరా మహోత్సవాలలో భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఉండబోతున్నాయి.వాటి నిర్వహణ,ప్రజలకు త్రాగునీటి సౌకర్యం ఎక్కడెక్కడ కల్పిస్తున్నారు, భవానీ భక్తుల రెడ్ క్లాత్ కోసం ఏర్పాటు చేయాల్సిన కన్వీనర్ బెల్ట్ తదితర అంశాలపై



దసరా మహోత్సవాలలో భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూడండి :మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆయన దసరా మహోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లను, పద్మావతి ఘాట్,కృష్ణవేణి ఘాట్,సీతమ్మ పాదాలు, పున్నమి ఘాట్,భవానీ ఘాట్,గిరి ప్రదక్షిణ ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శరన్నవరాత్రులకు విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేయాల్సిన క్లాక్ రూం ఎక్కడెక్కడ పెడుతున్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఎక్కడ అధికారులతో మాట్లాడి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా 9 ప్రాంతాలలో 150 తాత్కాలిక మరుగుదొడ్లు,6 క్లాక్ రూమ్స్,25 ప్రాంతాలలో త్రాగునీటి ఏర్పాటు,1100 పారిశుద్ధ కార్మికులతో పారిశుద్ధ నిర్వహణ,విజయవాడ నగరపాలక సంస్థ ఏర్పాటు చేస్తూ భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకునేందుకు చర్యలు తీసుకుం టున్నారని తెలిపారు.

# జగన్మోహనరెడ్డిపై అసత్య ఆరోపణలు తగవు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాజీసిఎం జగన్మోహనరెడ్డిపై అసత్య ఆరోపణలు చేయటం తగదని, సమగ్ర విచారణ చెయ్యాలని జగన్మోహనరెడ్డి ఉననతాధికారులను, కోర్టును కూడా కోరటం జరిగిందని వైఎస్ఆర్‌సిపి నాయకులు అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్‌లో మాజీ వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు చౌడవరపు జగదీష్ వ్యాపార దుకాణంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ వట్టెం మనోహర్, జగదీష్, ఎస్‌టి నేత లాహోరి బద్దూనాయక్ పాల్గొని మాట్లాడుతూ లడ్డూ తయారీకి వినియోగించిన నెయ్యి గురించి ముంబాయి, చెన్నై తదితర నగరాల ల్యాబ్స్‌లో పరీక్షలు చేయించకుండా గుజరాత్‌లో చేయించటం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. విచారణ పూర్తయి నిజాలు బయటకు వచ్చే వరకు అసత్య ఆరోపణలు చేయకూడదని, భక్తుల మనోభావాలతో కూడా ఆడుకోకూడదని వారు అభిప్రాయపడ్డారు.



# రఘురామ కృష్ణం రాజు పై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**కంచికచర్ల సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** కంచికచర్ల పట్టణం అంబేద్కర్ కాలనీలోని రాష్ట్ర జై భీమ్ మహిళా సంఘం కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర జై భీమ్ మహిళా సంఘం అధ్యక్షురాలు మరియు రాష్ట్ర జేఏసి అధ్యక్షురాలు దియ్యాల జోజి మేరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోజి మేరి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీలను చించివేసి, అంబేద్కర్ ని అవమాన పరచడాన్ని రాష్ట్ర మహిళలందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామనిర రఘురామకృష్ణంరాజు పై తక్షణమే ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ా రఘురామ కృష్ణంరాజుకు మహిళల సత్తా ఏంటో చూపిస్తా మని జోజి మేరి అన్నారు. ఈ సమావేశంలో కలతోటి సునీత పాసిం మేరిమ్మ, గుడిబండ్ల ఈశ్వరి మీసాల జ్ఞానసుందని యాదాల సంధ్య బర్రె బుజ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గొట్టుముక్కల పురవీధుల్లో శ్రీగణనాథుడు

**కంచికచర్ల సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామంలో సొసైటీ ఆవరణలో బాదల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం స్వామి వారిని అందంగా అలంకరించిన ట్రాక్టర్‌పై భారీ ఎత్తున కనులు మిరుమిట్లు గొలిపే విద్యుత్ లైటింగ్ లతో డీజే, మేళతాళాలతో బాణా సంచాతో వినయాకుడు విగ్రహాన్ని గొట్టుముక్కల పురవీదులలో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలు లేకుండా పోలీస్ వారు భారీ బందోబస్తు నిర్వహించారు. అనంతరం నిమజ్జనానికి తరలి వెళ్లారు. శ్రీ బాలగణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ రాష్ట్ర సలహాదారుల సభ్యులుగా పెసరమిల్లి

**నందిగామ సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** జై ఆంధ్ర ఏపీ రాష్ట్ర సలహాదారుల సభ్యులుగా పెసరమిల్లి శ్యాంబాబును వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి హెచ్ సుమిత్రానందన్ కొనసాగిస్తున్నట్లు వారు సోమవారం మీడియాకు తెలిపారు. జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా నందిగామ పెసరమిల్లి శ్యాంబాబు ను 2 వ సంవత్సరం ఈ పదవి నందు కొనసాగుతారని బి హెచ్ సుమిత్రానందన నెతిపారు. పెసరమిల్లి శ్యామ్ బాబు గత ఆరు నెలలు నుంచి ఆనారోగ్య నిత్స సంఘ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సంవత్సర కాలంగా అసోసియేషన్లో ఆర్టిఐ 2005 చట్టంపై సమావేశాలు అవగాహన సదస్సులు నిర్వహించారని తిరిగి మరల అసోసియేషన్ కార్యక్రమాలు చురుకుగా పాల్గొంటున్నారని అందువల్లనే తిరిగి మరల అదే పదవిలో కొనసాగుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించిన కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర తానే స్వయంగా నష్టగణన లబ్దిదారుల అభ్యంతరాల నమోదును స్వయంగా స్వీకరించి,ఏ విధంగా స్వీకరించాలో అధికారులకు వ్రాసి చూపించారు. సోమవారం ఆయన కండ్రిక,శాంతి నగర్,అయోధ్యనగర్,రాజీవ్‌నగర్ తదితర



ప్రాంతాలను పర్యటించి,క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆదివారం ననుండి సచివాలయాల్లో సీకరిస్తున్న అభ్యంతరాల నమోదుపై మున్సిపల్ కమీసనర్ ధ్యానచంద్ర క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వరద ప్రభావిత ప్రాంతాలలో ఉన్న సచివాలయాలను సందర్శించి,సచివాలయంలో సిబ్బంది అభ్యంతరాలను నమోదు చేస్తున్న పనితీరును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలైన 32 డివిజన్లలో ఉన్న అన్ని సచివాలయాల్లో కూడ ఇప్పటి వరకు వచ్చిన నష్టగణన లబ్దిదారుల జాబితాను ప్రదర్శించిన తర్వాత వాటిపై అభ్యంతరాల నమోదులను స్వీకరిస్తున్నారని అలా ప్రజల దగ్గర నుండి వస్తున్న నమోదులను ఆదివారం నుండి స్వీకరిస్తున్నారని,నగరపాలక సంస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఆఫలీసర్,డిస్ట్రిక్ట్ నుండి డిస్ట్రిక్ట్ ఆఫీసర్‌ల సమక్షంలో ప్రజల వినతులను స్వీకరిస్తున్నారని తెలిపారు.ఈ పర్యటనలో ఆయనతో పాటు అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్‌లు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శ్రీశ్రీరాం తాతయ్య

**వత్సవాయి సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ద్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. ఇది మంచి ప్రభుత్వం వత్సవాయి మండలం పెద్ద మోదుగు పల్లి గ్రామంలో ప్రారంభించగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజలచేత ఇది మంచి ప్రభుత్వం అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్4000 వికలాంగుల పెన్షన్ 6000 లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, యువత భవిష్యత్తుకు మెగాడీఎస్సీ ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందు సాగుతుందన్నారు. కేంద్రం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. అనంతరం ఎంపీపీ స్కూల్ నందు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.


# పేద ప్రజలకు భరోసా సీఎం సహాయ నిధి

**వీరులపాడు సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతగానో తోడ్పాటునిస్తుందని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తెలియజేశారు. సోమవారం స్థానిక కాకానీ నగర్ కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చేతులతో పంపిణీ చేపట్టారు. పెద్దాపురం వీరులపాడు మండలంకు చెందిన రంగిశెట్టి నీలమకు రూ.5 లక్షలు నందిగామ పట్టణానికి కాకానీ నగర్ కు లేళ్ల సావిత్రి రూ.92902/-ల విలువైన చెకులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాలబారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించటం ద్వారా ప్రభుత్వ భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.



# తిరుపతి పవిత్రతను కాపాడండి

**నందిగామ సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మహా నైవేద్యం లడ్డూ తయారీలో గత వైకాపా పాలనలో ఆవునెయ్యికి బదులు జంతువుల కొవ్వు నుండీ తీసిన నూనెలు కలిపి తయారి గావించి స్వామివారి ప్రసాదంగా కోట్ల మంది హిందువులకు సరఫరా చేసిన వైకాపా రాక్షస చర్యను ఎండగడుతై జనసేన పార్టీ అదినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ ఆద్వర్యంలో పల్లగిరి గట్టు మీద వేంచేసియున్నశ్రీ కల్యాణ వేంకటేశ్వరసామి స్వామి దేవాలయమునందు స్వామివారికి దేవాలయ అర్చకుతో సంప్రోక్షణ మరియు ప్రాయశ్చిత్త పూజలను ప్రత్యేకంగా నిర్వహించి జరిగిన మహా అపచారమును మన్నించవలసిందిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ 20వ వార్డు కౌన్సిలర్ తాటి వెంకట కృష్ణ సూరా సత్యానారాయణ, తెప్పలి కోటేశ్వరరావు కొమ్మవరపు స్వామి, షేక్ రఫీ కుటుంబరావు. సింగంశెట్టి శ్రీనివాస్ వెంకట తులసి నరేంద్ర కుమార్, కూసునూరి నరసింహ, పోలిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




IndusInd Bank

**ఇండస్ ఇండ్ బ్యాంక్ లిమిటెడ్**

#1-10-72, 3 వ అంతస్తు, అశోక జనార్ధన్ ఛాంబర్స్, బేగంపేట, హైదరాబాద్ - 500016, ఫోన్ : 040- 40916229

**SARFAESI చట్టం 2002 పరిధిలో ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (ఇక మీదుట చట్టంగా సూచించబడినది) పరిధిలో స్థిర ఆస్థి అమ్మకం.

ఈ ప్రకటన మూలముగా యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ తెలిపిన ఆస్థి, సెక్యూర్డ్ క్రెడిటార్, ఇండస్ ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ వారికి తనఖా / ఆధీనం పెట్టినది, అధీకృత అధికారి, ఇండస్ ఇండ్ బ్యాంక్ చట్టం యొక్క ఎస్.13(4) విభాగం క్రింద స్వాధీనపర్చుకున్నది. ఈ క్రింద తెలిపిన బకాయిలు మరియు వర్తించే వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు వగైరా వసూలు చేయు నిమిత్తం దిగువ వివరించినట్లుగా ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
ఈ క్రింద వివరించిన బకాయిలు వసూలు చేయుట కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమావళి (ఇక మీదుట నియమావళిగా సూచించబడినది) యొక్క రూలు నెం. 8 & 9 పరిధిలో క్రింద తెలిపిన ఆస్థి **"ఎక్కడ ఎలా ఉన్నది అలా", అక్కడ ఏమున్నదో అదే"మరియు ఏమి ఉంటే అది"** అను పద్ధతిపై విక్రయించబడును.

| | |
|---|---|
| ఋణగ్రహీత పేరు | మెసర్స్ గణేష్ కమ్యూనికేషన్స్ |
| సహ ఋణగ్రహీతలు/ హామీదారులు | 1) శ్రీమతి డి.గీత, 2) శ్రీ వీరన్న చౌదరి |
| 13(2) నోటీసు ప్రకారం నాటికి మొత్తం బకాయి | రూ॥ 65,13,194.62 పై॥ (అక్షరములా అరవై ఐదు లక్షల పదమూడు వేల నూట తొంబై నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) భవిష్య వడ్డీ మరియు కాంట్రాక్చువల్ రేటు, ఇతర ఖర్చులు |
| తేది.31-08-2024 నాటికి బకాయి మొత్తం | రూ॥ 1,02,85,768/- (అక్షరములా ఒక కోటి రెండు లక్షల ఎనభై ఐదు వేల ఏడు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) |
| స్వాధీనతా స్వభావం | స్వాధీనంలో ఉన్నది |
| బయానా సొమ్ము ధరావత్తు (రిజర్వుధర యొక్క 10%) | RTGS/ NEFT/ Fund Transfer ద్వారా ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్, అకౌంట్ నెం. 00043564604005, IFSC: IINDB0000004 నందు జమచేయవలెను. |
| బిడ్ పెంపుదల | రూ॥ 50,000/- (అక్షరములా యాభై వేల రూపాయలు మాత్రమే) |
| వేలం పద్ధతి | ఇ-వేలం |

**ఆస్థి యొక్క వివరములు :** కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గన్నవరం సబ్‌రిజిస్ట్రార్, గన్నవరం మండలం, గన్నవరం గ్రామ పంచాయితీ ఏరియా, గన్నవరం గ్రామం, ఆర్.యస్ నెం. 145/1 లో ఎకరా 2.53 సెంట్లు, ఆర్.యస్ నెం. 152/1లో ఎకరా 0.68 సెంట్లు మరియు ఆర్.యస్ నెం. 145/2లో ఎకరా 0.30 సెంట్లు, పైన పేర్కొన్న 3 నెంబర్లు కలిపి ఎకరా 3.51 సెంట్లు విస్తీర్ణంలో ఒకే ప్లాట్‌గా ఉంటాయి ఉడా లేఅవుట్ ఫైల్ ఆర్.సి.నెం. C2/2940/2013, మరియు L.P.No.9/2014/VJA, ప్రకారం R.S.No.145/1 లో 175.40 చు॥గ॥ల విస్తీర్ణంలో ప్లాట్ నెం. 14. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 15, 33.4 అ॥లు, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్, 36.10 అ॥లు, ఉత్తరం : ఆర్.యస్ నెం. 142/బికి చెందిన స్థలం, 45.2 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం. 13, 45 అ॥లు.

| | |
|---|---|
| రిజర్వుధర | రూ॥ 17,54,000/- (అక్షరములా పదిహేడు లక్షల యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) |
| ధరావత్తు | రూ॥ 1,75,400/- (అక్షరములా ఒక లక్ష డెబ్బై ఐదు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే |
| ఇ-వేలం తేదీ మరియు సమయం | తేది. 30-10-2024 ఉ॥ 10.00 గం॥ల నుండి ఉ॥ 11.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో (అనగా అమ్మకం నోటీసులో పేర్కొనబడిన సమయం లేదా ఎవరేని బిడ్డరు ద్వారా ఉంచిన చివరి బిడ్ నుండి 5 నిమిషాల వరకు, ఏది తర్వాత ఉంటే అది) |

తనిఖీ తేది. : **తేది.28-10-2024, ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు అధీకృత అధికారి శ్రీ ఎల్.తులసీరావు, మొబైల్ నెం. 9948011829, lakkimsetty.tulaseerao@indusind.com** మరియు శ్రీనరసింహులు దాచేపల్లి, మొబైల్ నెం.9121801467, jansirao.v@indusind.com వారిని సంప్రదించవలెను.

| | |
|---|---|
| బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది. (ఇ-వేలం) | తేది. 23-10-2024, సాయంత్రం 4.00 గం॥ల వరకు |
| బ్యాంకుకు తెలిసిన, ఆస్తిపై తనఖా ఋణబారాల వివరాలు : | బ్యాంకుకు తెలిసినంతవరకు లేవు |
| ఆస్తిపై ఉంచబడిన ఏవేని క్లెయిములు మరియు హామీగల ఋణదాతకు తెలిసిన ఏవేని ఇతర బాకీలు మరియు విలువ | బ్యాంకుకు తెలిసిన ఉత్తమ పరిజ్ఞానం మేరకు లేవు |

ఈ ప్రచురణ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం పైన పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులకు 30 రోజుల ప్రకటన వేలం నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ రిఫర్ చేసిన లింక్ ప్రొవైడెడ్ వెబ్‌సైట్ i.e, https://www.indusindbank.com ను సంప్రదించవలెను మరియు ఆస్థి యొక్క ఇ-ఆక్షన్ / వేలం వివరములు మరియు ఇతర వివరములు ఏవైనా బిడ్లు సమర్పించే ముందు తెలుసుకొనగలరు. బిడ్డర్లు కూడా https://www.bankeauctions.com వెబ్‌సైట్ నందు చూడగలరు.

తేది. : 21-09-2024, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

# ప్రజల ఆకాంక్షలు అందుకునేలా ప్రజాపాలన

### -త్వరలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ -ఇది మంచి ప్రభుత్వంలో ఎమ్మెల్యే జూలకంటి

**రెంటచింతల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు పనిచేసే ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో భ్రష్టుపట్టిన వ్యవస్థలను గాడిలో పెట్టే అనుభవమున్న నాయకత్వం కావాలని కూటమికి చరిత్ర ఎరుగని విజయాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. మండలంలోని పశర్లపాడులో సోమవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోజుకో సంక్షోభం వెంటాడుతున్నా ఏ మాత్రం వెనకడుగు వేయకుండా ప్రజాసేవే పరమావధిగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తూ ప్రజలు మెచ్చేలా వంద రోజుల పాలన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అందించడం జరిగిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాల కారణంగా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు కుప్పకూలిపోయి సంక్షోభం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్, సంక్షోభంలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. పంచాయతీలకు నిధులు మంజూరు చేయకుండా అభివృద్ధిని పక్కనపెట్టడమే కాకుండా సర్పంచ్‌లను దిష్టిబొమ్మల్లా చేశారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీలకు ఊపిరిపోసేలా నిదులు మంజూరు చేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టేలా నిరుద్యోగ యువతకు



ఉపాధి అవకాశాలు కల్పించేలా మెగా డీఎస్సీ, పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీను పున:ప్రారంభం, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు వంటి ప్రజోపయోగ పథకాల దస్త్రాలపై అదికారం చేపట్టిన రోజే సంతకం పెట్టామని వివరించారు. ఇటీవల రాష్ట్రంలో వరద విపత్తులు ఏర్పడిన సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అధికారులు, కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమించారన్నారు. వరద బాధితులను ఆదుకునే విధంగా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సీఎం సహాయనిధికి భారీగా విరాళాలు అందించడం అభినందనీయమన్నారు. సంక్షోభంలోను, సంక్షేమం సృష్టించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో కూడా కూటమి ప్రభుత్వం ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గస్థాయిలో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేందుకు కార్పొరేట్ సంస్థలతో మెగా జాబ్ మేళా నిర్వహించి సుమారు 800 మంది నిరుద్యోగ యువతకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇప్పించామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జాబ్‌మేళాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. గత పాలకులు ఖజానాపై మోపిన ఆర్థిక భారాలను భరించుకుంటూనే ప్రజా సంక్షేమానికి పెద్ద వేస్తున్నామన్నారు. దీపావళి నుంచి మహిళలకు 3 ఉచిత సిలిండర్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన సంక్షేమంతోపాటు అభివృద్ధి, మంచిని ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూరుశాతం అమలు చేసి తమది ప్రజా ప్రభుత్వమని నిరూపిస్తామన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా వేదిక

### -జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టరెట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అదికారులంతా చిత్తశుద్ధితో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. 2047 విజన్ కొరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని



ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

ఈనెల 30న జిల్లా స్థాయి అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ప్రజల నుండి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించడానికి క్యూఆర్ కోడ్ అందుబాటులోకి తెచ్చామన్నారు. స్కానింగ్ చేసిన వెంటనే 11రకాల ప్రశ్నలు ప్రత్యక్షమవుతాయన్నారు. తమ సూచనలు ఆన్‌లైన్‌లో ప్రజలంతా పొందుపరచవచ్చునని వివరించారు. జిల్లాలోని ప్రధాన కూడలిలో ప్రజల కొరకు స్వర్ణాంధ్ర విజన్ ప్రచార పత్రాలు ఉంచాలని స్థానిక అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో రవీంధ్రర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లె ప్రగతి వైపు : కూటమి నేతలు

**పిడుగురాళ్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రంలోలని ప్రతి పల్లె ప్రగతి వైపు పయనిస్తోందని కూటమి నేతలు అన్నారు. గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం కూటమి నేతలు పట్టణంలోని 4వ సచివాలయం వద్ద ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నేతలు వంద రోజుల ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయనుందని చెప్పారు. దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలులోకి రానున్నట్లు తెలిపారు. వైసీపీ పాలనలో గాడి తప్పి అప్పుల ఊబిలో



కూరుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌లు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. అనంతరం సంక్షేమానికి రెక్కలు స్వర్ణాంధ్ర మిషన్ 2047 గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ దూదేకుల కాశీం సైదా, టీడీపీ 5వ వార్డు ఇన్‌చార్జి కందిమళ్ల శ్రీనివాసరావు, 4వ వార్డు అధ్యక్షుడు ఆదెపు కిరీటి, 262 బూత్ కన్వీనర్ బూర్సు శ్రీనివాసరావు, జాజం రంగారావు, జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటి సభ్యుడు దూదేకుల సలీం, 5వ వార్డు 280 బూత్ కన్వీనర్ షేక్ జానీపాల్గొన్నారు.

## ఆసీలు వసూలుకు వేలం పాటలు

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** పట్టణంలోని కొప్పాక వెంకయ్య కూరగాయల మార్కెట్‌కు సంబంధించి ఆశీలు వసూలు చేసుకునే హక్కుకు సోమవారం వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలో పట్టణానికి చెందిన పలువురు హాజరయ్యారు.

పట్టణానికి చెందిన దాసరి విజయ్‌కుమార్ ఆరు నెలలకు గాను రూ.2.50లక్షలు, 18శాతం జీఎస్టీ, ఆరుశాతం స్టాంప్ డ్యూటీతో కైవసం చేసుకొన్నట్లు అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ తోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



వేలం పాటలు నిర్వహిస్తున్న మునిసిపల్ అధికారులు

## బాపట్ల ఎంపిడివోగా బాబురావు బాధ్యతలు

**బాపట్లరూరల్, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** బాపట్ల ఎంపిడివోగా బాబు రావు సోమవారం ఉద్యోగబాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదారణ బదీలలో భాగంగా చేబ్రోలు నుండి బాపట్లకు రావడం జరిగిందన్నారు. మండలంలో అన్ని గ్రామ పంచాయితీలలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు అన్ని వెళ్ళల అందుబాటులో ఉంటానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలను ప్రజలకు సచివాలయ సిబ్బంది తెలియజేయాలన్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన ఎంపిడివో బాబురావును పంచాయితీ కార్యదర్శులంతా పూలబోకే, దుశాల్వలతో సన్మానించారు.



## నేడు కోలగొట్లలో పొలం పిలుస్తోంది

**దుర్గి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కోలగోట్లలో సోమవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టనున్నట్లు మండల వ్యవసాయశాఖాధికారి అమీర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులమీదుగా కార్యక్రమం ప్రారంభం జరుగుతుందన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు, రైతుమిత్ర సంఘాల సభ్యులు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.

**ముటుకూరులో ఎమ్మెల్యే పర్యటన :** ముటుకూరులో మంగళవారం జరగనున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరు కానున్నట్లు మండల అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ గుప్తా తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమానికి పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులు, డ్వాక్రా సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విజ్ఞాన్స్-ఎస్ఈసీల మధ్య అవగాహనా ఒప్పందం

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ-హైదరాబాద్ ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహనా ఒప్పందం కుదిరిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ దొంతినేనితో వర్సిటీ వీసి పి.నాగభూషణ్ అవగాహనా ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఈ అవగాహనా ఒప్పందం వల్ల ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతోపాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను సులభతరం చేయవచ్చన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించ డానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాపులు, సెమినార్‌లు, ఇండస్ట్రీ- అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తా మన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. ఎస్ఈసీ డైరెక్టర్ విద్యాసాగర్ దొంతినేని మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాల గ్రౌండ్‌లో గడ్డిమందు పిచికారి

**దుర్గి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గడ్డిమందు పిచికారి చేశారు. గ్రౌండ్ మొత్తం గడ్డి, పిచ్చిమొక్కలతో నిండివుండి విద్యార్థులు ఆడుకునేందుకు అడ్డంకిగా ఉండటాన్ని గుర్తించిన శ్రీసత్య సాయి కళ్యాణ మండపం నిర్వాహకులు పలుచూరి సుబ్బరావు, బిజెపి మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివారావులు గడ్డిని తొలగించేందుకు మందును పిచికారి చేశారు. కార్యక్రమంలో కోలగొట్ల గ్రామ వైస్ ప్రెసిడెంట్ మమ్మి శ్రీనివాసరావు, పగడాల శంకర్‌లు పాల్గొన్నారు.



## క్వారీ గుంతలో పడి రైతు మృతి

దుర్గి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : క్వారీ గుంతలో పడి రైతు మృతి చెందిన సంఘటన తేరాలలో జరిగింది. గ్రామానికి చెందిన కోడాలి శ్రీను(38) మూడు ఎకరాలు పొలానికి కౌలు తీసుకొని పంట సాగు చేస్తున్నాడు. పొలం సమీపంలోని కెసిపి క్వారీ గుంతలలో నీటిని మోటార్ ద్వారా పంటకు నీటిని అందించి పంటను సాగు చేస్తున్నాడు. ఇటీవల కురిసిన వర్షాలకు క్వారీ గుంతలో మోటారు నీటిలో మునిగింది. సోమవారం ఎద్దుల సహాయంతో నీటిలో ఉన్న మోటారును పైకి లాగుతుండగా మోటారుకు కట్టిన త్రాడు తెగి మోటారుతో పాటు శ్రీను క్వారీ గుంతలో పడిపోయి మృతి చెందాడు. మృతునికి భార్య కుమారి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు దుర్గి ఎస్సై సుధీర్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి మాచర్ల వైద్యశాలకు తరలించారు.



మృతుడు శ్రీను

## నిరుపేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

**కారంపూడి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** నిరుపేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలని తెలుగుదేశం పార్టీ నేతలు సోమవారం తహశీల్దారు ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కారంపూడిలోని తోట బజారులో ఉన్న 299/2బి/సి/39 సర్వేనంబర్లో 20 సెంట్ల ప్రభుత్వ భూమి కారంపూడికి చెందిన కిల్లా కాశీ ఆక్రమించాడని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని నిరుపేదలకు ఇళ్లస్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ నేతలు పలిశెట్టి రాఘవ, బొమ్మిన శేషగిరిరావు, రామబ్రహ్మయ్య, కొండ తదితరులు కోరారు.



## తహశీల్దార్ కార్యాలయంలో పలువురు బదిలీ

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో పలువురు అధికారులను సిబ్బంది బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఇసుకపల్లి ప్రశాంతిని దుగ్గిరాల మండల రీసర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా బదిలీ చేశారు. పిరంగిపురం మండలం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న కె.రాజా రమేష్ మోహన్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. ఇక్కడ సిఎస్‌డిటిగా పనిచేస్తున్న కంటే భువనేశ్వరిని మేడికొండూరు తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. వట్టిచెరుకూరు తహశీల్దార్ కార్యాలయంలో సిఎస్‌డిటిగా పనిచేస్తున్న ఎం.వెంకట్రావును పొన్నూరుకు బదిలీ చేశారు. ఇక్కడ ఎన్నికల సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పి.ఆనందరావును బాపట్ల జిల్లాకు బదిలీ చేశారు. డిఎస్‌ఓ కార్యాలయంలో పనిచేస్తున్న రామారావును పొన్నూరుకు బదిలీ చేశారు. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎన్.వెంకయ్యను పల్నాడు జిల్లాకు బదిలీ చేశారు. ఇక్కడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జి.రామకృష్ణను ప్రత్తిపాడు మండలానికి బదిలీ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్‌ను పొన్నూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. ఇక్కడ జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పోతురాజును బాపట్ల కలెక్టర్ కార్యాలయానికి, బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న నాగేశ్వరరావును పొన్నూరుకు బదిలీ చేశారు. పొన్నూరు అర్బన్ సర్వేయర్‌గా శ్రీనివాసరాజును రాజుపాలెం మండలం నుంచి ఇక్కడకు బదిలీ చేశారు. చేబ్రోలు సర్వేయర్‌గా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న సునీల్‌ను బదిలీ చేశారు. చేబ్రోలు సర్వేయర్ వీరాంజనేయులును పెదకాకాని మండలానికి బదిలీ చేశారు.

## సఫాయి కార్మికులకు హెల్త్ క్యాంపు

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** కార్మికులచేత పనిచేయించుకోవడమే కాదు వారి సంక్షేమానికి కూడా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు అన్నారు. పట్టణంలోని సాంబశివ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సఫాయి కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు పట్టణంలోని రోడ్లను, కాలువలను శుభ్రం చేసే పనిలో ఉన్నందున వారికి ఎలాంటి వ్యాధులు రాకుండా, అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూసేందుకు మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు, సిబ్బంది, కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు ఒప్పిచర్లలో పొలం పిలుస్తోంది


**కారంపూడి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందని ఏఓ బత్తుల యలమందారెడ్డి సోమవారం తెలిపారు. గ్రామానికి చెందిన గాడిపర్తి శ్రీనివాసరావు పొలంలో కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. అనంతరం చిన్నకొదమగుండ్ల గ్రామంలో కూడా పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు

## జాతీయ ప్రతిభా అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** వచ్చే నెల ఐదో తేదీ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం, అక్టోబర్ 20వ తేదీ డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జాతీయస్థాయి ప్రతిభా అవార్డులు అందజేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నట్లు సౌత్‌రన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ నాయకులు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య తెలిపారు. గతంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు జాతీయస్థాయి ప్రతిభా అవార్డులను అందజేశామన్నారు. అక్టోబర్ 20వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్లు, ప్రైవేట్ కళాశాలల, పాఠశాలల కరస్పాండెంట్లకు, లెక్చరర్లకు జాతీయస్థాయి ప్రతిభా అవార్డులు అందజేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వారు చెప్పారు. అర్హులైనవారు ఈ నెలాఖరులోపు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. పూర్తి వివరాలకు సెల్:9949929674, 7989088274 సంప్రదించాలన్నారు.

## దుర్గిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**దుర్గి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించేందుకు చేపట్టి ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం సోమవారం దుర్గిలో నిర్వహించారు. కూటమి నాయకులు సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. కార ్యక్రమంలో టిడిపి నాయకులు కటకం రామమోహన్‌రావు, జక్కా కొండలు, బిజెపి మండల కన్వీనర్ వెలిదండి శ్రీనివాసరావు, జనసేన నాయకులు రుద్రాల రవి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కర్లపాలెం ఎంపిడివోగా శ్రీనివాసరావు బాధ్యతలు

**కర్లపాలెం, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** కర్లపాలెం ఎంపిడివోగా శ్రీనివాసరావు బాధ్యతలను సోమవారం స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును ఎంపిడివో కార్యాలయ సిబ్బంది పూలబోకే, గజమాలతో అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయితీలో ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, మురుగు నీరు సమస్య, వీధిలైట్లు వంటి ప్రధాన సమస్యలను స్థానిక అధికారులతో త్వరలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి ఎలిషాబాబు, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్లు సాంకేతికంగా అభివృద్ధి చెందాలి : అర్బన్ సిఐ కేశన రవికిరణ్

**పొన్నూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** మారుతున్న సాంకేతిక రంగానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు కూడా పోటీ పడాల్సిన అసవరం ఎంతైనా ఉందని అర్బన్ సిఐ కేశన రవికిరణ్ సూచించారు. పల్సెస్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో సోమవారం జరిగిన



గుర్తింపుకార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి ఐడికార్డులు, ఇన్సూరెన్సు సౌకర్యం వంటివి కల్పించడం అభినందనీయమన్నారు. టెక్నికల్‌గా అభివృద్ధి చెందేందుకు కెనాన్ వర్క్‌షాప్ నిర్వహించడం శుభపరిణామమన్నారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ మారం శివకుమార్, డాక్టర్ కీర్తి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు తమ హాస్పిటల్‌లో వైద్య ఖర్చులకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. ప్రస్తుతం ప్రతి కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ల పాత్ర కీలకమైందన్నారు. తెనాలి స్వాతీ కలర్‌ల్యాబ్ అధినేత అనిల్‌కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సమిష్టిగా ఉంటే సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలాని, దేశిరాజు బాలగంగాదర్‌తిలక్, బి.రామాంజేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచి పనులు చేసే ప్రభుత్వాలను ప్రజలు మరిచిపోరు

**కర్లపాలెం, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** మంచి పనులు చేసే ప్రభుత్వాలను ప్రజలు మరిచిపోరని ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు అన్నారు. సోమవారం నల్లమోతువారిపాలెం గ్రామంలో స్థానిక నాయకులతో కలసి ప్రజా సమస్యలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు కేవలం ఎన్నికల వరకు మాత్రమేనని గ్రామ అభివృద్ధికోసం ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పనిచేయాలన్నారు. మంచి పనులను చేసే వ్యక్తులను, ప్రభుత్వాలను ప్రొత్సహించినప్పుడే ప్రజారంజకమైన కార్యక్రమాలు మరిన్ని చేపట్టానికి అవకాశం ఉంటుందన్నారు. కూటిమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామిల మేరకు పెన్షన్ దారులకు రూ.1000పెంచి మొత్తంగా రూ.4వేలు అందజేయటం ప్రజలు ఎప్పటికి మరచిపోలేరన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ, వెంకట రెడ్డి, రాంబాబు రెడ్డి, సౌజన్య, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**మాచర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి గుండాల సైదులు యాదవ్ ఆధ్వర్యాన ధర్నా నిర్వహిచారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందాల్సిన భూములను ఆక్రమణ దారులు పక్కదారిన రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ సంధ్యారాణి అక్కడకు చేరుకొని న్యాయం చేస్తామని హామీనివ్వడంతో ఆందోళన విరమించారు.



# రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే ఆనందబాబు

**అమృతలూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వ వ్యవస్థలన్నీ నాశనం చేసిందన్ని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర సిఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవస్థలన్నింటిని గాడిన పెట్టి రాష్ట్రన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. యలవర్రు



గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు గ్రామంలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులను 100రోజుల పాలన గురించి అడిగి తెలుసుకొని ప్రభుత్వం విడుదల చేసిన కరపత్రాలను పంపిణీ చేశారు. సచివాలయం సిబ్బంది ఇళ్ల గోడలు, తలుపులకు స్టిక్కర్‌లు అతికించారు. అనంతరం జరిగిన సభకు ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభానీ అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో వందకు మించి పనులు చేసిందని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఐటి రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ 2047విజన్‌గా రాష్ట్రన్ని సిఎం చంద్రబాబునాయకుడు ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. వాలంటరీ వ్యవస్థలేకపోయిన సకాలంలో పెన్షన్‌దారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో రాష్ట్రం 20సం.రాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందని ఎద్దెవచేశారు. కల్తీమద్యం అమ్మించి వేల కోట్లు దోచుకుని ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారని విమర్శించారు. తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలిపి హిందువుల మనోభావాలు దెబ్బతినేలా చేశారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి దోపిడి పాలన చూసిన ప్రజలు 11సీట్లకే పరిమితం చేశారని, కూటమి ప్రభుత్వానికి విజయం చేకూర్చిన మీకు బాధ్యతతో పని చేసి ప్రజల నాయకుడుగా కాకుండా సేవకుడుగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి వై.పిచ్చిరెడ్డి, జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్, సర్పంచ్ ఎం.నాగేశ్వరరావు, ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభానీ, తహశీల్ధార్ కె.నెహ్రుబాబు, ఎంఇఓ2 కె.రమేష్‌బాబు, ఎపిఎం ఎస్‌పి రాంబాబు, ఎంపిటిసి ఎం.ఝూన్సీ రాణి, టిడిపి నాయకులు కె.మాథ్యూస్, పి.సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు, టిడిపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో రాష్ట్రం ముందుకు : ఎమ్మెల్యే అరవిందబాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** నరసరావుపేటలో స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర కొరకు చేస్తున్న కృషిని వివరించారు. విజయవాడ వరద బాధితులకు మూడు రోజుల్లో దాతలు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి స్పందించి రూ.350 కోట్లను ఇవ్వడం జరిగిందన్నారు. దాతలు ఇంత పెద్ద ఎత్తున స్పందించడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న నమ్మకం అన్నారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ఏదైనా ఆపద వస్తే దాతలు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చేవారు కాదన్నారు. వంద రోజుల్లో అద్భుతమైన ప్రభుత్వ పాలన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా తీసుకువెళ్తుందన్నారు. పట్టణంలోని 33వ వార్డులోనూ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛంధ సేవా సంస్థలు, దాతలు ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో తమవంతు సహకారాన్ని




ప్రభుత్వానికి అందిస్తున్నారన్నారు. రానున్న ఐదేళ్ళ కాలంలో అన్ని రంగాలలో రాష్ట్రం ముందుకు దూసుకువెళ్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు.

**కేసానుపల్లిలో జలజీవన్ మిషన్ ప్రారంభం...**

మండలంలోని కేసానుపల్లి గ్రామంలో జలజీవన్ మిషన్ మంచి ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నాయకత్వంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరయ్యారు. మహిళలు, గ్రామ పెద్దలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. జలజీవన్ మిషన్‌తో గ్రామాలలో మంచినీటి కొరత రాదన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు యువతకు ఉద్యోగ కల్పన కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపాటి రాము, గోనుగుంట్ల కోటేశ్వరరావు, విశ్వేశ్వరరావు, మల్లికార్జునరావు, మండల నాయకులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జశ్వంత్‌రావు

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** నరసరావుపేట మున్సిపల్ కమిషనర్‌గా ఎం.జశ్వంత్‌రావు సోమవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. కాగా ఇప్పటివరకు కమిషనర్‌గా విధులు నిర్వహించిన సి.రవిచంద్రారెడ్డి సాధారణ బదిలీల్లో భాగంగా నరసరావుపేట నుండి వేరొక ప్రాంతానికి వెళ్ళారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ జశ్వంత్‌రావు మాట్లాడుతూ గతంలో పల్నాడు జిల్లాలో పలుచోట్ల కమిషనర్‌గా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అదే విధంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు తదితర అంశాలలో ఎక్కడా లోపం లేకుండా చూస్తామని కమిషనర్ జశ్వంత్‌రావు తెలియజేశారు.



## ప్రత్తిపాటి మాతృమూర్తి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు చదలవాడ, భాష్యం, తెదేపా నాయకులు

**చిలకలూరిపేట, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి నారాయణమ్మ ఇటీవల మృతి చెందిన సంగతి విదితమే. కాగా సోమవారం ప్రత్తిపాటి నివాసానికి




ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు సదాశివరావు, కరిముల్లా



ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యేలు చదలవాడ, భాష్యం ప్రవీణ్

వచ్చి ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, సివిఆర్ గ్రూఫ్ ఆఫ్ ఛానల్ ఛైర్మన్ చలసాని వెంకటేశ్వరరావులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, టిడిపి నాయకులు కుర్రా అప్పారావు, ముద్దన నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగురైతు సంఘం నాయకులు, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, ఏఐటియుసి నాయకుడు పేలూరి రామారావు, తాళ్లూరి బాబూరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, షేక్ మహ్మద్ సాహెబ్, బొంతా భగత్‌సింగ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల



ప్రత్తిపాటి తల్లి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు సుబ్బాయమ్మ, పేలూరి రామారావు

తదితరులు పాల్గొని నారాయణమ్మ చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. ప్రత్తిపాటిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యం : ఎంపీడీఓ విజయలక్ష్మీ

**కొల్లిపర, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లభాపరంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛత హే సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అధికారులు. .సచివాలయ సిబ్బంది..కార్మికులు ర్యాలీ నిర్వహిం చి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేసి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీఓ విజయలక్ష్మీ మాట్లా డుతూ




స్వచ్ఛ భారత్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమౌతుందన్నారు. ఇదేవిధంగా మండలంలోని గ్రామాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛత హే సేవా కార్యక్రమాన్ని నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఆ కార్యక్రమంలో పరిపాలనాధికారి చంద్రమోహన్, ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు, మండల కో-ఆర్డినేటర్ మర్రెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైకాపాది విధ్వంసం.. కూటమిది అభివృద్ధి

-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**రెంటచింతల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** వైసీపీ నాయకులు విధ్వంసం సృష్టించిన చోటు నుంచే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పునాదులు పడుతున్నాయని మాచర్ల



ఎమ్మెల్యే జూకలంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రెంటచింతలలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే రహదారిలో ముఖద్వార నిర్మాణానికి ఎమ్మెల్యే జూలకంటి శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పలుగు చేతపట్టి ముఖద్వారానికి స్వయంగా పునాదులు తవ్వారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలో రెంటచింతల మండల కేంద్రంలో కోట్లాధి రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేశారని, అందులో భాగంగానే పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో ముఖద్వారం నిర్మించారని, వైసీపీ దుండగులు ఆ ముఖద్వారాన్ని ధ్వంసం చేయండం ఆనాడు ప్రజలకు గమనించినప్పటికీ వారి దౌర్జన్యానికి, గూండాయిజానికి ఎదుట నిలిచేందుకు బయపడ్డ రోజులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. నేడు ఎన్డీఏ కూటమి హయాంలో అభివృద్ధి ధ్యేయంగా గ్రామాల్లో, పట్టణాల్లో మౌలిక సదుపాయాలన కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. తమ పాలనలో విధ్వంసాలకు తావులేదని, ఎవరైనా విధ్వంసాలకు పాల్పడాలని ప్రయత్నిస్తే వారికి చరమగీతం పాడుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం విషయంలో అజాగ్రత్త వహిస్తే తగిన చర్యలు : ఎంఈవో

**కొల్లిపర, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజనం విషయంలో ఎజెన్సీ నిర్వాహకులు అజాగ్రత్త వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఎంఈవో సాల్మన్‌రాజు అన్నారు. సోమవారం మండలంలోని పిడపర్రు, కొల్లిపర, దావులూరిపాలెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రికార్డులు..మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన అనంతరం సాల్మన్‌రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించా లన్నారు. ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యా ర్థుల ప్రగతిపై తల్లిదండ్రు లతో చర్చించాల న్నారు. పాఠశాలల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు.



## విశ్వరూపాచార్య సిద్ధాంతికి జ్యోతిష్య చక్రవర్తి అవార్డు

**పిడుగురాళ్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ప్రముఖ వాస్తు జ్యోతిష్య పండితుడు, పిడుగురాళ్ల శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థాన ప్రధాన అర్చకుడు కొమ్మూరి విశ్వరూపాచార్య సిద్ధాంతి ప్రతిష్టాత్మక జ్యోతిష్య చక్రవర్తి అవార్డును దక్కించుకున్నారు. ఈనెల 22వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం రెండో అంతర్జాతీయ హిందూ దేవాలయాలు ఆధ్యాత్మిక జ్యోతిష్యులు, మతాధి పతుల సమ్మేళనంలో నవగ్రహ పరిష్కారాలు, ఆధ్యాత్మిక మార్గం అనే అంశంపై విశ్వరూపాచార్య మాట్లాడారు. హిందూ దేవాలయాల్లో ఆధ్యాత్మిక జ్యోతిష్య సమ్మేళనం నిర్వహించడం ద్వారా దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో దేవాలయాల విలువలు, పరిస్థితులు వివిధ సమస్యలకు పరిహార క్రియలు సూచించవచ్చన్నారు. ఈ పరిహార క్రియలు ఆచరణలో సత్వర ఫలితం ఇవ్వాలంటే ఆధ్యాత్మిక మార్గంలో నడవడం ఎంతైనా అవసరమని, ఆలయాలను సందర్శించడం నవవిభక్తి మార్గంలో పయనించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ స్పిరిచ్యువల్ ఆస్ట్రాలజిస్ట్ ఫౌండర్ డాక్టర్ విశ్వనాథన్, డాక్టర్ కృష్ణమాచార్య చేతుల మీదుగా బిరుదు ప్రధానం చేశారు. తమిళనాడు, కేరళ, ఆంధ్ర తదితర రాష్ట్రాల నుంచి పలువురు జ్యోతిష్యులు, ఆధ్యాత్మిక గురువులు పాల్గొన్నారు.



## గ్యాస్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేత

**నకరికల్లు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** గ్యాస్ వినియోగదారులను డీలర్లు, అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని మహిళలు, అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఉదయ్‌గిరి వెంకటస్వామి మాట్లాడుతూ గ్యాస్ సిలెండర్లు తుప్పుబట్టినవి ఇస్తున్నారని, సిలెండర్లలో గ్యాస్‌కు బదులు నీళ్ళు ఉంటున్నాయన్నారు. గ్యాస్ తగ్గడం, వాచర్లు లేని సిలెండర్లు ఇవ్వడం, కొత్తగా ఓటిపిలు అడగడం విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా గ్యాస్ డీలర్లు ఇకెవైసి పేరుతో స్టౌ ట్యూబ్‌లు, స్టౌ లు, గ్యాస్‌కు సంబంధించిన వస్తువులను బలవంతంగా అంటగడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ పద్ధతులను డీలర్లు మార్చుకోవాలని అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.



# పారిశుద్ధ్యకార్మికులు ఆరోగ్యంగా ఉండాలి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని బిజెపి పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రత కొరకు సోమవారం పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సఫాయి సురక్ష మెడికల్ క్యాంప్‌ను సిహెచ్‌సి వైద్యాధికారి విద్యతో



కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కరోనా సమయంలో సైతం పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి సేవలందించారని సుధాకర్‌బాబు అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి సేవలందించారని సుధాకర్‌బాబు అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ఎం.విద్య అన్నారు. మొత్తం 51 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్యాధికారి విద్యతో పాటు జనరల్ వైద్యులు చైతన్య, కాటూరి వైద్యశాలకు చెందిన నిపుణులైన విద్యులు పాల్గొని బిపి, షుగర్ ఈసిజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పెదకూరపాడు, అమరావతి మండలాల బిజెపి అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, పమిడాల శ్రీనివాసు, అమరావతి మండల బిజెపి ఉపాధ్యక్షులు మేకల రామారావు, యువ మోర్చా అధ్యక్షులు సికా ప్రవీణ్, బిజెపి కార్యకర్తలు వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

-ఎమ్మెల్యేబ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** దయనందిన జీవితంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో పారిశుధ్య కార్మికులకు నిర్వహించిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కరోనా మహమ్మారీ



సమయంలో వైద్యులు, పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు మరువలేనివన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు కృషి అమోఘమన్నారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పదిలపరుచుకోవాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల వేతన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. శిబిరం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, వైద్యులు ఉదయభాను, కేపీచారి, రేవతి, రాణి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో యూత్ యాక్టివిటీస్‌లో భాగంగా సోమవారం ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రోటరీక్లబ్ ప్రతినిధులు రాయల శ్రీనివాసరావు, కపలవాయి రాజేంద్రప్రసాద్, సాతులూరి శివకుమార్, ఎస్.కె.జిలానీమాలిక్, కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, కళాశాల సెక్రటరీ అండ్



కరస్పాండెంట్ షేక్. కరీమ్, షేక్.మస్తాన్‌షరీఫ్, పిఈటిలు గంగాధర్, సన్నీ, సైదారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 200 మీటర్ల పరుగుపందెం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ రోటరీక్లబ్ సెప్టెంబర్ 23 నుండి 29 వరకు అండర్-15, అండర్-17, అండర్-20 విభాగాలలో పరుగుపందెం పోటీలను నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అక్టోబర్ 2వతేదీ గాంధీజయంతి రోజున సర్టిఫికెట్స్, మెమోంటోలను అందజేస్తామన్నారు. ఆటల పోటీలలో నైపుణ్యం చూపిన విద్యార్థులకు ఇటువంటి సర్టిఫికెట్లు ఉన్నత చదువుకు, ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడతాయన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా, వారి హక్కులు హరించేటువంటి, కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నేడు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడంలో భాగంగా నేడు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేడం జరిగింది. ముఖ్యంగా రూ.26 వేల వేతనాలు ఏర్పాటు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కొండలు, రాజారత్నం, అనీల్, రత్నం, సుధాకర్, కోటి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమం, అభివృద్ధి అందించడమే ప్రభుత్వ ధ్యేయం: తెదేపాసీనియర్ నేత యాగంటి

**మాచర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. సోమవారం పట్టణంలోని 15వ వార్డులో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి వంద రోజుల ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి బాటలో నడుపుతున్నారన్నారు. శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధిలో పయనిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జాని, బండ్ల శ్రీనివాసరావు, పులుసు లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ చందుగౌడ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంఏఎం కళాశాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** ఎంఏఎం విద్యాసంస్థల ఆధ్వర్యంలో సోమవారం ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరయ్యారు. ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావుకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఆయా సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. నిరుపేద విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ విద్యతో పాటు సమాజానికి వివిధ రూపాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ఎంఏఎం కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



## అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం శ్రీత్యాగరాజ కళావేదికగా కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో నమతీర్థల సిస్టర్స్ యుగళ గాత్ర సంగీత కచేరి జరిగింది. కచేరీని ప్రారంభిస్తూ శ్రీ త్యాగరాజ కీర్తనలతోపాటు పలు వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు. వీరికి వయోలిన్‌పై పెరవలి నందకుమార్, మృదంగంపై బీరక సురేష్ బాబ్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు. ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్ కమిటీ వారు కళాకారులను సత్కరించారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎం.పి.లావు, ఎమ్మెల్యే అరవింద్‌బాబు

నరసరావుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : దివ్యాంగుల సంక్షేమానికి సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ లు అన్నారు. సోమవారం దివ్యాంగులకు ట్రై సైకిల్స్, చేతి కర్రలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధ్యక్షతన పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా దివ్యాంగులకు పెన్షన్‌ను రూ.6 వేలు ఇస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబునాయుడు ప్రభుత్వం అన్నారు. దివ్యాంగులకు జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అంగవైకల్యం శరీరానికి మాత్రమేనని సంకల్పానికి కాదని ఇప్పటికే ఎంతో మంది దివ్యాంగులు నిరూపించారన్నారు. ఎందరో ఐఏఎస్ ఆఫీసర్లుగా అంతరిక్ష రంగంలోనూ వారి అద్భుత ప్రతిభను చూపి దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. వారిలో ఉన్న విజ్ఞానాన్ని, ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అందరితో పాటు దివ్యాంగులకు సైతం పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవ రాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, కొట్టా కిరణ్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవింద్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

చందర్లపాడు సెప్టెంబరు 23 ప్రభాతవార్త: చందర్లపాడు మండలం ఉస్తేపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోట వీరబాబు ఉన్నాం నరసింహారావు కొత్త వెంకట సాంబశివరావు వాసిరెడ్డి ప్రసాద్ బొందలపాటి రామకృష్ణ దుద్దుకూరి శ్రీనివాసరావు జనసేన మండల పార్టీ అధ్యక్షులు వడ్డెల్లి సుధాకర్ మరియు చందర్లపాడు మండల అధికారులు ఎండీవో తదితరులు పాల్గొన్నారు.



# మత్స్య సహకార సంఘం ఎన్నికలు వాయిదా

విజయపురిసౌత్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త: స్థానిక కనకదుర్గా మత్స్య సహకార సంఘం ఎన్నికలు వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం వచ్చి 100 రోజులు అవుతున్న తరుణంలో సంబంధిత అధికారులు వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం వలన వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏవైనా సమస్యాత్మక పరిస్థితులు ఏర్పడే అవకాశం ఏర్పడిన వాటిని పరిష్కరించుకోవాలని కోరారు. విజయపురిసౌత్‌లోని దుర్గ, ఆత్మకూరులో కూడా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, మరో 10 లేక 15 రోజుల్లో వర్షాలు జిల్లా కలెక్టర్ ఆదేశించిన అనంతరం ఎన్నికల షెడ్యూల్ సహకార సంఘ సభ్యులకు రెండు మూడు రోజులముందే నోటిఫికేషన్ సమాచారాన్ని తెలియజేస్తామని అన్నారు.



# కొత్త సచ్చిదానంద మూర్తి శతజయంతి ప్రత్యేక పోస్టల్ కవర్ ఆవిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త : భారతదేశంలో సుప్రసిద్ధ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయనపేరుతో ప్రత్యేకంగా పోస్టల్‌కవర్‌న ఆవిష్కరించనున్నట్లు కొత్త సచ్చిదానంద మూర్తి సెంటర్ డైరెక్టర్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు తెలిపారు.తెనాలి సమీపంలోని సంగం జాగర్లమూడిలో 1924సెప్టెంబర్ 25న జని ంచి,ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా,వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా,విశ్వవిద్యాలయ నిధుల సంఘం ఢిల్లీలో ఉపాధ్యక్షునిగా విధులు నిర్వహించారు.ఆచార్య శ్రీ కొత్త సచ్చిదానంద మూర్తి ఆంగ్లంలో,హిందీలో,తెలుగులో దాదాపు 46పుస్తకాలను ప్రచురించారు.అనేక జాతీయ,అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు.బిసి రాయ్ జాతీయ అవార్డు,పద్మభూషణ్,పద్మ విభూషణ్ అవార్డులు భారతప్రభుత్వం అందజేసింది.దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రముఖ తత్వవేత్తగా ప్రసిద్ధి చెందడం ఈ ప్రాంతానికే ఎంతోగర్వకారణమన్నారు.వర ్సిటీ అభివృద్ధికి ఇతోధికంగా కృషిచేశారు.ఆయన కృషిఫలిత మహాయాన బౌద్ధ అధ్యయన కేంద్రం,శాస్త్రీయ సౌమ్యవాదం కేంద్రాన్ని ఏర్పాటుచేశారు.ఇంతటి ప్రముఖ వ్యక్తి శతజయంతి ఉత్స వాలను జరుపడానికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సన్నాహాలు ప్రారంభించింది.అందులో భాగంగా తొలుత 25సెప్టెంబర్,2024న ఉదయం11గంటలకు పద ప్రభిభాషణ ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి పేరున పోస్టల్ ప్రతే ్యక కవర్ ను ఆవిష్కరిస్తున్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు విచ్చేస్తున్నారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య గంగాధరరావు అధ్యక్షత వహిస్తున్న ఈ కార్యక్రమంలో విజయవాడ రీజియన్ పోస్ట్ మాస్టార్ జనరల్,డివిఆర్‌మూర్తి ప్రతే ్యక అతిథిగాను,రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం గౌరవాతిథులుగా,విశ్వవిద్యాలయ వివిధ కళాశాల ప్రాచార్యులు పాల్గొంటారని ఆచార్య ఎం.త్రిమూర్తిరావు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,పరిశోధకలు,విద్యార్థులు హాజరు కావాలని కోరారు.



# విఓఎల తొలగింపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి

ఎ కొండూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో వెలుగు కార్యాలయంలో గత ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న వివోఎలను అక్రమ తొలగింపు నిర్ణయానికి నిరసనగా వివోఎల సంఘం ఆధ్వర్యంలో ఎ కొండూరు మండల వెలుగు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వివోఎలు మాట్లాడుతూ గత 8 నెలల నుండి జీతాలు రాకపోయినా పనిచేస్తున్నామని ఈ నేపథ్యంలో తొలగించాలనే నిర్ణయం వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఈ దారుణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఇక తమకు పురుగు మందే పెరుగన్నమని ఈ దారుణ చర్యను వెంటనే ఉపసింహరించుకుని ఆదుకోవాలని వీరు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పానెం ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చిరుద్యోగులను తొలగించవద్దని ఆదేశించిన మండలంలోని అధికారపార్టీ నాయకులు వీరిని తొలగించాల్సిందేనని అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి తొలగించాలని నిర్ణయించడం దారుణమని వీరు ఆక్షేపించారు. విఓఎలు చేసే న్యాయ పోరాటానికి వెంకటేశ్వరరావు, ఆనందరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఓఎల సంఘం నాయకురాళ్లు ఆళ్ల ఉమాదేవి, విజయలక్ష్మి, మాధవి, శాంతి పాల్గొన్నారు.



# జైలును సందర్శించిన న్యాయమూర్తి పార్థసారథి

సత్తెనపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, న్యాయమూర్తి పార్థసారథి, సంస్థ సెక్రటరీ లీలావతి లు సోమవారం జైలును సందర్శించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ అడ్వకేట్ బి.ఎల్.కోటేశ్వరరావు, జైల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జైలులో ఉన్న ఖైదీలతో మాట్లాడారు. అదే విధంగా వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జైలుకు సంబంధించిన నిబంధనలను అమలు చేయాలని వారు సూచించారు.



# ఎన్‌సిసి బి సర్టిఫికేట్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థులు గుంటూరులోని 25(ఎ) బెటాలియన్ ఈ ఏడాది 2024లో మార్చి నెలలో నిర్వహించిన "బి" సర్టిఫికేట్ పరీక్షా ఫలితాల్లో 15మంది హాజరు కాగా 6గురు ఏ గ్రేడ్‌లోను, 9మంది బి గ్రేడ్‌లోను ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు. విద్యార్థులకు ఎన్‌సిసి జూనియర్ కమాండింగ్ ఆఫీసర్ కృష్ణ,హవిలా ్దర్ చిరంజీవి సర్టిఫికేట్లు అంద జేశారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ ఎన్‌సిసి బి సర్టిఫికేట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉన్నత విద్య,ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉపాధి పొందడానికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మదుసూదనరావు,ఎన్‌సిసి లెపి ్టనెంట్ సిహెచ్ అజిత్‌బాబు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష,ఓఎస్‌డి డాక్టర్ పి.సీతారామయ్య లు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



# విజయవాడలో కూలింగ్ ఇండియాస్ సిటీస్ పై వర్క్‌షాప్

విజయవాడ, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' : సెప్టెంబర్ 26న మధ్యాహ్నం ఒంటిగంటకు విజయవాడలోని తాజ్ వివాంటాలో కూలింగ్ ఇండియాస్ సిటీస్ అనేక ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని తబ్రీద్ ఇండియా నిర్వహకులు ప్రకటించారు. సుస్థిర శీతలీకరణ పరిష్కారాలను అన్వేషించడానికి ప్రభుత్వం, పరిశ్రమ మరియు విద్యారంగం నుండి కీలక భాగస్వాములను ఏకతాటిపైకి తీసుకురావడం, భారతదేశ పట్టణ కేంద్రాలకు పరివర్తన సాంకేతికతగా డిస్ట్రిక్ట్ కూలింగ్ యొక్క సామర్థ్యంపై దృష్టిపెట్టటమే లక్ష్యంగా నిర్వహించే ఈ సెషన్ విద్యామంత్రిత్వ శాఖకుచెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ(బిఇఇ) తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నామన్నారు.

# సోనీ నుండి బ్రావియా థియేటర్

విజయవాడ, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' : వేరబుల్ సినిమా అనుభవాలకోసం బ్రావియా థియేటర్ యుని సౌకర్యవంతమైన సినిమాటిక్ అనుభూతినందించడానికి రూపొందించిన అత్యాధునిక హోమ్‌ఎంటర్‌టైన్‌మెంట్ సొల్యూషన్ అని సోనీ ఇండియా ప్రతినిథులు ప్రకటించారు. ఓపెన్ ఎయిర్ అయినప్పటికి వ్యక్తిగతంగా వినడానికి కొత్త వైర్‌లెస్ నెక్‌బ్యాండ్ స్పీకర్ తో థ్రిల్లింగ్ డాల్బీ అట్మోస్ ఫీచర్‌తో అద్భుతమైన ప్రాదేశిక ధ్వనిక్షేత్రాన్ని అందించే ఈ బ్రావియా థియేటర్‌ను మార్కెట్లో ఆవిష్కరించామన్నారు.

# వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

సత్తెనపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రతి మంగళ, బుధవారాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు సోమవారం తెలియజేశారు. పంటల సరళి, పంటల మార్పిడి, పోషక లోపాల నిర్వహణ, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తారని వారు తెలిపారు. మండలంలోని కంటెపూడి, కట్టావారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరౌతారని అధికారులు తెలియజేశారు. అదే విధంగా ముప్పాళ్ళ మండలంలోని చాగంటివారిపాలెం, లంకెలకూరపాడు, రాజుపాలెం మండలంలోని అనుపాలెం, అంచులవారిపాలెం, నకరికల్లు మండలంలోని చీమలమర్రి, చల్లగుండ్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరుగుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.



# వరద బాధితులను ఆదుకున్న కస్టమ్స్,జిఎస్టీ అధికారులు

## -రూ.12లక్షల విలువైన నాలుగు లారీల వస్తుసామాగ్రి పంపిణీ

గుంటూరు విద్య,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త : వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండురోజుల పాటు నిరంతర సేవలు అందించి,ముంపు నుండి బాధితులను కపాడిన కస్టమ్స్,జిఎస్టీ అధికారులు ఇప్పుడు అదే బాధితులకు అండగా నిలుస్తూ,సాయం చేసేందుకు ముందుకు వచ్చారు.కేంద్ర కష్టమ్స్,జిఎస్టీ కమీషనర్ సాదు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆశాఖ అధికారులు విజయవాడలోని పలు ముంపు ప్రాంతాల్లోని బాధితులకు నాలుగు లారీల సరుకును వస్తు,వస్త్రరూపేణా అందజేశారు.ఆటోనగర్ కస్టమ్ ్స రాష్ట్ర కార్యాలయం వద్ద రిలీఫ్ కిట్లతో కూడిన నాలుగు వాహనాలకు కమీషనర్ సాదు నరసింహారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు సాయం అందించేందుకు "బాక్స్ ఆఫ్ కైండ్ నెస్" అనే కార్యక్రమం ద్వారా ఎనిమిది రోజులపాడు ఏపిలోని పలు కస్టమ్స్,జిఎస్టీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసినసహాయ శిబిరాల ద్వారా ఎన్నెన్నో విలువైన వస్తుసామాగ్రి నిత్యావసర సరుకులు,పలు రకాల వస్త్రాలు సేకరించామన్నారు.ఈ సేవలో బాధితుల కోసం 12లక్షల విలువైన 1400రిలీఫ్ కిట్‌లు రూపొందించబడ్డాయని వీటిని విజయవాడలోని కండ్రిక,వైఎస్సార్‌కాలనీ,వాంబే కాలనీ,రాజీవ్‌నగర్ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు అందచేస్తున్నట్లు తెలిపారు.బాథిత కుటుంబాలను తమ సిబ్బంది ద్వారా ముందుగానే గుర్తించి వారికి ముందుగా టోకెన్లు ఇవ్వడం వల్ల పంపిణీ సజావుగా జరుగుతుందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ 10వ వార్షికోత్సవంలో ముంపు బాధితులకు స్వచ్ఛతమైన సేవలందించగలిగే తమ లక్ష్యం నెరవేరింద న్నారు.భాథితులకు సాయం అందించేందుకు తమ ఉద్యోగులు చేయూతనివ్వడం అభినందనీయ మన్నారు.వస్తుపంపిణీ కార్యక్రమంలో ఐఆర్‌ఎస్ అధికారులు కాకర్ల ప్రశాంత్‌కుమార్,బి.లక్ష్మీనారాయణ, బి.రవికుమార్, ఎం.నాగరాజు, జి.సీతారామరాజు జిఎస్టీ సూపరింటెండెంట్‌లు గాదె శ్రీనివాసరెడ్డి,ఈశ్వర్,చిట్టి వెంకటేశ్వరరావు, శ్రీకాంత్,సురేష్, కాకర్ల,శాఖమూరి ప్రశాంత్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌లో స్మార్ట్‌ఫోన్లపై భారీ డిస్కౌంట్లు

విజయవాడ, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' : ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌కోసం ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ నథింగ్ సిఎంఎఫ్ ఉత్పత్తులపై గొప్ప డిస్కౌంట్లను అందిస్తున్నామని ఫ్లిప్‌కార్ట్ సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. నథింగ్‌ఫోన్ (2ఎ), నథింగ్ ఫోన్ (2ఎ) ప్లస్ వరసగా అతితక్కువ ధరలు రు.18,999, రు.23,999లకు, సిఎంఎఫ్ ఫోన్ 1 అతి తక్కువ ధర రు.12,999, సిఎంఎఫ్ వాచ్‌ప్రో అతి తక్కువ ధర రు.2,499, సిఎంఎఫ్ బడ్స్‌ప్రో రు.2,499, సిఎంఎఫ్ బడ్స్‌ప్రో 2 రు.3,299, సిఎంఎఫ్ నెక్‌బ్యాండ్ ప్రో రు.1,699లకు, నథింగ్ ఇయర్ రు.7,999లకు, పవర్ 100 డబ్ల్యు చార్జర్ రు. 3,499లకు ఈనెల 26 నుండి ఫ్లిప్‌కార్ట్ సభ్యులకు, ఈనెల 27 నుండి అందరు కస్టమర్లకు అందిస్తామన్నారు.

# డిఎస్పీ హనుమంతరావును ను కలిసిన శ్రీసనారీ ఆశ్రమం బాధ్యులు

సత్తెనపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : సత్తెనపల్లి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మేదరమెట్ల హనుమంతరావును సోమవారం శ్రీసనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం బాధ్యుతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేద పాఠశాల విద్యార్థులు ఆశీర్వచనాలు అందించారు. అలాగే స్వామివారి శేష వస్త్రం, చిత్రపటం బహూకరించారు. డిఎస్పీని కలిసిన వారిలో ఆశ్రమం భాద్యులు చింతాడ రమేష్, సూర్యప్రకాష్, ఆంజనేయశాస్త్రీ, సురేష్ తదితరులు ఉన్నారు.

# వరదబాధిత ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ చేయూత

విజయవాడ, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' : బుడమేరు వరదతో నష్టపోయిన ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ఫోటోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా వుంటుందని అధ్యక్షులు కమ్మిలి రవికుమార్ తెలిపారు. సోమవారం గాంధీనగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో బియ్యం, నిత్యావసర వస్తువులు, వంటసామాగ్రిని వరద బాధిత ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు అందించారు. నష్టపోయిన వారందరిని కలిసి కార్యవర్గసభ్యులతో కలిసి తగిన సహాయం అందించామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో విపిపిడబ్ల్యు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, నగర, రాష్ట్ర అసోసియేషన్ కార్యవర్గసభ్యులు, ఏపి ఫోటో అకాడమి ప్రధాన కార్యదర్శి కె సుధాకర్‌రెడ్డి, దోనర్లు, ఫోటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.



# అమరావతి జేఏసి సేవలు ఎనలేనివి

గుంటూరు నగరపాలక సంస్థ,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త : అమరావతి జేఏసి సేవలు ఎనలేనివని అమరావతి రాజధాని ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షురాలు మాదాల శ్రీనివాస్ అన్నారు.గుంటూరులో అమరావతి ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు.ఇటీవల బుడమేరు వరదతో దెబ్బతిన్న ప్రజలకు అమరావతి జేఏసి అందించిన సేలు మరువలేనివని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100రోజుల్లో అమరావతి రాజధాని రైతులకు బకాయిలు చెల్లించడం సంతోషం అన్నారు.

**అమరావతి కౌలు రైతులు** : రైతు బకాయిలపై ముఖ్యమంత్రి,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణను కలిసిన వెంటనే 90శాతం నిధులు విడుదల చేశారన్నారు.న్యాయపరమైన చిక్కుల నుండి రైతులకు ఉపశమనం కలిగించాలని కోరారు.అసైన్డ్ భూముల రైతులు సమస్యలపై ఏపి ప్రభుత్వం ఆలోచించి న్యాయం చేయాలని కోరారు.సుప్రీంకోర్టు,హైకోర్టుల్లో అమరావతి రాజధానిపై కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.కోర్టులో ఉన్న కేసులను విత్‌డ్రా చేసుకోవాలి,మౌలిక సదుపాయాలు ఇతర అంశాల కల్పన పై నిర్దిష్ట కాల పరిమితిని ప్రకటించాలి.అమరావతి లో సీఆర్‌డిఏ కోసం భవన నిర్మాణం టిడిపి హయాంలో పూర్తిచేసి సిద్దంగా ఉందని దసరా పండుగ లోపు దానిలోకి కార్యాలయం మార్చాలన్నారు.నవంబర్‌లో అమరావతి ఉద్యమంలో సహకరించిన వారికి అమరావతి జేఏసి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మానం చేయాలని నిర్ణయించింది.ల్యాండ్ పూలింగ్‌లో రైతులు ప్రభుత్వానికి స్వాధీనం చేసిన భూముల్లో ఆక్రమణలు,నిర్మాణాలు తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.తిరుపతి వెంకన్న లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు పదార్థాలు కలిగిన నెయ్యి వాడటం దారుణమన్నారు.హిందూ దేవాలయాలపై ప్రభుత్వ అధికారులు పెత్తనం ఎత్తివేయాలన్నారు.హిందూ సనాతన ధర్మంపేరుతో ప్రభుత్వం నూతనంగా బోర్డు ఏర్పాటుచేసి వ్యవస్థను గాడిలో పెట్టాలని కోరారు.

**ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి** :అమరావతి ఉద్యమంలో గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ముఖ్యమంత్రి దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరారు.రాజధాని రైతు పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ధనేకుల రామారావు తదితరులు మాట్లాడారు.



# ఘనంగా ఆదర్శకుటుంబాల ఆత్మీయ వేడుకలు

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త : ప్రేమకు కులమతాలు అడ్డుకావని నిరూపించిన 50కి పైగా కుటుంబాలు ఒకచోట చేరటం వసుదైక సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు.స్థానిక మెడికల్ కళాశాల ఎదురు ఎన్జీవో కళ్యాణ మండపంలో ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో ఆదర్శ దంపతులు ఆషాకరుణ్ రాజేంద్రప్రసాద్ షష్టిపూర్తి వేడుకలు వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి.ఎమ్మెల్సీ లక్షణరావు మాట్లాడుతూ దేశం,రాష్ట్ర ప్రజల సామాజిక అభివృద్ధి మరచి కులాలు,మతాల మధ్య రాజకీయాలుచేస్తున్న పార్టీలు ఆదర్శకుటుంబాల వ్యవస్థను చూసి సిగ్గుపడాలన్నారు. 43సంవత ్సరాలుగా జీవిత సహచరిగా ఉన్న ఆషా కరుణ్ అనారోగ్యం నుండి మానసికంగా కోల్కోనేందుకు రాజేంద్రప్రసాద్ మంచి కార్యక్రమం రూపొందించి అమలు చేయడం ఆదర్శ కుటుంబాలకు స్ఫూర్తిదాయకమన్నారు.జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఆదర్శ వివాహాలు చేసుకోవాలనుకునే వారికి ఒకే మాటగా,బాటగా నడవాలనే దృఢ సంకల్పం ఉండాలన్నారు.డాక్ట ర్ కన్నా మాస్టా రు మాట్లాడుతూ కులాంతర వివాహాలు నిలబడాలంటే ఇద్దరు మనుషులు మధ్య మానసిక బంధం దృఢంగా పెనవేసుకొని ఉండాలన్నారు.విరసం రాష్ట్ర నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఆదర్శ వివాహాలు సమాజంలో విప్లవాత్మక మార్పుకు నిదర ్శనమన్నారు.అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విలువలతో కూడిన సామాజిక మార్పులకు ఆదర్శకుటుంబ వ్యవస్థ దోహదం చేస్తుందని అభ్యుదయ రచయితల సంఘం దృఢంగా విశ్వసిస్తుందని చెప్పారు.తెలుగుభాషా ఉద్యమ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వెన్నిశెట్టి సింగారావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో డాక్టర్ మంచాల,టి.భాగ్యశ్రీ బోసుబాబు,పరమేశ్వరరెడ్డి,డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు,కృష్ణమోహన్,ఏఆర్ రమేష్,ఫ్యామిలీ కౌన్సిలర్ సుమతి,డాక్టర్ దేవిక సోమశేఖర్,ఎమ్మెస్సార్ కృష్ణ,శృతి మనోరంజన్,స్వాతి అశోక్,రాకేష్ కీర్తన,సుప్రజ విశాల్,జెకెసి సుశీల తదితరులు పాల్గొన్నారు.



# ఏపి తెలంగాణ సిఎం సహాయ నిధికి రు.2కోట్ల విరాళం

అమరావతి, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' : ఏపి, తెలంగాణ సిఎంల సహాయ నిధికి రు.2కోట్ల విరాళాన్ని అందించినట్లు అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిథులు ప్రకటించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీలైన ముఖ్యమంత్రి సహాయనిధికి రు.1కోటి చొప్పున ఇటీవల వచ్చిన వరదలతో నష్టపోయినందున సహాయార్థం అందించామన్నారు. తమ 28 సంవత్సరాల ప్రయాణంలో అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో సాంఘిక సంక్షేమం, సమగ్ర సమాజ అభివృద్ధికి కట్టుబడివున్నామన్నారు.

# శాంసంగ్ స్మార్ట్‌ఫోన్లపై అతిపెద్ద ఆఫర్లు

విజయవాడ, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' : శాంసంగ్ ఎస్, ఎం, ఎఫ్ సిరీస్‌స్మార్ట్‌ఫోన్లపై ఎన్నడూ చూడని తక్కువ ధరలకు ఆఫర్లు అందిస్తున్నట్లు శాంసంగ్ ప్రతినిథులు ప్రకటించారు. గెలాక్సీ 23ఎఫ్ఇ ,గెలాక్సీ ఎస్ 23, గెలాక్సీ 23ఎఫ్ లు రు,27,999లకు, గెలాక్సీ ఎస్ 23 రు.37,999లకు అందిస్తున్నామన్నారు.

# లడ్డూ తయారీలో కల్తీనెయ్యిపై సమగ్ర విచారణ జరపాలి

గుంటూరు విద్య,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త : తిరుమలలో స్వామివారి దర ్శనం ఒక ఎత్తైయితే,స్వామివారి ప్రసాదం మరో ఎత్తు,లడ్డూ ప్రసాదం తింటేనే స్వామి అనుగ్రహం కలిగిందన్న అనుభూతి భక్తులు పొందుతారు.ఇలా లడ్డూ ఎన్నో సంవత్సరాల నుండి భక్తుల జీవితంలో భాగమైంది.అలాంటి లడ ్డు తయారిలో కల్తీ నెయ్యి చోటుచేసుకుంది అనే విషయం భక్తుల్లో ఆందోళన కలిగించటమే కాకుండా మనోభావాలు దెబ్బతినే స్థాయికి చేరుకుంది.భవిష్యత్తులో ఇలా జరగకుండా ఉండాలంటే తప్పకుండా ఈ సంఘటనపై పూర్తిసా ్థయిలో విచారణ జరిపించాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు.ఏసుబాబు మాదిగ విలేకరులతో మాట్లాడారు.ఒకవైపు ఈ విషయంపై సమగ్ర విచారణ జరుగుతూనే, మరోవైపు పెద్దఎత్తున చర్చ జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.కోట్లాదిమంది భక్తుల మనోభావాలతో ముడి వేసుకొని ఉన్న కల్తీ నెయ్యి వెనకున్న అసలు విషయాన్ని దర్యాప్తు ద్వారా బట్టబయలు చేయాల్సి ఉందని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.

24-9Pg5.qxd:24-9Pg5.qxd 01/01/01 8:25 AM Page 1



# క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు



## మేం కోరుకునేది నియమాల ఆధారిత పాలన, సార్వభౌమత్వాలను గౌరవించాల్సిందే: భారత్ పిఎం నరేంద్ర మోడీ

### జోబైడెన్, కిషిద సేవలకు కూటమి నేతల ప్రశంసలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదని భారత ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. నియమాల ఆధారిత అంతర్జాతీయ పాలనకు, ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడానికి మాత్రం ఇది కట్టుబడి ఉంటుందని చెప్పారు. అమెరికాలోని విల్మింగ్టన్‌లో క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగిస్తూ పరోక్షంగా చైనాను ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారు. 'ప్రపంచాన్ని ఉద్రిక్తతలు, సంఘర్షణలు చుట్టుముట్టిన పరిస్థితిలో భాగస్వామ్య విలువల ఆధారంగా క్వాడ్‌తో కలిసి పనిచేయడం మొత్తం మానవాళికి చాలా ముఖ్యం. అన్ని అంశాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. ఆరోగ్య భద్రత, అధునాతన సాంకేతికతలు, వాతావరణ మార్పులు, సామర్థ్య పెంపు వంటి రంగాల్లో సమ్మిళిత చొరవలకు మేం అనేక సానుకూల చర్యలు చేపట్టాం' అని మోడీ వివరించారు.

**సహకారం.. తదుపరి అడుగులపై చర్చలు**

కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సముద్రయాన భద్రత, లాజిస్టిక్స్ వ్యవస్థ, మానవతా సాయాన్ని బలోపేతం చేయడం, విపత్తుల సమయంలో పునరావాస చర్యల్లో సహకరించుకోవడం పైనా చర్చించుకున్నారు. ఉత్తర కొరియా పోకడపైనా ప్రస్తావనకు వచ్చింది. త్వరలో పదవీకాలాలు ముగియబోతున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని ఫుమియొ కిషిద ఈ కూటమికి అందించిన సేవలను నేతలు శ్లాఘించారు. 2025లో క్వాడ్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుండటం సంతోషకరంగా ఉందని మోడీ చెప్పారు. ఆయన విడివిడిగా జపాన్ ప్రధాని ఫిమియొ కిషిద, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌లతో సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, రక్షణ, హరిత ఇంధనం సహా మరిన్ని రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించారు. భారత్–జపాన్‌ల సంబంధాలు ప్రపంచ శ్రేయస్సుకు తోడ్పడతాయని అన్నారు. ఇండో–పసిఫిక్ ప్రాంత శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.

**సంయుక్త ప్రకటన విడుదల**

సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మంచికి ఇదొక శక్తిగా నిలుస్తోందని, ఇండో–పసిఫిక్ ప్రాంతానికి సానుకూల ఫలితాలను అందిస్తుందని తెలిపింది. దాపరికం లేని అంతర్జాతీయ వ్యవస్థ, మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటామని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది. కేన్సర్‌పై మూకుమ్మడి పోరుకు సహకరించుకుంటామని తెలిపింది. ఇండో– పసిఫిక్ విద్యార్థుల కోసం 5లక్షల డాలర్ల ఉపకార వేతనాలు ఇస్తామని భారత్ ప్రకటించింది.

**సదస్సులో తడబడిన యుఎస్ ప్రెసిడెంట్ బైడెన్**

క్వాడ్ సదస్సులో మోడీని పరిచయం చేసే క్రమంలో బైడెన్ తడబడ్డారు. 'నేను మీ అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నాను. ఇప్పుడు ఎవరిని పరిచయం చేస్తున్నాను..?' అంటూ ఒక్క క్షణం ఆగిపోయారు. తదుపరి ఎవరు? అంటూ తన సిబ్బందిని గట్టిగా మరోసారి అడిగారు. ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటపడేందుకు వారు తంటాలు పడ్డారు. 'చైనా మనల్ని పరీక్షిస్తోంది' అంటూ మైక్ ఆన్‌లో ఉండగా ఆయన ఇతర నేతలతో చేసిన వ్యాఖ్య కూడా చర్చకు తావిచ్చింది.



# శ్రీలంక కొత్త అధ్యక్షుడుగా దిసనాయకే ప్రమాణం

**కొలంబో, సెప్టెంబరు 23:** శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనురాకుమార్ దిసనాయకే ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి సచివాలయంలో ప్రధాన న్యాయమూర్తి జయంత జయసూర్య ఆయనతో ప్రమాణం చేయించారు. కాగా శ్రీలంకకు అనురాకుమార్ దిసనాయకే తొమ్మిదో అధ్యక్షుడు. గత ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే సాధించిన ఆయన.. ఈ ఎన్నికల్లో మార్పు, అవినీతి వ్యతిరేక సమాజ నిర్మాణం వంటి నినాదాలతో విస్తృతంగా ప్రచారం చేసి అపూర్వ జనాదారణ పొందారు. ఎన్నికల ప్రసంగాల్లో గత పాలకుల అవినీతి, వైఫల్యాలను ఎత్తిచూపుతూనే జవాబుదారీతనం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.
శ్రీలంక ఆర్థిక సంక్షోభం, రాజపక్సే రాజీనామా వంటి పరిణామాలతో ఏర్పడిన నాయకత్వ శూన్యత, ప్రజల్లో నిరుత్సాహం కమ్ముకొని ఉన్న పరిస్థితుల్లో వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటున్న యువతను.. అవినీతి వ్యతిరేక వైఖరితో ఆకట్టుకున్నారు. ఆవిధంగా అవినీతిపై పోరాటమే ప్రచార అస్త్రంగా చేసుకొని 42.31 శాతం ఓట్లు సాధించి, సమీప ప్రత్యర్థి సాజిత్ ప్రేమదాస సమగి జనవేగయ (ఎస్‌జెబి)పై సంచలన విజయం సాధించారు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శనివారం జరగగా ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదట తొలిప్రాధాన్య ఓట్లను లెక్కించినప్పటికీ అందులో విజయానికి అవసరమైన 50 శాతానికిపైగా ఓట్లు ఓ అభ్యర్థికీ రాలేదు. దీంతో గెలుపును నిర్ధారించేందుకు రెండో రౌండ్‌కౌంటింగ్ చేపట్టారు. ఇందులో కుమార దిసనాయకే విజయం సాధించారు. మొత్తం 1.7 కోట్లమంది నమోదిత ఓటర్లలో 75 శాతానికిపైగా ప్రజలు ఓట్లు వేశారు. ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది.

**1987లో రాజకీయాల్లోకి..**

దిసనాయకే 1987లో మార్క్సిస్టు ప్రభావిత జనతా విముక్తి పెరమున (జెవిపి)లో చేరి, రాజకీయాల్లో ఆరంగేట్రం చేశారు. 1998 నాటికి పొలిట్‌బ్యూరోలో చోటు దక్కించుకున్నారు. 2000లో ఎంపిగా బాధ్యతలు చేపట్టారు. 2004లో శ్రీలంక ఫ్రీడమ్ పార్టీతో కలిసి జెఎన్‌పి ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. చంద్రికా కుమారతుంగ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించారు.

# ప్రపంచ ఘర్షణల పరిష్కారంలో మీ కృషి ప్రశంసనీయం

## నరేంద్రమోడీ ఉక్రెయిన్ పర్యటనకు జోబైడెన్ కితాబు

## భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాలి: అమెరికా



### యుఎస్ ప్రెసిడెంట్ నివాసంలో ఇరువురు నేతల చర్చలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** యుద్ధ కల్లోలిత ఉక్రెయిన్‌సహా ప్రపంచవ్యాప్త సవాళ్లకు పరిష్కార విషయంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చూపిస్తున్న చొరవను అమెరికా అధ్యక్షుడు జో బైడెనన కొనియాడారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిని సంస్కరించి భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడం సహా అలాంటి సంస్థల్లో భారత్ అభిప్రాయం ప్రతిఫలించేలా మార్పులు చేసేందుకు అమెరికా అండగా నిలుస్తుందని ప్రకటించారు. అమెరికా పర్యటనకు వచ్చిన మోడీకి విల్మింగ్టన్‌లోని తన వ్యక్తిగత నివాసంలో ఆతిథ్యం ఇచ్చిన బైడెన్ ఆయనతో జరిపిన చర్చల సారాంశాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్‌మిస్రీ విలేకరులకు వెల్లడించారు. ఉక్రెయిన్ ఉద్రిక్తత చల్లార్చడం సహా అనేక ముఖ్యమైన అంశాలపై వేర్వేరు వ్యక్తులతో భారత్ సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి శాంతియుత పరిష్కాం వైపే భారత్ నిలుస్తోందని మోడీ ఈ సందర్భంగా తెలిపారు. సంక్షోభాన్ని కొలిక్కి తీసుకువచ్చేందుకు వ్యక్తిగతంగానూ తగినంత కృషి చేసేందుకు సిద్ధమని చెప్పారు. సెమీకండక్టర్లు, శుద్ధ ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారానికి వారు ప్రతిన బూనారు.

**భారత్ చొరవపై ప్రశంసల జల్లు**

ప్రధానంగా ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేతలు చర్చలు జరిపినా రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో పరిస్థితులు చైనా ఆధిపత్య యత్నాలు వంటివీ ప్రస్తావనకు వచ్చాయని ఈ భేటీ అనంతరం విడుదలైన వాస్తవాల పత్రం (ఫ్యాక్ట్‌షీట్) వెల్లడించింది. ఈ సందర్భంగా ప్రపంచ వేదికలపై భారత్ చొరవపై బైడెన్ అత్యంత సంతృప్తితో అభినందనలు తెలిపారని పేర్కొంది. జి–20, క్వాడ్ వంటి కూటముల ద్వారా సుసంపన్నమైన ఇండో–పసిఫిక్ ప్రాంతం కోసం ఎలాంటి దాపరికం లేనిరీతిలో భారత్ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. పోలండ్, ఉక్రెయిన్‌లలో మోడీ పర్యటించి శాంతి సందేశం ఇవ్వడాన్ని, ఉక్రెయిన్‌కు మానవతా సాయం అందించడాన్ని బైడెన్ పలుమార్లు కొనియాడారని తెలిపింది. మాస్కో, కీవ్‌లలో చేసిన పర్యటనపై అగ్రరాజ్యాధిపతికి మోడీ వివరించినట్లు సమాచారం. ఉక్రెయిన్ విషయంలో భారత్ ఏమైనా శాంతి ప్రతిపాదన చేసిందా అనే ప్రశ్నకు మిస్రీ సమాధానమిస్తూ– అనేక రకాల మధ్యవర్తులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. సెమీకండక్టర్ల తయారీ విభాగం ఏర్పాటు, దేశ భద్రత, తదుపరి తరం టెలికమ్యూనికేషన్లు, హరిత ఇంధన అనువర్తనాలపైనా మోడీ, బైడెన్ చర్చించుకున్నారు. ఫోర్డు మోటార్ కంపెనీకి చెన్నైలో ఉన్న కర్మాగారాన్ని విదేశీ ఎగుమతులకు వినియోగించుకోవడం సహా పలు అంశాలను నేతలిద్దరూ ఆహ్వానించారు. అమెరికా నుంచి 30ఎంక్యూ–9బిడ్రోన్లను భారత్ కొనగోలు చేసే విషయంలోనూ సానుకూల అడుగులు పడుతున్నాయని బైడెన్ తెలిపారు. త్వరలో పదవీకాలం ముగియబోతున్న బైడెన్‌తో ఇదే చివరి సమావేశం కావడంతో కొంత భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. గత నాలుగేళ్లుగా ఇద్దరి మధ్య స్నేహబంధం కొనసాగింది.


ఇండో– పసిఫిక్ ప్రాంతంలో గర్భాశయ ముఖద్వార కేన్సర్‌పై పోరుకు 75 లక్షల డాలర్లు అందజేసేందుకు మోడీ హామీ ఇచ్చారు.

**మన భాగస్వామ్య బంధం బలమైనది**

భారత్‌తో అమెరికా భాగస్వామ్యం ఎంతో బలమైనది, సన్నిహితమైనది. చరిత్రలో ఎన్నడూ లేనంత గతిశీలమైనది కూడా. నేను, మోడీ ఎప్పుడు కలిసి కూర్చొన్నా సరికొత్త రంగాల్లో సహకారానికి ప్రయత్నిస్తుంటాం. ఈరోజు కూడా అదే జరిగిందని బైడెన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

**మరింత పరిపుష్టత దిశగా అడుగులు**

పరస్పర ప్రయోజనకర అంశాల్లో భాగస్వామ్యాన్ని పరిపుష్టం చేసుకునే దిశగా చర్చలు ఎంతో ఫలప్రదంగా సాగాయి. నాకు చక్కని ఆతిథ్యం లభించింది. ఇండో–పసిఫిక్ ప్రాంతంతో పాటు ప్రపంచదేశాల సంబంధిత విషయాలపైనా ఇరువురం అభిప్రాయాలు వ్యక్తం చేసుకున్నామని మోడీ 'ఎక్స్'లో పోస్టు చేశారు.



# అంతరిక్ష కేంద్రం కమాండర్‌గా వ్యోమగామి సునీతా విలియమ్స్ మళ్లీ ఎంపిక

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లో సునీతా విలియమ్స్ చిక్కుకున్న విషయం తెలిసిందే. 8 రోజుల మిషన్ కోసం వెళ్లిన ఆమె బోయింగ్ స్టార్‌లైనర్‌స్పేస్‌క్రాఫ్ట్ సమస్య వల్ల 8 నెలలుగా అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు ఆ స్పేస్ స్టేషన్‌కు కమాండర్‌గా మారింది సునీతా విలియమ్స్. రష్యా కాస్మోనాట్ ఓలెగ్ కోనెనెంకో ఆ కమాండ్‌ను సునీతాకు అప్పగించినట్లు నాసా ప్రకటించింది. కమాండర్ బాధ్యతలు అప్పగింత సమయంలో స్పేస్ స్టేషన్‌లో ఓ సెర్మనీ కూడా జరిగింది. కోనె నెంకో స్పేస్ స్టేషన్‌కు వెళ్లి ఏడాది కావసోనతంది. అతనితో పాటు ట్రేసీ డైసన్, నికోలయి చబ్‌లు కూడా త్వరలో భూమికి తిరిగిరానున్నారు. స్పేస్ స్టేషన్‌లోని మైక్రోగ్రావిటీ ల్యాబ్‌లో సునీతా వర్క్ చేస్తున్నది. మానవ, రోబోటిక్ మిషన్స్‌కు చెందిన టెక్నాలజీపై ఆమె సైంటిఫిక్ స్టడీ చేస్తున్నది. స్పేస్ స్టేషన్ కమాండ్‌ను సునీతా స్వీకరించడం ఇది రెండోసారి. 12 ఏళ్ల క్రితం కూడా ఆమె ఆ బాధ్యతలు నిర్వర్తించారు. స్పేస్ స్టేషన్‌లో భద్రతను చూసుకోవడమే ఆమె కీలక బాధ్యత అవుతుంది.

# పని ఒత్తిడిపై నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలు వివాదాస్పదం



## ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్, శివసేన

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. విద్యార్థులకు చదువుతో పాటు పని ఒత్తిడిని జయించడం గురించి కూడా విద్యాసంస్థలు బోధించాల్సిన అవసరం ఉందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిచ్చాయి. దీంతో కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. చెన్నైలోని ఓ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. విద్యార్థులకు మంచి విద్య అందించడం, వారికి కొలువులు వచ్చేలా సన్నద్ధత చేయడంతో పాటు వారికి పనిఒత్తిడి నిర్వహణ మీదా బోధన జరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సిఎ చదివిన ఓ యువతి పని ఒత్తిడి తాళలేక మరణించారన్న వార్త తనను కలచివేస్తుందని పేర్కొన్నారు. అయితే కంపెనీ పేరు గానీ, ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి పేరు గురించి ప్రస్తావించకుండా ఆమె మాట్లాడారు. దైవత్వాన్ని నమ్ముకుంటే పని ఒత్తిడిని జయించొచ్చు. దేవుడి మీద నమ్మకంఉంచితే దేవుడి అనుగ్రహం ఉంటే సహజంగానే క్రమశిక్షణ అలవడుతుంది. అప్పుడే ఆత్మశక్తి పెరుగుతుంది. తద్వారా మనోబలం సమకూరుతుంది అని నిర్మలాసీతారామన్ అన్నారు. విద్యా సంస్థలు దైవత్వాన్ని, ఆధ్యాత్మికతను బోధిస్తే పిల్లలు మనోబలంతో వృద్ధిలోకి రాగలరని తాను విశ్వసిస్తానని పేర్కొన్నారు. క్షీణిస్తున్న పని పరిస్థితుల గురించి మాట్లాడకుండా పని ఒత్తిడి జయించడం గురించి మాట్లాడటం పట్ల పలువురు సోషల్ మీడియా యూజర్లు సైతం నిర్మలా సీతారామన్‌ను నిందిస్తున్నారు. కార్పొరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడు మాత్రమే ఆర్థికమంత్రి పట్టించుకుంటారని, కార్పొరేట్ శ్రమదోపిడీకి గురైన అన్నా సెబాస్టియన్ వంటి బాధలు పట్టవంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధితురాలికి అండగా నిలవాల్సిందిపోయి ఆమెదే తప్పన్నట్లు మాట్లాడటం సరికాదని వ్యాఖ్యనించారు. క్లిష్టమైన కోర్సుల్లో ఒకటైన ఛార్టర్డ్ అకౌంటెన్సీ డిగ్రీని పూర్తి చేసిన అమ్మాయికి పని ఒత్తిడి గురించి చెప్పాల్సిన అవసరం వీలైతే పని విధానం, సుదీర్ఘ పని గంటలు వంటి అంశాల గురించి చర్చించండి. లేదంటే సున్నిత అంశాల జోలికెళ్లకుండా ఉండండి అంటూ శివసేన నేత ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# కంగనవి నిరాధార ఆరోపణలంటూ మండిపడిన కాంగ్రెస్

## క్షమాపణ చెప్పాలని డిమాండ్

**సిమ్లా, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని బిజెపి ఎంపి కంగనా చేసిన ఆరోపణలను రుజువు చేయాలని లేదంటే నిరాధార ఆరోపణలు చేసినందుకు సోనియాకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించింది. కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె మానసిక స్థితిని తెలియజేస్తున్నాయి. ఆమెకు పెద్దగా జ్ఞానం లేదని ఆమె వ్యాఖ్యల్లోనే తెలుస్తోంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని చెప్పడం కంటే తెలివితక్కువ ప్రకటన మరొకటి ఉండదు. కనీసం ఒక్క రూపాయి దారి మళ్లించినట్లు నిరూపించాలి. లేదా ఇటువంటి నిరాధారమైన, అనవసరమైన ఆరోపణలు చేసినందుకు సోనియాగాంధీకి క్షమాపణ చెప్పాలి. లేదంటే కంగనాపై పరువునష్టం దావా వేస్తాం అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి విక్రమాదిత్య సింగ్ సవాల్ విసిరారు. ఎమర్జెన్సీ సినిమాకు సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో బాధలో ఉన్న ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. హిమాచల్‌లోని మండీ ఎంపిగా ఉన్న కంగనారనౌత ఆ రాష్ట్ర ప్రభుత్వంపై ఇటీవల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని ఆరోపించారు. ఆ డబ్బులతోనే ఎన్నికల్లో కాంగ్రెస్ ధారాళంగా ఖర్చుపెడుతోందని ఆక్షేపించారు. ఈ చర్యలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయిందని వ్యాఖ్యానించారు. ఇలా కంగనా చేసిన వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ వాటిని నిరూపించాలని సవాల్ విసిరింది.



# 'కుల గణన' పేరు చెప్పడానికే భయపడుతున్న ప్రధాని

## ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపాటు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపిపై మండిపడ్డారు. బిజెపి బహుజన వ్యతిరేకి అని ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. కులగణన పేరుచెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని, బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక బిజెపి ఎన్నిక అబద్ధాలు వ్యాప్తి చేసినా రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతి వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఒబిసిలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్‌గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికి పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మహారాష్ట్రలో లోయలో పడిన బస్సు నలుగురు మృతి

**ముంబయి, సెప్టెంబర్ 23:** మహారాష్ట్రలో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. అమరావతికి సమీపంలోని మేలేఘాట్ వద్ద ప్రయాణికులతో వెళుతున్న బస్సు లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అమరావతికి అత్యంత సమీపంలో ఉన్న మేలేఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రయాణికులతో అమరావతి నుంచి ధరణివైపు వెళుతోంది. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో సేమడోహ సమీపంలోని భూత్‌ఖోరా ప్రాంతంలో ప్రమాదకరమైన వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు అదుపుతప్పి వంతెనపై నుంచి లోయలోకి పడిపోయింది. ప్రమాదసయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, 30 మందికిపైగా గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూటీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులను హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



24-9Pg6exHMNWJQE.qxd:24-9Pg6exHMNWJQE.qxd 01/01/01 10:23 AM Page 1



# కలెక్టర్ హామీతో చిత్తూరు.. తచ్చూరు సర్వీసు రోడ్డు ఉద్యమం విరమణ



తచ్చూర చిత్తూరు అధికారులతో చర్చిలు జరుపుతున్న సిపిఐ నారాయణ

**నింద్ర, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** నింద్ర మండలంలో సోమవారం పాదిరి వద్ద జరిగిన చిత్తూరు తచ్చూర సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని గత రెండు రోజులు జరుగుతున్న ఉద్యమం చిత్తూరుజిల్లా కలెక్టర్ జోక్యంతో ఉద్యమం విరమిస్తున్నట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. తచ్చూరు చిత్తూరు హైరోడ్డుకి స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు సర్వీసురోడ్డు ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా నిరసన తెలిపిన సంబందిత అధికారులు పట్టించుకోలేదని నారాయణ విమర్శించినారు. అధికారులు మొండివైఖరికి నిరసనగా హైవేపై వంట వార్పు కార్యక్రమం చేపట్టా మని అన్నారు. తచ్చూరు చిత్తూరు హైవేకి రైతుల నుంచి కారు చౌకగా భూములు కొట్టేయాలని ప్రయత్నం చేస్తే సిపిఐ రైతు సంఘాల ఆద్వర్యంలో పోరాడిన ఫలితంగా ఎకారాకి 18లక్షల రుపాయిలు పొందగలిగారు అన్నారు. రోడ్డు పక్కన ఎత్తైన గోడలు నిర్మిస్తే రైతుల పంట పోలాలకి దున్నేందుకు, నాటడం, నూర్పిడి కోసం ఎలా వెళ్ళాలని ప్రశ్నించినారు. బ్రిడ్జికట్టాల్సి నటు వంటి అవసరం ఉన్నా దానిని విస్మరించడం కూలీల బతుకు కొట్టడమేనని ఆరోపించారు. రోజూ అడవి వైపున వున్న భూమిలో సాగు చేసుకోవాలని కట్టేలు, పశువుల మేతకు వారికి దినదిన గండమవుతుందని తెలియజేసారు. సత్వరం కరూర్ వద్ద బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేసారు. రైతాంగ సమస్యలు పరిష్కరం అయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామని రహదారి బంద్ పాటిస్తామని హెచ్చరించినారు.

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నేషనల్ హైవే అథార్టీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్, తహశీల్దారు, హైవే అధికారులు ఉద్యమం చేస్తున్న శిబిరం వద్దకు చేరుకొని నారాయణతో సుదీర్ఘం చర్చలు జరిపి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామానాయుడు, సిపిఐ చిత్తూరు కార్యదర్శి నాగరాజు, రైతు నాయకులు చిరంజీవినాయుడు, భాస్కర్‌రెడ్డి, సిపిఐ తిరుపతి జిల్లా సమితి సభ్యులు మహేష్, నగరి కౌన్సిల్ సభ్యులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# 'కల్తీ'నెయ్యి వ్యవహారంలో ఏం జరగనుంది?



## - ఆరోపణలు, సవాళ్లతో వీడని ఉత్కంఠ -ఐజి స్థాయి అధికారితో విచారణకు 'సిట్'

**ప్రభాతవార్త ప్రతినిధి - తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు, చేపనూనె, పలు రకాల శాఖాహారపదార్థాల నూనెలతో కలసిన "కల్తీనెయ్యి" ఉపయోగించారనే వివాదంలో ప్రస్తుతం ఏం జరగబోతోందనే ఉత్కంఠ ప్రతిఒక్కరిలోనూ నెలకొంది. గత ఐదురోజులుగా ఈ వివాదంపై అటు టిటిడి అధికారులు, ప్రభుత్వం ఇటు గత ధర్మకర్తలమండలి పెద్దలు తీవ్రంగా ప్రతిస్పందిస్తున్నారు. స్వామివారి లడ్డూప్రసాదాలను పవిత్రంగా తయారుచేశామని, తామెలాంటి తప్పులు చేయలేదని ప్రమాణం చేస్తున్నారు. మరీ ఏకంగా పూర్వధర్మకర్తలమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించి సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలని పిటిషన్ దాఖలు చేశారు. తిరుమల పోటులో ప్రతిరోజూ 3లక్షల వరకు లడ్డూలు తయారుచేసేందుకు వినియోగించిన నెయ్యిలో ఎలాంటి కల్తీ లేదని, పనిగట్టుకుని గత వైసిపి ప్రభుత్వంపై తప్పులు చెబుతున్నారనేది మాజీ ఛైర్మన్ల వాదనలు. మరీ దీనిపై ఇప్పటికే అధికారంలో ఉన్న రాష్ట్రప్రభుత్వం, టిటిడి అధికారులు లడ్డూలకు జంతువుల కొవ్వు, ఇతరత్రా నూనెలు కలసిన కల్తీ నెయ్యి వినియోగించారనేది ల్యాబ్ రిపోర్టుల ఆధారాలతో వెల్లడించడం విశేషం. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగానే గాక ప్రపంచంలోని శ్రీవారి భక్తులు తిరుమల వివాదంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వం కూడా అంతే వేగంగా కల్తీనెయ్యితో లడ్డూల తయారీపై ఐజి స్థాయి అధికారితో "సిట్"ఏర్పాటుచేసి గత కొంతకాలంగా తిరుమలలో ,లడ్డూపోటులో ఏం జరిగిందనే కోణంలో విచారణ చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దేవుని లడ్డూప్రసాదాల వ్యవహారం గత టిటిడి అధికారులకు, పూర్వ టిటిడి బోర్డు ఛైర్మన్లు, కొనుగోళ్ళుకమిటీలో సభ్యులకు చిక్కులు తప్పవనే చర్చ మొదలైంది. లడ్డూల నాణ్యతపై వెల్లువెత్తిన ఫిర్యాదులపై స్పందించకపోవడం, దానికితగ్గట్లు కల్తీ నెయ్యి బాగోతం వెలుగుచూడటంతో టిటిడిలో ఏం జరగనుందనేది మాత్రం ప్రతి ఒక్కరిలోనూ ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో గత రెండురోజులుగా టిటిడి మాజీ ఛైర్మన్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కూడా నెయ్యికల్తీపై తీవ్రంగానే స్పందించారు. తమ బోర్డు పాలనలో ఎలాంటి తప్పులు చేయలేదని, దేవుని ప్రసాదాల తయారీలో పవిత్రతకు భంగం కలిగించలేదని, తాము పొరబాట్లు చేయలేదని సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకుని స్వామివారి పుష్కరిణిలో స్నానంచేసి తడిబట్టలతో వెంకన్న ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయకొట్టి కర్పూరహారతినిచ్చి ప్రమాణం చేయడం మరింత సంచలనంగా మారింది. తాము తప్పుచేసి ఉంటే నేను నాకుటుంబం సర్వనాశనం అయిపోవాలని ,నెయ్యిలో తప్పు జరిగిఉంటే సర్వనాశనం అయిపోతాం అని వ్యాఖ్యానించారు. అంతేగాక దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే టిటిడి అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికల ఆధారంగా నెయ్యికల్తీ జరిగిందని, జంతువుల కొవ్వు కల్తీ చేశారనే పాపంలో నెయ్యిసరఫరాచేసి బ్లాక్‌లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లతో బాటు కల్తీనెయ్యిసరఫరా చేసిన సంస్థల కాంట్రాక్టర్లుతో బాటు ఇప్పుడు గత రెండు టిటిడి బోర్డుల్లో ఎంతమంది సమాధానాలు చెప్పాల్సి వస్తుందనేది మాత్రం అంతుబట్టడం లేదు. నిజంగా ఇంతటి దారుణాలకు పాల్పడటం, గత బోర్డులో కొందరు సభ్యులు కూడా స్వామివారికి అపచారం చేశారనేది భక్తుల్లో కొత్తచర్చ మొదలైంది. ఈ వివాదాలకు తాత్కాలికంగా సోమవారం ఆలయంలో టిటిడి ఆలయ అధికారులు, ఆగమశాస్త్ర పండితులు, అర్చకులు మహాశాంతి హోమం, పంచగవ్యప్రోక్షణ చేసి భక్తుల్లో విశ్వాసం పెంపొందింపజేశారు.

భక్తులు నిస్సందేహంగా స్వామివారి లడ్డూలు స్వీకరించవచ్చని, ఇప్పుడు నాణ్యతతో కూడిన ఆవునెయ్యితో లడ్డూప్రసాదాలు తయారుచేసి విక్రయిస్తున్నామని టిటిడి వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

అంతేగాక ఇప్పటికే రోజువారీగా 3లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతుంటాయి. సుమారు 80వేలమంది భక్తులు దర్శనం చేసుకుంటే సరాసరి 3లక్షలు లడ్డూలు టిటిడి అందించినట్లు గణాంకాలు వెల్లడించారు.

# సడెన్‌గా గేర్ మార్చిన పవన్! - షాక్‌లో చంద్రబాబు?

**ఒంగోలు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:** ఏపీలో టీడీపీ కూటమిలో పవన్ ప్రాధాన్యం భాగానే ఉంది. అదే సమయంలో ఆయన కీలకమైన శాఖలనే చూస్తున్నారు. ఇదిలా ఉంటే కూటమిలో టీడీపీలో చేరికలు ఎక్కువగా సాగుతున్నాయి. వైసీపీ నుంచి వస్తున్న వలసలు అన్ని సైకిల్ ఎక్కేస్తున్నాయి. జనసేనలోకి పెద్దగా రావడం లేదు అన్న మాట. దీంతో ఇప్పుడు పవన్ గేర్ మార్చి స్పీడుపెంచారని పలువురు విశ్లేషకులు అంటున్నారు. టీడీపీలో కూటమిలో ముఖ్య భాగస్వామిగా ఉంటూనే కీలకమైన జిల్లాలో బలం పెంచుకునే వ్యూహాన్ని పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నట్లు సమాచారం. గోదావరి జిల్లాలో ఇటీవల ఒక జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జనసేనలోకి వెళ్తామని చెప్పి ఆ తరువాత సైకిలెక్కేశారు. దీంతో పవన్ కూడా కొంత అలర్ట్ అయ్యారు. మిత్రులుగా ఎంత ఉన్నా సరే ఎవరి రాజకీయం వారిదే అని అంటున్నారు. వైసీపీ నుంచి వస్తున్న నాయకులను తాము ఎందుకు చేర్చుకోకూడదు అనే ఆలోచనలో పవన్ ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో జనసేనాని గేర్ మార్చి గేట్లు ఎత్తేశారు అంటున్నారు. దీని ఫలితంగానే ప్రకాశం జిల్లాలో బిగ్‌షాట్‌గా ఉనన బాలినేని శ్రీనివాసరెడ్డిని జనసేనలోకి వచ్చారని చెప్తున్నారు. పైగా ఆయన జగన్‌కు సమీప బంధువు. దీంతో వన్‌షాట్.. టూ బర్డ్స్ అన్నట్లు వైసీపీని వీక్ చేయడం మోరల్‌గా కూడా దెబ్బతీయడం జరిగిందంటున్నారు. దాంతో పాటు కృష్ణా జిల్లాలో కూడా మరో కీలక నేతను జనసేన తనవైపు తిప్పుకుంది. సామినేని ఉదయభానువైసీపీని వీడి జనసేన కండువా కప్పుకోనున్నారు. దీంతో ఆ జిల్లాలో జనసేన జోష్ పెరిగింది. జనసేన ఎందుకు ఇలా ఒక్కసారి తన స్ట్రాటజీని మార్చుకుంది అంటే ముందస్తువ్యూహామే అంటున్నారు విశ్లేషకులు. రేపటి రోజున ఎటు నుంచి ఎటు పోయినా తన బలాన్ని పెంచుకుంటే దానికి తగ్గట్లుగా రాజకీయ వాటా ఉంటుందనే ఆలోచనతో ఇదంతా చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల సార్వత్రిక ఎన్నికల ముందు పవన్ ఒక మాట చెప్తూ ఉండేవారు. మన బలం ఎంతో తెలిస్తే వచ్చే సరికి మరింత డిమాండ్ చేయగలుగుతామని, ఇప్పుడు 21 సీట్లు గెలుచుకునే సామర్థ్యం ఉందని చెప్పారు. అందుకు వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పవన్ పార్టీని సిద్ధం చేస్తున్నారని పలువురు విశ్లేషకులు అంటున్నారు. అందుకోసం జిల్లాలో బలమైన నాయకులను వైసీపీని వీడి వస్తున్న వారిని పార్టీలో చేర్చుకునేందుకు సముఖత వ్యక్తం చేస్తున్నారని పలువురు అంటున్నారు. ఏదీ ఏమైనా ప్రకాశం జిల్లాలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వంటి నాయకుడు జనసేనలోకి వెళ్ళడం ఆ పార్టీకి జిల్లాలో బలోపేతం కానున్నది అన్న దాంట్లో ఎలాంటి సందేహం లేదు.

# పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## - రూ.5కే రుచికరమైన టిఫెన్, భోజనం - మంత్రి మండిపల్లి

**రాయచోటి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎవరూ ఆకలితో అలమటించకుండా పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి



ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద వారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో అన్నా క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని అలాంటి అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం తీసివేయడం జరిగిందన్నారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటటీన్ ప్రారంభించి పేదలు, కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి విడతలో వంద క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 75 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబర్, మధ్యాహ్నం, రాత్రికి అన్నం, కూర, పపప్పు, సాంబర్, పెరుగు, పచ్చడి ఇస్తారన్నారు. ప్రతి క్యాంటీన్ వద్ద పూటకు 400 మందికి, రోజుకు 1200 మందికి టిఫిన్, భోజనం ఉంటుందన్నారు. సీఎం పేద ప్రజలు ఎవరూ ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేద వాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. ఇక నుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలనేటివి ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంతిరాణాపై తొందరపాటు చర్యలు వద్దు : హైకోర్టు

**విజయవాడ, సెప్టెంబరు23, ప్రభాతవార్తప్రతినిధి:** ముంబయి నటి కాదంబరి జత్వాని వేధించిన కేసులో ఏపీ హైకోర్టులో విజయవాడ మాజీ పోలీసు కమీషనర్ కాంఇరాణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై సోమవారం విచారణ జరిగింది. విచారణను ఈ నెల 24కు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. మంగళవారం వరకు కాంతి రాణా తాతపై ఎటువంటి తొందరపాటు చర్యలు వద్దని ఆదేశించింది. ఈ రోజు విచారణ సందర్భంలో ఈ కేసుల్లో పూర్తి వివరాలు సమర్పించేందుకు స్వల్ప సమయం కావాలని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాసరావు కోర్టును కోరారు. అలా చేయని పక్షంలో తక్షణమే పిటిషనర్‌ను అరెస్ట్ చేసే ప్రమాదం ఉందని మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీరామ్ కోరారు. ఇప్పటికే ఈ కేసులో కుక్కల విద్యాసాగర్‌ని అరెస్ట్ చేసారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. వాదనలు విన్న న్యాయమూర్తి విచారణను రేపటికి వాయిదా వేసారు. అప్పటి వరకు ఆయనపై ఎలాంటి తొంతరపాటు చర్యలు వద్దని ఆదేశించారు,. దర్యాప్తు కాంతి రాణా తాత సహకరించాలని ఆదేశించింది.

# స్వర్ణాంధ్ర 2047 మిషన్‌లో భాగస్వామలు కండి

## - క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆలోచనలు,సలహాలను పంచుకోండి
## - ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పిలుపు

**విజయవాడ, సెప్టెంబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 దార్శనికత పత్రం, ఆర్థిక, సామాజిక అభివృద్ధితో పాటు వాతావరణ సుస్థిరతపై దృష్టి సారిస్తూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత్‌కు ఓ పెద్ద వృద్ధ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించే ప్రణాళిక అని, నవంబర్ 1న ఈ పత్రాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోందని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ జి.సృజన ,సిపీఓ వై శ్రీలతతో కలిసి స్వర్ణాంధ్ర 2047 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలతో పాటు వివిధ భాస్వామ్య పక్షాల నుండి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకోవడం జరుగుతోందన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజలు తమ ఫీడ్ బ్యాకను అందంచాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. అధిక విపుల కల్గిన వ్యవసాయ, ఆహార శుద్ధి పవర్ హౌస్‌గా మార్చడం, స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ, సుస్థిర ప్రభుత్వం, డిజిటల్ సువరిపాలన వాతావరణం ప్రాధాన్యతగా అభివృధజ్ఞ విధానం, సాంకేతికతో కూడిన అందుబాటులో వైద్యం, నై పుణ్యం, పెంపుదల తదితర అంశాలు ప్రాధాన్యతగా దార్శనిక పత్రం రూపొందుతోందని వివరించారు. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, వ్యాపార ,వాణిజ్య అసోసియేషన్ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఇలా వివిధ వర్గాలకు అవగాహన కల్పించి, అభిప్రాయాలు పంచుకొనేలా పోస్టర్లతో అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.



స్వర్ణాంధ్ర 2027 విజన్ ప్రచార పత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

# దుర్గమ్మకు బంగారు కాసులపేరు కానుక



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారికి గుంటూరుకు చెందిన కె కిరణ్‌బాబు వారి కుటుంబసభ్యులు 53 గ్రాముల బరువైన బంగారు లక్ష్మి కాసుల పేరును సోమవారం దుర్గమ్మకు కానుకగా సమర్పించుకున్నారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు సోమవారం విజయవాడకు చెందిన డి మధు, వారి కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో సోమవారం శ్రీ నటరాజ నృత్యాలయంకు చెందిన నాట్యాచార్యులు రాయన శ్రీనివాసరావు నేతృత్వంలో వారి శిష్యబృందం శ్రావణి, దీత్య, భార్గవి, హన్విన్, నాగదుర్గ, వేదిత, హాసని తదితరులు దశావతారాలు, అలరింపు, జతి, థిల్లానా, వినాయక కౌతం, సంధ్యాప్రస్తుతి లకు అనుగుణంగా నృత్యరీతులను అభినయించి భక్తులను ఆకట్టుకున్నారు. దుర్గమ్మ ఆలయంలో సోమవారం కర్ణాటక సంగీత గాత్ర కచేరి భక్తజనాన్ని ఆనంద పరవశులను చేసింది. విశాఖపట్నానికి చెందిన ఎన్‌వివిఎల్ ప్రసన్న , నామ తీర్థాల కృష్ణ ప్రియ సోదరీమణులు అంబవాణి, శారదే కరుణానిదే, వల్లభ నాయకస్య, శివే పాహిమాం, సరస్వతి నమోస్తుతే, మాతే తదితర కీర్తనలను శ్రావ్యంగా ఆలపిస్తూ అమ్మవారికి నీరాజనాలందించారు వయోలిన్‌తో సుబ్రహ్మణ్యం రాజు, మృదంగంతో సిహెచ్ సూర్య వారి గాత్రానికి ముచ్చటైన సహకారమందించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

# పవిత్రమైన పుష్కరిణి అపవిత్రం

## - కరుణాకర్‌రెడ్డి ప్రమాణంపై టిడిపి నేతల ప్రతిస్పందన



**తిరుపతి, సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఛైర్మన్‌గా గతంలో చేసిన పాపాలన్నీ చేసేసి లడ్డూప్రసాదాల నెయ్యిలో జంతువుల కొవ్వునూనె వాడేలా చేయడంతో బాటు భక్తుల మనోభావాలు దెబ్బతీసిన మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి పవిత్రమైన పుష్కరిణిలో స్నానంచేసి అపవిత్రం చేశాడని టిడిపి నేతలు విమర్శించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి పుష్కరిణిని శుద్ధిచేసి స్వచ్ఛమైన పవిత్రతీర్థాలను నింపిన అందులో సోమవారం సాయంత్రం కరుణాకర్‌రెడ్డి స్నానం చేసి అపవిత్రం చేశాడన్నారు. గతంలో ఛైర్మన్‌గా ఉన్నపుడు స్వామివారి నిధులు పక్కదారిపట్టించి, దాని ద్వారా కమీషన్లు దండుకోవడం బడ్జెట్లో కేటాయించని కాంట్రాక్టు పనులను ఇష్టారాజ్యంగా దేవుని సొమ్ము ఖర్చుచేయడం పాపం కాదా అని టిడిపి నేతలు నరసింహయాదవ్, సుగుణమ్మ, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, ఈతమాకుల హేమంత్‌యాదవ్, మధు తదితరులుతో కలసి అలిపిరి గరుడ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో లెక్కకు మించి పదవులను కేటాయించి ఎవరిష్టానుసారంగా దేవుని దర్శనాల టిక్కెట్లను అమ్ముకుని వ్యాపారకేంద్రంగా మార్చేశారన్నారు.

నిధులను పక్కదారిపట్టించి రాజకీయం చేయాలేదా అని ప్రశ్నించారు. స్వామివారికి పాపం చేస్తే ఏమవుతుందో చూస్తారని అన్నారు. అటు వైపిసి నేతలు ఇటు టిడిపి నేతలు గరుడవద్దకు చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. చివరకు పోలీసులు ఇరువర్గాలను సంయమనంతో పంపేశారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

## -ఉక్కును సెయిల్ లో విలీనం చేయాలి - అఖిలపక్ష యూనియన్ ధర్నా

**గాజువాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం 44కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా మార్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న దని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు ఆరోపించాయి. ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద సోమవారం కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు. ధర్నా నుదే శించి కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని అన్నారు కార్మిక చట్టాలను కే ంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తున్నదని విమర్శించారు. విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాలకు కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలే అని ఆరోపించారు. ఉక్కు కార్మాగారాన్ని తక్షణమే సెయిల్ లో విలీనం చేయాలని అలాగే పూర్తి సామర్థ్యం తో ఉక్కును నడపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో స్టీల్ ఏ ఐ టి యూసి అధ్యక్షులు కెఎస్‌ఎన్‌రావు అధ్యక్షతన జరిగన ఈ ధర్నాలో కార్మిక సంఘాల నేతలు డి ఆదినారాయణ జె అయోధ్యారామ్, మసేన్ రావు, సె రామకృష్ణ నీరుకొండ రామచంద్రరావు కె రాజబాబు, నరేష్ కుమార్, జి ఆనంద్, డి దేముడు, వై టి దాస్, యు రామస్వామి, వరసాల శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పారావు మహాలక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదు

**తిరుమల, సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో సోమవారం సాయంత్రం ఆలయం ఎదురుగా అఖిలాండం వద్ద టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణం చేయడం, భక్తులమనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని తిరుమలలో పోలీసు కేసు నమోదు చేశారు. ఐదు సెక్షన్‌ల క్రింద ఆయనపై కేసు నమోదైంది. లడ్డూలనెయ్యి కల్తీ వివాదంపై ఆయనపై వచ్చిన ఆరోపణలపై కరుణాకర్‌రెడ్డి మాజీ ఛైర్మన్ హోదాలో ఆలయం ముందు వచ్చారు. అక్కడ ప్రమాణంచేశారు. ఇదీ కాస్త ప్రభుత్వానికి తలనొప్పి వ్యవహారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రమాణంసమయంలో భక్తుల మనోభావాలు దెబ్బతీశారని, కులమతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా సోమవారం సాయంత్రం ముందుగానే తిరుమల పోలీసులు కరుణాకర్‌రెడ్డి నుండి రాజకీయవ్యాఖ్యలు చేయబోనని అంగీకారపత్రం కూడా తీసుకున్నారు. అయితే నిబంధనలు ఉల్లంఘించారనే కోణంలో పోలీసులు ముందుకు కదిలారు.

# వాల్తేరు రైల్వే డివిజన్ కమిటీ సమావేశంలో కీలక అంశాలపై చర్చ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ కమిటీ సమావేశం సోమవారం నొవొటెల్ హోటల్ లో జరిగింది. డివిజనల్ కమిటీ సమావేశం లో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, డివిజన్ పరిధిలో ఎంపీలు పాల్గొని పలు అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. విజయనగరం, చీపురుపల్లిలో అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి పనుల పురోగతి, మన్యం జిల్లా పార్వతీపురం నుండి అంతర్ రాష్ట్ర రహదారిపై పార్వతీపురం కొమరాడ గ్రామం మధ్యనాలుగు లెవెల్ క్రాసింగ్లు మూసివేతస్థితి, చీపురుపల్లి స్టేషన్ వద్ద కోణార్క్ ఎక్స ప్రస్ ఫలుక్‌నామా ఎక్స్‌ప్రెస్ , యశ్వంతపూర్ ఎక్ స్ప్రెస్ బి.బి.ఎస్, టిపిటీ, ఎకె స్ప్రెస్ కోసం స్టాపులు అవసరమని చరి ్చంచారు. జి.సిగడమ్ స్టేషన్లో బ్రహ్మపూర్ ఇంటర్సిటి ఎక్ స్ప్రెస్ ను అపడం పై చర్చ ,తిరుమల, గోదావరి ఎక్ స్ప్రెస్ లు విజయగరం, వరకూ పొడిగింపు, చీపురుపల్లి ,రాజాం, పాలకొండ , పలాస, ప్రతిపాదిత లైన్ స్టేటస్ ఆఫ్ డిపిఆర్, విశాఖపట్నం నుండి విజయగరం వరకు ప్రస్తుతం నడుపుతున్న డియం పాసింజరు ట్రైన్ సాలూరు వరకు, పొడిగింపుపై చర్చించారు. వందేభారత్ (విశాఖపట్నం-రాయపూర్) బొబ్బిలి కూడలిలో హాల్ట్ పాత టై వి ం ం గ్ పునరుద్ధరించాలని కోరారు. పాసింజర్ ట్రైన్ విజయగనరం నుండి రాయగడ వరకు ఉదయం 6 గ ం ట ల క ు వేయాలని కోరారు ఈ సమావేశం వాల్తేరు డివిజన్ అ ది కా ర ు ల ు పాల్గొన్నారు.

# విజయవాడ ధర్నా చౌక్‌లో ఏపిపిహెచ్‌సి వైద్యుల నిరసన

**విజయవాడ, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' :** వైద్య విద్య పిజి కోర్సుల్లో ఇన్సర్వీస్‌కోటా కుదింపుకు సంబంధించిన జీవో నెం.85ను వెంటనే రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సి)ల వైద్యులు డిమాండ్‌చేశారు. విజయవాడ అలంకార్‌సెంటర్‌లోని ధర్నాచౌక్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలో డాక్టర్లు మాట్లాడుతూ గత శనివారం ప్రభుత్వానికి తమ సంఘం లేఖ రాసిందని, జూలై 23న వైద య్యశాఖ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చామని, తరువాత సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌లకు తమ బాధను వెల్లడించామని తెలిపారు. ఇన్‌సర్వీస కోటాను కుదిస్తూ జిఓ 85ను ప్రభుత్వం జారీ చేసిందని, ఇప్పటివరకు తమకు ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రానందున ఆందోళన బాటపట్టామన్నారు.



# టిటిడీలో ప్రక్షాళన జరగాల్సిన సమయం ఆసన్నమైంది

## - మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రక్షాళన జరగాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తిరుపతి లడ్డు ప్రసాదంలో వినియోగించే ఆవు నెయ్యికి బదులు కలుషిత నూనెలతో లడ్డు ప్రసాదం గత వైసిపి పాలనలో టీడీడీ పాలక మండలి కాసులకు కక్కుర్తి పడి స్వామి వారి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన తీరును దేశవ్యాప్తంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ తిరుపతి లడ్డు ప్రసాదం కల్తీ ఘటనను నిరశిస్తూ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా వైకుంఠపురం శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధానంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మమాయాగం నిర్వహించారు. వైకుంఠం తిరుపతి దేవస్థానంలో జరిగిన పొరపాట్లను ప్రక్షాళన చేస్తూ ముందుకు వెళ్ళేందుకు మహాయాగం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంభం సాయిబాబు ఆలయ సహాయ కమీషనర్ అనుపమ, ఆలయ అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మహాయాగం అనంతరం ఆలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నూటికి నూరు శాతం గత టిడిపి పాలకులు దర్శనం టికెట్లు అమ్ముకోవడానికి చూపిన శ్రద్ధ లడ్డు ప్రసాదం తయారీలో చూపలేదు అన్నారు. గత టిటిడి ఛైర్మన్ మూడు లక్షల75వేల దర్శన టిక్కెట్లు అమ్ముకోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. దేవస్థానం నివేదికలు పరిశీలిస్తే కొన్ని అక్రమాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి విషయంలో భగవంతునిపై భక్తి విశ్వాసాలు నిజాయితీగా, పని చేసే వారిని నియమిస్తుంది అన్న భావనను వ్యక్తం చేశారు. ఏ మతమైనా ఆ మతానికి సంబంధించిన నమ్మకాలను అగౌరవపరచడం సరైన విధానం కాదన్నారు. అది ఎవరికి జరిగిన ఖచ్చితంగా ఖండించి తీరాల్సిందేనన్నారు. మహా యాగం ద్వారా దేవదేవుడైన తిరుమల తిరుపతి దేవస్థానంలో పొరపాట్లను ప్రక్షాళన చేసుకని ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెంట పలువురు జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీ పాత్రల స్పుర ద్రూపి స్థానం నరసింహారావు: సాయి లక్కరాజు

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** రంగస్థలంపై పాత్రల ద్వారా ప్రేక్షక జన హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరుచుకున్న స్థానం గారు స్త్రీ పాత్రల స్పుర ద్రూబి అని స్వరలయ వ్యవస్థాపక అధ్యక్షులు సాయి లక్కరాజ్ పేర్కొన్నారు. స్థానిక మారీసుపేటలోని స్వరలయ వేదిక కార్యాలయంలో సోమవారం పద్మశ్రీ స్థానం నరసింహారావు 122వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్కరాజు స్థానం వారికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కరాజు మాట్లాడుతూ రంగస్థల నాటకాలలో స్త్రీ పాత్రలు వేసేందుకు మహిళలు ముందుకు రాని నాటి పరిస్థితుల్లో, స్థానం



నరసింహారావు స్త్రీ పాత్రలను వేసి ఆ పాత్రలకు ప్రాణ ప్రతిష్ట చేవారని, సత్యభామ, చింతామణి, మధురవాణి, దేవదేవి వంటి పాత్రలను స్థానం వారు అత్యంత రమణీయంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. రంగస్థలం నటుడిగా పద్మశ్రీ అందుకున్న తొలి నటుడు స్థానం నరసింహారావు అని చెబుతూ ప్రేక్షక హృదయాలలో స్థానం వారి స్థానం సుస్థిరమన్నారు. తొలుత స్థానం వారి చిత్రపటం చెంత పువ్వు నుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొన్నపల్లి గోపాలకృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యేశ్వరరావు, హేమంత్‌కుమార్, రమేష్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధికి విరాళం

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** వరద బాధితులకు అనేక సంస్థలు తమ వంతుగా ముఖ్యమంత్రి సహాయనిధికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ తమ సేవా దృక్పదాన్ని చాటుకుంటున్నారు. ఈ క్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయానికి వెళ్ళి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తమ



వంతుగా రూ. 2.51లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎమ్ఎ బృందం డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ పవనిప్రియాంక, డాక్టర్ అనీల్‌కుమార్, డాక్టర్ కె. శ్యామ్‌సుందర్, వైశ్య ప్రముఖులు పెండేల వెంకట్రావు, తాత శ్రీనివాసరావు తదితరులున్నారు.

# స్వచ్ఛతాహి సేవ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి

## - డిప్యూటీ డిఎమ్‌హెచ్‌ఓ అన్నపూర్ణ

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరం సేవలను పారిశుద్ధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ అన్నపూర్ణ అన్నారు. స్థానిక కొత్తపేటలోని ఆయుష్మాన్ వైద్య కేంద్రంలో సోమవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలోని వైద్య నిపుణులు ఈ వైద్య శిఇరంలో ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరాన్ని డిప్యూటీ డిఎమ్‌హెచ్‌ఓ అన్నపూర్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం పట్టణ పరిశుభ్రతలో నిమగ్నమై ఉంటారని,



వారికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని ప్రభుత్వ లక్ష్యాన్ని అమలు రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి పాటిబండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన ఈనెల 17వ తేది నుండి ప్రారంభమైన స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలలో భాగంగా సమాజ ప్రయోజనకరమైన అనేక కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ సీనియర్ వైద్యులు సమక్షంలో మెరుగైన వైద్య సేవలను ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్, మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న, ఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ కె. హెలెన్ నిర్మల, బిజెపి నాయకులు కఠారి వాసుదేవనాయుడు, బీజేవైం జిల్లా అధ్యక్షులు మైలా హరికృష్ణ, యోగానంద కిషోర్, రేణుకదేవి, పాల్గొనగా వైద్య శిబిరంలో డాక్టర్ బి.సుస్మిత, డాక్టర్ బి.శ్రీకాంత్, డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.ఉమామహేశ్వరి, డాక్టర్ బి.సుస్మిత, డాక్టర్ పి.విజయకిరణ్, డాక్టర్ ఎం.శ్వేత, డాక్టర్ పి.అంకినీడు, డాక్టర్ మౌనికకుమార్, ఆరోగ్య విస్తరణాధికారి అందేబాల చంద్రమౌళి, తదితర సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

# చైల్డ్ పోర్నోగ్రఫీపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

## - సినీ దర్శకుడు దిలీప్‌రాజా

**తెనాలి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :** పిల్లలు అశ్లీల వీడియోలను చూడటం, డౌన్‌లోడ్ చేయడం నేరం కాదన్న తమిళనాడు హైకోర్టు ఉత్తర్వులను సుప్రీం కోర్టు తోసిపుచ్చడం పిల్లలున్న తల్లిదండ్రుల గుండెల మీదున్న కుంపటిని దించడమేనని సినీ దర్శకులు దిలీప్‌రాజా హర్షం వెలిబుచ్చారు. స్థానిక మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో దిలీప్‌రాజా మాట్లాడుతూ పోక్స్ చట్ట ప్రకారంగా పిల్లలు ఫోర్న్ వీడియోలు చూడటం, డౌన్‌లోడ్ చేయడం నేరమని దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు హర్షణీయం అన్నారు. చైన్నై హైకోర్టు ఇచ్చిన తీర్పుని సవాల్ చేస్తూ ఓ తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయాన్న ఆయన గుర్తు చేశారు. దీనిపై సుప్రీం తీర్పు భారతదేశ ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ పిల్లల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లేనని అందుకు గాను సుప్రీం ధర్మాసనానికి భారతీయుడిగా చేతులు జోడించి నమస్కరిస్తున్నానని ఆయన చెప్పారు. అంతే కాకుండా విచారణ సందర్భంగా చైల్డ్ పోర్నోగ్రఫీ పదంపై చట్టసవరణ చేయాలని సూచించడం గమనార్హమని దిలీప్‌రాజా పేర్కొన్నారు. కొందరి జీవితాలు ఫోర్న్ వీడియోలకు బానిసలై నందు వలన మానసికంగా విపరీతంగా ప్రవర్తించడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు.

# మన ఇల్లు..మన గౌరవం.. ఇది మంచి ప్రభుత్వం

**గుంటూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** జిల్లాలోని హౌసింగ్ లే అవుట్లలోను, స్వంత స్థలాల్లోనూ మంజూరు చేసిన ఇళ్ళల్లో ఆప్షన్ 1,2 విభాగాల్లో నిర్మిస్తున్న ఇళ్ళను వేగవంతగా పూర్తి చేయడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న మన ఇల్లు, మన గౌరవం కార్యక్రమాన్ని నిర్ధేశిత లక్ష్యాలను అధిగమించేలా సంబంధిత శాఖాధికారులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి కలెక్టర్ నాగలక్ష్మీ మన ఇల్లు మన గౌరవం, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలపై మున్సిపల్ కమీషనర్లు, ప్రత్యేకాధికారులు, ఎంపిడివో, తహసీల్దార్, హౌసింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్లలోనూ, సొంతింటి స్థలాల్లో ఆప్షన్ 1 కింద స్వయంగాను, అప్షన్ 2 కింద ప్రభుత్వం నుంచి నిర్మాణ సామాగ్రి తీస్కొని లబ్దిదార్లు ఇల్లు నిరి ్మంచుకుంటున్నారన్నారు .జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన మొదటి ఫేజ్‌లో మంజూరు చేసిన ఇళ్ళల్లో దాదాపు 28,730ఇళ్ళు ఆప్షన్ 1,2లలో లబ్దిదారులునిర్మించుకుంటున్నారని, వీటిలో ఇప్పటివరకు 11,00మాత్రమే పూర్తయ్యాయన్నారు. సెప్టెంబర్ 24,25తేదీల్లో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు, తహసీల్దార్లు, హౌసింగ్ అధికారులు, ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి అధికారులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలన్నారు. సెపె ్టంబర్ 26వ తేదిన



గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో స్పెషల్ ఆఫీసర్లు సంబంధిత శాఖల అధికారులు ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై సమావేశం నిర్వహించాలన్నారు. సెప్టెంబర్ 28వ తేదిన లే అవుట్ లో మంజూరు చేసిన అప్షన్ 1,2 లబ్దిదారులతో ఉదయం 10.00గంటలకు, సొంత స్థలాల్లో మంజూరు చేసిన ఆప్షన్ 1,2 లబ్దిదారులతో సాయంత్రం 3.00గంటలకు సదస్సులు నిర్వహించి వేగవంతంగా ఇళ్ళు పూర్తి చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. సదసు ్స నిర్వహణకు ముందుగానే లే అవుట్ వారీగా ఇళ్ళ నిర్మాణాలకు అవసరమైన సామాగ్రి, విద్యుత్, నీటి సౌకర్యం, లబ్దిదారులకు బిల్లుల మంజూరు తదితర అంశాలపై ఉన్న సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మొదటి ఫేజ్‌లో మంజూరు చేసిన ఇళ్ళను మారి ్చ 2025నాటికి ఖచ్చితంగా పూర్తిచేసుకోవాలని ,నిర్దేశిత సమయం దాటినతర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప ్పటికీ ఆర్థిక సాయం అందించడం కుదరదని లబ్దిదారులకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో నిర్దేశించిన ప్రకారం ప్రతిఇంటికి వెళ్ళి ప్రభుత్వం 100రోజుల పాలనలో అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు కరపత్రాలను పంపిణీచేసి, స్టిక్కర్లను అతికించాలన్నారు. స్వర్ణంధ్రా 2047 విజన్ డాకూ ్యమెంట్ క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, తదితర అన్నివర్గాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పిడి వేణుగోపాల్, సీపిఓ శేషశ్రీ, జిల్లా ఉపాధి అధికారి రఘు, జిల్లా పరిశ్రమలశాఖ ఉప సంచాలకులు సుధాకర్ పాల్గొన్నారు.

# గోడదూకి పారిపోయిన 65మంది గురుకుల పాఠశాల విద్యార్థులు

-పోలీసులు, స్థానికుల సహకారంతో పట్టుకున్న వైనం
-ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల వేదింపులే ప్రధాన కారణం అన్న విద్యార్థులు
-పాఠశాల సిబ్బందిని అంతా మారుస్దాం అన్న డిసివో పద్మజ
-విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించిన డీఎస్పీ, రెవిన్యూ అధికారులు

యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద, మధ్య తరగతి పిల్లలు, ప్రతిభావంతులైన నిరుపేద పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటులు వేసే దిశగా వారి భవిష్యత్తు తీర్చి దిద్దేందుకు ప్రభుత్వాలు ఉచితంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయటం జరిగింది. ఇందులో చేరే వారు అధికంగా నిరుపేద వారే. అయితే జిల్లా పరిసర ప్రాంతాల నుండి వచ్చే చిన్నారులు అయిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇక్కడే ఉండి విద్యనభ్యసించ వచ్చు. అయితే ప్రభుత్వం వీరికి తల ఒక్కకింటికి రోజుకు 40రూపాయల వరకు ఖర్చు చేస్తుంది. వీటిని సంబంధిత ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో వీరి బాగోగులు చూస్తుంటారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో గత సంవత్సరం నూతనంగా ప్రారంభించిన అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సుమారు 480మంది వరకు చిన్నారులు విద్యనభ్యసించుతున్నారు. అయితే కొంత కాలంగా విద్యార్థులు ప్రిన్సిపాల్ మరియు సంబంధిత ఉపాధ్యాయులు వేదింపులకు గురిచేస్తున్నారని, వీరు పాఠశాలలోని పదవ తరగతి చదివే ఎసెక్షన్ 34మంది, బి



గురుకుల పాఠశాల నుండి పారిపోయి కొండదిగి వస్తున్న బాలురను పట్టుకున్న పోలీసులు

సెక్షన్ 33మంది మూకుమ్మడిగా పాఠశాల ప్రహరీ గోడను సోమవారం ఉదయం దూకి సమీపం కొండలపైకి పారిపోయారు. ఇది గమనించిన మిగిలిన ఉపాధ్యాయులు వారిని వెంబడించి అందులో మిగిలిన విద్యార్థుల సహకారంతో 30మంది వరకు పట్టుకొని వారిని కొట్టుకుంటూ పాఠశాలకు తీసుకుపోయారు. ఇది చూసిన మిగిలిన విద్యార్థులు కొండ దిగకుండా సుమారు మూడు కొండలు ఎక్కుతూ వారికి అందకుండా జాతీయ రహదారి ప్రత్తిపాడు మండలం తమ్మలపాలెం గ్రామ సమీపంలో దిగివస్తున్న వారిని పోలీసుల గాలింపులో తారసపడగా వారిని అందరిని అదుపులోకి తీసుకున్నారు. వారికి స్థానిక ఎస్సై బాలకృష్ణ, రూరల్ సిఐ సుబ్బనాయుడు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. సమస్యలు పరిష్కరించితే మాకు ఇబ్బంది లేదని వారు చెప్పటం జరిగింది. తదుపరి సంఘటన ప్రాంతానికి డివిజనల్ డీఎస్పీ కె నాగేశ్వరరావు విచ్చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెల్సుకున్నారు. ఇందులో ప్రధానంగా విద్యార్థులు వివరిస్తూ పాఠశాలలో ఉన్న నలభైవరకు బాత్‌రూములను నిత్యం కడిగిస్తున్నారని, భోజనం సరిపడా మరియు సరిగా లేని విధంగా అందజేయటం, ఏదో ఒక కారణం చూపి పిల్లలకు ఫైన్ కట్టించటం, ఉచితంగా సీటు ఇవ్వవల్సి నా విద్యార్థుల నుండి 4వేల నుండి 12వేల వరకు వసూలు చేయటం జరిగిందన్నారు. అంతే కాకుండా పేరెంట్స్‌ను సరిగా కలవనియ్యడని, వారు తెచ్చిన అల్పాహారాన్ని కొంత వారు



పాఠశాలలో అందరి విద్యార్థులతో సమావేశ మై వివరాలు అడుగుతున్న కె నాగేశ్వరరావు

తీసుకుంటారని, మిగిలినది మాకు ఇస్తారని, ఇంటికి తీసుకు పోతామని అడిగితే వారు వచ్చేటప్పుడు ఒక కుర్చీ కొనుగోలు చేసి తీసుకు వస్తే పంపుతామని డిమాండ్ చేస్తాడని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పాన్‌పరాగ్‌లు, గుట్కాలు, మధ్యం సేవించటం జరుగుతుందని, వీటన్నింటిని విద్యార్థులపై నెపం నెట్టడం జరుగుతుందని, అర్ధరాత్రి సమయాలలో గోడదూకి పోతున్నారని, నెపం నెట్టారని, పాఠశాలలోగాని బయటగాని జరిగే స్కూల్ గేమ్స్‌కు పంపించటం గాని అడిపించటం గాని చేయరన్నారు. అంతేకాకుండా ఎవరన్న వచ్చినప్పుడు వారికి ఏమి చెప్పావు అని చితకబాదటం పరిపాటిగా మారిపోయిందని, ప్రిన్సిపాల్ దగ్గరనుండి ఉపాధ్యాయులు నిత్యం చితకబాదటం ఎక్కువగా జరుగుతుందన్నారు. వీటన్నింటిని పరిష్కరిస్తామని ఇక నుండి ఇటువంటి కార్యక్రమాలు చేయకూడదని, మంచిగా విద్యనభ్య సించాలని విద్యార్థులకు డీఎస్పీ హామీ కోరారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్‌ను వివరాలు అడుగుతుంటే మాత్రం ఇటు అధికారులకు గాని, పాత్రికేయులకు గాని అయన సమాధానం సరిగా లేకపోవటం అయన సరిగా చెప్పకపోవటంతో ఇటు పాత్రికేయులు, డీఎస్పీ కె నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తపరిచారు. విద్యార్థుల చెప్పేవిధానం బట్టి మీపై కేసులు నమోదు చేయవల్సి ఉంటుందని హెచ్చరించారు. అయన వివరిస్తూ సంబందిత విషయాలను అయా ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్ మరియు కమిటీ దృష్టికి తీసుకుపోవటం జరుగుతుందనాన్నరు. ప్రతి వారం స్థానిక ఎస్సై పాఠశాలను సందర్శించటం జరుగుతుందని, సమస్యలు ఉంటే అయన దృష్టికి తీసుకురావాలని అన్నారు. తహశీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో వై హనుమారెడ్డి, మండల ప్రత్యేకాధికారి సుబ్రమణ్యం సిబ్బందితో కలసి పూర్తివివరాలను సేకరించి నివేదికలు పంపుటకు సిద్దంచేస్తున్నారు.

**పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులను వెంటనే మారుస్దాం డిసివో పద్మజ :** ప్రతి మాసం పాఠశాల పరిశీలనకు వస్తుంటామని, విద్యార్థులను సమస్యలపై చెప్పమని అడిగినా చెప్పలేదని, ఇప్పుడు వీరు ఇంతమంది గోడ దూకి పోయారంటే ఇక్కడ ఏమి జరిగిందో అర్థమవుతుందని, వెంటనే పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అద్యాపకేతర సిబ్బందిని వేరే పాఠశాలకు పంపి, అక్కడి నుండి వారిని రప్పించటం జరుగుతుందన్నారు.

**సమస్యలపై వార్త కథనం :** పాఠశాలలో


'గురుకుల' విద్యార్థుల కడగండ్లుః!
..పాడైన కూరగాయలతోనే భోజనం!
...పాడు, డిసెంబర్ 14, ప్రభాతవార్త : గత కొన్ని సంవత్సరాలుగా ఆద్దెగదులలో మగ్గుతు...
...రులను స్థానిక మంత్రి వర్యులు విడదల రజని చొరవతో త్వరగా నూతన భవనాల...

గత సంవత్సరం డిసెంబరు మాసంలో ప్రచురించిన కథనం

విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు వారి సమస్యలపై వార్త పత్రికలో గత సంవత్సం 2023 డిసెంబర్ 14వ తారీకున "గురుకుల" విద్యార్థుల కడగండ్లు. .ప్రచురించటం జరిగింది. దీనిపై అప్పుడు అధికారులు నిమ్మకు నీరెత్తిన విధంగా ఉన్నారేగాని సరిఅయిన పరిష్కారం చూపకుండా గాలికి వదిలేసారని, స్థానిక విద్యార్థులే అంటున్నారు.

# స్వర్ణాంధ్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన మునిసిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు

**చిలకలూరిపేట, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** పట్టణంలోని 7వ వార్డు సచివాలయంలో 10,11 వార్డుల పరిధిలో సోమవారం స్వర్ణాంధ్ర 2047 పోస్టర్‌ను మున్సిపల్ కమీషనర్ పతి శ్రీహరిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజన్ స్వర్ణాంధ్ర 2047లో ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ, ప్రతి వార్డునుండి వారి సలహాలు, సూచనలు సేకరించాలని ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్ధేశించిందని వివరించారు. ప్రజలు వారి అభిప్రాయాలను మొబైల్ ద్వారా కాని,



పోస్టర్‌మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా కాని తెలియచేయవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి పి జ్యోతి, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, వార్డుల కన్వీనర్లు షేక్ అబ్దుల్ మజీద్, బెజ్జం రవి, వార్డు నాయకులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు ఆరోపణలు నిజాలా, నిందలా నిగ్గు తేల్చాల్సింది కేంద్ర ప్రభుత్వమే : కాంగ్రెస్ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ

**చిలకలూరిపేట, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి విశ్వఖ్యాతి గాంచిన తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీనూనెలు, నిషిద్ధ పదార్థాలు వినియోగించారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై చేసిన ఆరోపణలు నిజాలా, నిందలా నిగ్గు తేల్చాల్సిన భాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు. ఈ సమస్య రాష్ట్రానికో, ఒక దేశానికో కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలలో ఉన్న స్వామివారి భక్తుల మనోభావాలను దెబ్బతీసాయని, అందుకు కారణమైనవారు ఎవరైనా, ఎంతటి గొప్పవారైనా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంమీద సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జితో కానీ, సిబిఐతో గానీ విచారణ చేయించి నిజా,నిజాలు నిగ్గుతేల్చి గాయపడిన కోట్లాదిమంది భక్తుల మనసులకు ఊరట కల్పించాలని ఆయన కోరారు.

# జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దీక్షకు మద్దతుగా ప్రత్యేక పూజలు

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ ప్రసాదానికి సంబంధించి డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ చేపట్టిన 11 రోజుల దీక్షకు మద్దతును జనసేన నాయకులు తెలియజేశారు. నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను సోమవారం నిర్వహించారు. పవన్‌కళ్యాణ్ దీక్షకు మద్దతుగా ఆలయ పూజారులతో ఆలయాన్ని శుభ్రం చేశారు. హిందువుల



మనోభావాలను గత ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. లడ్డూ ప్రసాదాలలో నాణ్యమైన ఆవు నెయ్యి వాడకుండా జంతు కొవ్వుతో తయారైన నెయ్యిని వాడటం శోచనీయమని ఈ సందర్భంగా నాయకులు బొర్రా వెంకట అప్పారావు అన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటాం : మండల తెదేపా అధ్యక్షుడు

**యడ్లపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సహాయ సహకారాలతో విద్యార్థులకు ఎటువంటి కష్టం కలుగ కుండా ఇక నుండి మంచి అహారం, వసతి కల్పించటం జరుగుతుందని, ఇక నుండి భయపడవల్సిన అవసరం లేకుండా ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే తనకు కాల్‌చేస్తే వెంటనే పదినిమిషాలలో మీదగ్గర ఉంటానని పాఠశాల విద్యార్థులకు మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు భరోసా కల్పించారు. ఇంత మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో అధ్యాపకులు, ఉన్నత స్థాయి అధికారులు నిర్లక్ష్యం చూపటం బాదకలిగించిందని, ఇది మరలా జరుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, త్వరలోనే మానాయకుడు పర్యటించి సమస్యలను ఒక గాడిలోకి తీసుకురావటం జరుగుతుందని, ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడకుండా విద్యార్థులను మంచి నడవడికకు అలవాటు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని అన్నారు. విద్యార్థులకు ఎంత కష్టం కలిగితే గాని మూడు పెద్దకొండలు ఎక్కటం జరిగిందని, అక్కడ ఏమైనా జరిగితే ఎవరు విద్యార్థుల తల్లిద ండ్రులకు సమాదానం చెపుతారని ప్రశ్నించారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నామని తెలిపారు.

# మండలంలోని ఈవూరివారిపాలెం, దండమూడి గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం

**చిలకలూరిపేట, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** మండలంలోని ఈవూరివారిపాలెం, దండమూడి గ్రామాలలో సోమవారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి 100 రోజల పాలనలో ప్రభుత్వం నిర్వహించిన



సంక్షేమపథకాలు ముద్రించిన కరపత్రాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ కే శ్రీనివాసరావు, యూనిట్ ఇన్‌చార్జి నాగభైరు ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల పద్మావతి, కనపర్తి సుబ్బారావు, గ్రామ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కనపర్రు నైస్ పాఠశాల విద్యార్థుల సౌకర్యాలకు రూ50వేలు ఆర్థిక సహయం అందించిన ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

**నాదెండ్ల, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి ఇన్నర్‌వీల్ క్లబ్ పాటుపడుతుందని చిలకలూరిపేట ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షులు గట్టు సరోజని తెలిపారు. సోమవారం మండలంలోని కనపర్రు నైస్ పాఠశాలలో



విద్యార్థుల సౌకర్యాలకోసం రూ50వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. పాఠశాలలో చదువుతున్న 200మంది విద్యార్థులకు అల్పాహారం, మద్యాహ్నం, రాత్రి భోజనాలను క్లబ్ సభ్యులు ఏర్పాటు చేశారు. పాఠశాలలో ఆహర పదార్ధాలను నిల్వ ఉంచుకోవడానికి రిఫ్రిజిరేటర్‌ను బహుకరించారు. క్లబ్ మాజీ అధ్యక్షురాలు నార్నె విజయలక్ష్మి భర్త నార్నె వీరయ్యచౌదరి వర్ధంతి సందర్భంగా ఈ ఆర్థిక సహయాన్ని ఆమె అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరక్టర్లు నార్నె జయలక్ష్మి, దండా రమాదేవి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

24-9pg10.qxd:24-9pg10.qxd 01/01/01 8:29 AM Page 1



# అందనంత ఎత్తులో భారత్



## వరల్డ్ టెస్టు టేబుల్లో టాప్ ప్లేస్

### 71.67 పాయింట్ల పర్సంటేజీతో నంబర్ వన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి)-2025 పాయింట్ల పట్టికలో భారత్ ఎవరికీ అందనంత ఎత్తుకు చేరింది. తాజాగా బాంగ్లదేశ్‌పై విజయంతో పాయింట్ శాతంలో టీమిండియా అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ప్రస్తుతం భారత్ 71.67 పాయింట్ల పర్సంటేజీతో నెంబర్ వన్ స్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా 62.50 పర్సంటేజ్‌తో రెండో ప్లేస్‌లో కొనసాగుతోంది. దీంతో తొలి రెండో స్థానాల్లో ఉన్న భారత్-ఆస్ట్రేలియా మధ్య దాదాపు 10 పర్సంటేజ్ తేడా ఉంది. ఈ లెక్కన ఆస్ట్రేలియా కంటే భారత్ చాలా దూరంలోఉంది. ఇక తాజామ్యాచ్‌లో ఘోర ఓటమి మూటగట్టుకున్న బంగ్లాదేశ్ 39.29 పాయింట్ల పర్సంటేజ్ 6వ స్థానంలో ఉంది. 2023-25 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో టీమిండియా ఇప్పటి వరకూ 10 మ్యాచ్‌లు ఆడగా, అందులో 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. మరో రెండు మ్యాచ్‌లు ఓడిపోగా, ఒక మ్యాచ్ డ్రా చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు నమోదు చేయగా, 3 మ్యాచ్‌ల్లో ఓడి, 1 మ్యాచ్ డ్రా చేసుకుంది. ఇక న్యూజిలాండ్ 50 పాయింట్ శాతంతో మూడో ప్లేస్‌లో ఉంది. అలాగే వరుసగా శ్రీలంక 42.86 పాయింట్ పర్సంటేజ్, ఇంగ్లాండ్ 42.19 పర్సంటేజ్, బంగ్లాదేశ్ 39.29 పర్సంటేజ్, దక్షిణాఫ్రికా 38.89 పాయింట్ల పర్సంటేజ్‌తో ఉన్నాయి.

ఇక ప్రస్తుత సిరీస్‌లో బంగ్లాదేశ్‌తో భారతన మరో టెస్టు మ్యాచ్‌ను ఆడాల్సి ఉంది. దీని తర్వాత న్యూజిలాండ్‌జట్టు భారత్ పర్యటనకురానుంది. ఈ పర్యట నలో కివీస్‌తో టీమిండియా స్వదేశంలోనే మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత బోర్డర్ గవస్కర్ ట్రోఫీలో విదేశీ గడ్డపై టీమిండియా 5 మ్యాచ్‌లు ఆడనుంది. ఇలా 2025 జనవరి వరకూ టీమిండియా వరుసగా టెస్టు మ్యాచ్‌లుఆడనుంది. డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో టాప్-2గా నిలిచిన రెండు జట్ల మధ్య వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు జరగనుంది.



## తొలి టెస్టులో శ్రీలంక విజయం

### న్యూజిలాండ్ 63 పరుగుల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** తొలి టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను శ్రీలంక చిత్తుగా ఓడించింది. గాలే వేదికగా చివరి రోజు న్యూజిలాండ్ గెలవాలంటే 68 పరుగులు అవసరం కాగా, శ్రీలంక గెలుపునకు కేవలం 2 వికెట్లు మాత్రమే కావాల్సి ఉంది. ఈ దశలో ఐదో రోజు ఆటను ప్రారంభించిన న్యూజిలాండ్ ఓవర్ నైట్ స్కోర్ 8 వికెట్ల నష్టానికి 207 పరుగులకు మరో 4 పరుగులు మాత్రమే జోడించి మిగిలిన రెండు వికెట్లు కోల్పోయింది. ఆఖరి రోజు తొలి నాలుగు ఓవర్లలో న్యూజిలాండ్ చేతులెత్తేయడం నిరాశ కలిగించింది. ఓవర్ నైట్ బ్యాటర్ రచిన్ రవీంద్ర 91 పరుగులో పోరాడతాడని అందరూ అనుకున్నా అది జరగ లేదు. అతను ఓవర్ నైట్ స్కోరుకు మరో ఒకే పరుగు జోడించి 9వ వికెట్‌గా వెనుదిరిగాడు. ప్రభాత జయసూర్య రచిన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. చివరి వికెట్ విలియమ్ ఓరూర్క్‌ను కూడా జయసూర్యనే క్లీన్ బౌల్డ్ చేశాడు. 344 పరుగుల లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 211 పరుగుల వద్ద ముగిసింది. జయసూర్య 5 వికెట్లు తీసి న్యూజిలాండ్ పతనాన్ని శాసించాడు. రమేశ్ మెండిస్ 3 వికెట్లు, అశిత ఫెర్నాండో, ధనంజయ డిసిల్వ తలో వికెట్ పడగొట్టారు న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో రచిన్‌తో పాటు, టామ్ లాథమ్ 28 పరుగులు, కేన్ విలియమ్సన్ 30 పరుగులు, టామ్ బ్లండెల్ 30 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అంతకు ముందు శ్రీలంక సెకెండ్ ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌట్ అయింది. కరుణ రత్నే 83 పరుగులు, చండీమల్ 61 పరుగులు, ఏంజెలో మాథ్యూస్ 50 పరుగులు చేసి అర్థ సెంచరీతో రాణించారు. అజాజ్ పటేల్ 6 వికెట్లు తీసి లంక ఇన్నింగ్స్‌ను దెబ్బ కొట్టాడు. విలియమ్ ఓరూర్కి 3 వికెట్లు, సాంట్నర్ ఒక వికెట్ పడగొట్టారు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో టామ్ లాథమ్ 70 పరుగులు, కేన్ విలియమ్సన్ 55 పరుగులు, డారిల్ మిచెల్ 57 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించారు. ఫలితంగా ఆ జట్టు 340 పరుగులకు ఆలౌట్ అయింది.. గ్లెన్ ఫిలిప్స్ 49 పరుగులతో నాటౌట్‌గా, రచిన్ రవీంద్ర 39 పరుగులు, టామ్ బ్లండెల్ 25 పరులుగు చేసి ఓ మోస్తరు స్కోర్లు చేశారు. లంక బౌలర్లలో జయసూర్య 4 వికెట్లు, రమేశ్ మెండిస్ 3 వికెట్లు, దనంజయ 2 వికెట్లు పడగొట్టారు. కాగా ఈ మ్యాచ్ తొలుత బ్యాటింగ్ చేసిన లంక తొలి ఇన్నింగ్స్‌లో 305 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కమిందు మెండిస్ 114 పరుగలతో సెంచరీ, కుసాల్ మెండిస్ 50 పరుగులతో అర్థ సెంచరీ చేసి లంకకు గౌరవ ప్రదమైన స్కోర్ అందించారు.

## పరువు నిలుపుకొన్న దక్షిణాఫ్రికా

### అఫ్ఘాన్‌పై 7 వికెట్ల తేడాతో విజయం

**న్యూఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆఫ్ఘనిస్థాన్ చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి ఎట్టకేలకు దక్షిణాఫ్రికా తప్పించుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-2 తేడాతో కోల్పోయింది. షార్జా వేదికగా జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. తద్వారా ఆఫ్ఘన్ల చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి తప్పించుకుని పరువు నిలుపుకొంది. రెండో వన్డేలో సెంచరీ హీరో ఈ మ్యాచ్‌లో కూడా రాణించినప్పటికీ, అఫ్ఘాన్‌కు పరాజయం తప్పలేదు. తొలుత బౌలర్లు, ఆ తర్వాత మార్క్రమ్ నిలకడగా ఆడి దక్షిణాఫ్రికాకు ఎట్టకేలకు విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ 34 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌట్ అయింది. రహ్మానుల్లా గుర్బాజ్ మరో మంచి ఇన్నింగ్స్‌తో 89 పరుగులు చేసి ఆఫ్ఘనిస్థాన్‌కు చెప్పుకోదగ్గ స్కోరు అదించాడు. గురార్బజ్ మినహా ఆఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఏ ఒక్కరూ రాణించ లేదు. అల్లా ఘజన్‌ఫర్ 31 పరుగులు, షాహిది 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగిడి, నకాబా పీటర్, ఫ్లెహుక్వాయో తలో 3 వికెట్లు పడగొట్టగా, ఫోర్టుయిన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 33 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.



## పోలిష్ ఇంటర్నేషనల్ టైటిల్ సాధించిన అన్మోల్ ఖర్బ్

**న్యూఢిల్లీ:** భారత్ బ్యాడ్మింటన్ యువ సంచలన అమ్మాయి అన్మోల్ ఖర్బ్ మరోసారి సత్తా చాటింది. కొద్ది రోజుల క్రితమే బెల్జియం ఇంటర్నేషనల్‌ను గెలుచుకున్న ఈ 17 ఏండ్ల అమ్మాయి తాజాగా నేడు పోలండ్‌లోని లుబ్లిన్ వేదికగా ముగిన పోలిష్ ఇంటర్నేషనల్-2024 మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్లో అన్మోల్ 21-12, 21-8తో స్విట్జర్లాండ్‌కు చెందిన మిలెనాను ఓడించి వరుసగా రెండో టైటిల్‌ను నెగ్గింది.

## ఇంగ్లండ్‌పై ఆసిస్ హిస్టారికల్ విక్టరీ

### వన్డేల్లో వరుసగా 14వ విజయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. లీడ్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 44.3 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేజింగ్‌లో ఇంగ్లండ్ జట్టు 40.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఫిల్ సాల్ట్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. తొలుత ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్‌కు 46 పరుగులు జోడించారు. హెడ్ 29 పరుగులు చేసి ఔటైన తర్వాత మంచి ఫామ్‌లో ఉన్న కెప్టెన్ మిచెల్ మార్ష్ బ్యాటింగ్‌కు దిగాడు. 59 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. కాగా స్టీవ్ స్మిత్ 4 పరుగులు, మార్నస్ లాబుషాగ్నే 19 పరులతో నిరాశపరిచారు. ఒకానొక సమయంలో 155 పరుగుల స్కోరు వద్ద కంగారూ జట్టులోని ఐదుగురు కీలక బ్యాట్స్‌మెన్లు పెవిలియన్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో అతని బ్యాట్ నుండి 8 ఫోర్లు, 3 సిక్సర్లు వచ్చిన తదుపరి ఓలీ స్టోన్ చేతిలో ఔటయ్యాడు. ఇక ఆరోన్ హార్డీ 23 పరుగులు అందించాడు. పూర్తి ఓవర్లు ఆడడంలో ఆస్ట్రేలియా విఫలమై 44.4 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్‌అయింది. ఇంగ్లండ్ తరపున బ్రేడన్ క్రాస్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. రిప్లై ఇన్నింగ్స్‌లో ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్స్ పేలవ ప్రదర్శన కనపరిచారు. ఆతిధ్య జట్టులోని ఏ బ్యాట్స్‌మెన్ కూడా 50 పరుగుల మార్క్‌ను దాటలేకపోయాడు. ఇంగ్లండ్ జట్టు ఆరంభంలోనే



దారుణంగా విఫలమైంది. ఫిల్ సాల్ట్ 12 పరుగులు, బెన్ డకెట్ 32 పరుగులు, హ్యారీ బ్రూక్ 4 పరుగులతో చెత్త ప్రదర్శన చేయగా, విల్ జాక్సెన్, లియామ్ లివింగ్‌స్టోన్‌లు అసలు ఒక్క పరుగు కూడా చేయకుండా వెనుదిరగడంతో స్కోరు 65 వద్ద పెవిలియన్‌కు చేరుకున్నారు. ఇక్కడి నుండే ఆస్ట్రేలియా విజయం దాదాపు ఖాయమైంది. ఇంగ్లండ్ తరపున వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ జేవీ స్మిత్ 49 అత్యధిక పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ బౌలింగ్ ధాటికి ఇంగ్లండ్ జట్టు మొత్తం 40.2 ఓవర్లలో 202 పరుగులకే కుప్పకూలడంతో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో సులువుగా గెలిచింది. స్టార్క్ 3 వికెట్లు తీయడంలో సఫలమయ్యాడు. కాగా వన్డేల్లో అక్టోబరు, 2023 నుండి ఇప్పటి వరకూ ఆస్ట్రేలియాకు ఇది వరుసగా 14వ విజయం కావడం గమనార్హం. వన్డే క్రికెట్‌న చరిత్రలో వరుసగా అత్యధిక మ్యాచ్‌ల్లో గెలిచిన ఆస్ట్రేలియా రెండో స్థానానికి చేరుకుంది.

## పెట్టుబడులకు కేంద్రంగా భారత్: పీయూష్ గోయల్

**ముంబై, సెప్టెంబర్ 23:** వికసిత భారత్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తూ ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను ఏర్పరచుకుంటోంది. ఈ తరుణంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సిడ్నీలో పారిశ్రామిక ప్రముఖులు అండ్ ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. ఇందులో భారత్, ఆస్ట్రేలియా మధ్య పెరుగుతున్న ఆర్థిక సంబంధాలను గురించి ప్రస్తావించారు. భారత్, ఆస్ట్రేలియా భాగస్వామ్య ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ, ఇరు పక్షాల మధ్య సహకారం,




భవిష్యత్ అవకాశాల గురించి చర్చించడం ఆనందంగా ఉందని గోయల్ అన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సంబంధలను బలోపేతం చేయడానికి కొత్త మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు. గోయల్ తన పర్యటనలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని ప్రముఖ డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సిఇఒ 'రాబిన్ ఖుదా'తో కూడా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇండియాలో డిజిటలైజేషన్ వృద్ధి గురించి మాత్రమే కాకుండా భారత్-ఆస్ట్రేలియా మధ్య డేటా మౌలిక సదుపాయాల రంగంఒ సహకారం కోసం గణనీయమైన సంభావ్యత గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను కూడా తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. భారత్ డిజిటలైజేషన్‌లో వేగంగా పురోగమిస్తోంది. కాబట్టి డేటా సెంటర్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్, టెక్నాలజీతో నడిచే మౌలిక సదుపాయాల వంటి వాటి పెట్టుబడులకు దేశం కేంద్రంగా మారింది. ఇండియా గ్లోబల్ డిజిటల్ హబ్‌గా మారాలంటే, టెక్ రంగంలో జాయింట్ వెంచర్లు, భాగస్వామ్యాల సంభావ్యత చాలా అవసరమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## నిమిషాల్లోనే మన్బా ఫైనాన్స్ సబ్‌స్క్రిప్షన్ పూర్తి

**ముంబై, సెప్టెంబర్ 23:** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ మన్బా ఫైనాన్స్ ఐపిఒ క్షణాల్లో పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సోమవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా, కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. కంపెనీ విక్రయానికి ఉంచింది. ధరల శ్రేణిని రూ.114-120గా నిర్ణయించింది. కనీసం 125 ఈక్విటీ షేర్లకు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా వచ్చిన మొత్తాలను కంపెనీ భవిష్యత్ మూలధన అవసరాలకు వినియోగించనుంది. మన్బా ఫైనాన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగానే ఎన్ఐఐ కోటా నుంచి మంచి డిమాండ్ అందుకుంది. రిటైల్ పోర్షన్ కూడా క్షణాల్లో పూర్తయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు ఎన్ఐఐ కోటా 20 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, రిటైల్ పోర్షన్ 13.41 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది.



క్యూఐబీ కోటా 1.16 రెట్లు బిడ్లు అందుకుంది. 25వ తేదీ వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉండనుంది. దీంతో మరిన్ని బిడ్లు దాఖలయ్యే అవకాశం ఉంది. మన్బా సహా ఈ వారం మొత్తం 11 సంస్థలు ఐపిఒకు రానుండగా, 14 సంస్థలు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కానున్నాయి. ఐపిఒకు వస్తున్న వాటిలో రెండు మెయిన్ బోర్డు, మిగిలినవి ఎస్ఎంఇ సెగ్మెంట్‌కు చెందినవి ఉన్నాయి. ఐపిఒలో భాగంగా రూ.151 కోట్లు సమీకరించేందుకు 1.26 కోట్ల షేర్లను



## ప్రియారిటీ రంగాలకు బ్యాంకులు రుణాలివ్వాలి: ఆర్థికవేత్తలు

**ముంబై, సెప్టెంబరు 23:** దేశీయంగా బ్యాంకులు అవసరమైన, ప్రయారిటీ రంగాలకు రుణాలు ఇవ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకి చెందిన ఆర్థికవేత్తలు సూచించారు. దీనివల్ల బ్యాంకుల ఆస్తుల నాణ్యత మెరుగుపడేందుకు సహాయపడుతుందని స్పష్టం చేశారు. 2006, మార్చి నుంచి 2023 మార్చి మధ్య బ్యాంకుల డేటాను అధ్యయనం చేసిన తర్వాత ఈ విషయం స్పష్టమైందని, ముఖ్యంగా స్థూల నిరర్థక ఆస్తుల (ఎన్‌పిఎ) ఆధారంగానే బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా ఉందని ఆర్థికవేత్తలు వివరించారు. బ్యాంకుల మొత్తంరుణ పోర్ట్‌ఫోలియోలో ప్రయారిటీ రంగాల రుణ వాటా ఆస్తుల నాణ్యతపై ఆధారపడి ఉంటుందని గుర్తించినట్లు ఆర్‌బిఐఆర్థిక, విధాన పరిశోధనా విభాగానికి చెందిన శాంభవి ధింగ్రా, అర్పితా అగర్వాల్, స్నేహాల్ హెర్వాడ్కర్ ముగ్గురూ ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చారిత్రాత్మకంగా ప్రాధాన్యేతర రంగాల కంటే ప్రాధాన్యత రంగాలు ఎక్కువ ఎన్‌పిఎలను కలిగి ఉన్నాయి. అయితే 2015 తర్వాత అసెట్ క్వాలిటీ రివ్యూ తర్వాత ట్రెండ్ రివర్స్ అయ్యిందని అధ్యయనం స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా కొనసాగేందుకు ప్రాధాన్యత రంగాలకు రుణాలివ్వడం ముఖ్యమని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు.

## 16వ సారి డిఫెన్స్ స్టాక్ డివిడెండ్..

**ముంబై, సెప్టెంబర్ 23:** స్టాక్‌మార్కెట్లో దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు ఎల్లప్పుడూ డివిడెండ్‌ఆఫర్ చేసే కంపెనీల కోసం వెతుకుతూ ఉంటాయి. క్రమం తప్పకుండా రాబడులు అందించే కంపెనీలకు మార్కెట్లలో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటూనే ఉంటుంది. అలాగే ఇటీవలి కాలంలో డిఫెన్స్ కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్న వేళ ఒక కంపెనీ మాత్రం మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించిన డిఫెన్స్ కంపెనీల్లో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఒకటిగా దూసుకుపోతోంది. కంపెనీ తన పెట్టుబడిదారులకు డివిడెంట్ అందించడంలో పెద్ద రికార్డును కలిగి ఉంది. అయితే ఇప్పుడు కూడా కంపెనీఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇవ్వబోతోందని ప్రకటించడంతో చాలామంది పెట్టుబడిదారులు తమదృష్టిసారిస్తున్నారు. ఈక్రమంలో కంపెనీ దాదాపు 16వ సారి తన ఇన్వెస్టర్లకు డివిడెండ్ అందిస్తోంది. ఈ క్రమంలో ఒక్కో షేరుపై రూ.2.25 డివిడెండ్ ఇవ్వబోతున్నట్లు స్టాక్ మార్కెట్లకు అందించిన సమావేశంలో వెల్లడించింది.





## ఉల్లి బఫర్ స్టాక్ విడుదలకు కేంద్రం ఓకే..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** దేశంలో ఉల్లి ధరలను నియంత్రించడానికి కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదివరకే సేకరించి ముంద స్తుగా నిల్వ చేసిన స్టాక్‌ను హోల్‌సేల్ మార్కెట్లోకి విడుదల చేయాలని నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో దేశీయంగా ఉల్లి రిటైల్ ధరలు పెరుగుతుండడంతో కేంద్రం చర్యలు చేపట్టింది. ఢిల్లీతో పాటు మరికొన్ని ప్రధాన నగరాల్లోని హోల్‌సేల్ మార్కెట్లోక బఫర్ స్టాక్‌ను విడుదల చేయాలని నిర్ణయించినట్లు వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే సోమవారం పేర్కొ న్నారు. దేశవ్యాప్తంగా రాయితీ ఉల్లిని రిటైల్‌గా విక్రయించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పా రు. ఇటీవల ఎగుమతుల సుంకం ఎత్తివేసిన నేపథ్యంలో ఉల్లి ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాం. దీంతో 4.7 లక్షల టన్నుల బఫర్ స్టాక్ విడుదలకు నిర్ణయించాం. దీంతో పాటు ఖరీఫ్‌లో పెరిగిన ఉల్లి విస్తీర్ణంతో ఉల్లి ధరలకు కళ్లెం పడుతుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఉల్లి ఎగుమతులపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తూ కేంద్రం పది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. టన్నుకు 550 డాలర్లుగా ఉన్న కనీస ఎగుమతి ధరను తొల గించింది. దేశీయంగా ఉల్లి రైతులకు మెరుగైన ధర దక్కా లన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ముడి పామాయిల్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని పెంచింది. ఈ క్రమంలోనే దేశీయంగా ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో రూ.55 పలుకుతోంది. ముంబైలో రూ.58, చెన్నైలో రూ.60 చొప్పున విక్రయిస్తున్నారు. ఇతర ప్రధాన నగరాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉల్లిపై ఆంక్షలు ఎత్తివేసినప్పటి నుంచి ఎన్‌సిసిఎఫ్, నాఫెడ్ ద్వారా ఢిల్లీ సహా ఇతర రాష్ట్ర రాజధానుల్లో రూ.35కే కిలో చొప్పున మొబైల్ వ్యాన్ల ద్వారా కేజీ ఉల్లిని కేంద్రం విక్రయిస్తోంది. జాతీయ సగటు కంటే ఉల్లి ధర ఎక్కువగా ఉన్న నగరాల్లో రాయితీ ఉల్లి విక్రయాలు చేపట్టనున్నట్లు చెప్పారు.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. గరిష్టాల వద్ద సూచీలకు కాస్త అమ్మకాల ఒత్తిడి ఎదురైనప్పటికీ, రికార్డు గరిష్టాల వద్ద ముగియడం విశేషం. సెన్సెక్స్ 85వేలు, నిఫ్టీ 26వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 339.19 పాయింట్ల లాభంతో 84,883.50 పాయింట్ల



వద్ద నిలిచింది. నిఫ్టీ 148 పాయింట్లు పెరిగి 25,939 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.55గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.62 డాలర్లు, బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. 4జి-5జి నెట్‌వర్క్ పరికరాల కోసం నోకియా, ఎరిక్సన్, శాంసంగ్ కంపెనీలకు రూ.30వేల కోట్ల విలువైన కాంట్రాక్టులు ఇచ్చిన నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు సోమవారం రాణించాయి.ఇంట్రాడేలో 14శాతం మేర లాభపడ్డ షేరు చివరికి 3.72 శాతం పెరిగి 10.86 రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14